సూర్య 19వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞కరెంట్ అఫైర్స్

☞నమూనా ప్రశ్నాపత్రాలు

☞విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 19 | సంచిక 51

గురువారం | 11 డిసెంబర్ 2025 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం సప్తమి సా.6.44, మఖ ఉ.8.05, వర్జ్యం సా.4.14 నుంచి 5.52 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.59 నుంచి 10.43 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

# ప్రధానితో సత్య నాదెళ్ల భేటీ

● భారత్‌లో మైక్రోసాఫ్ట్ రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ● కృత్రిమ మేధస్సు రంగంలో భారత్ నడక వేగవంతం ● దేశవ్యాప్తంగా నూతన డాటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతుల విస్తరణ ● ఏఐ ప్రథమ తరానికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణం : మోడీ



6లో

# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం

● అప్పులు రీ-షెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది... ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది ● కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి... యూసీలు ఇవ్వండి ● మంత్రులు, అధికారులు ఫైళ్లను పెండింగులో పెట్టొద్దు ● పనితీరు మెరుగు పరుచుకోవాలంటూ మంత్రులు, అధికారులకు సీఎం దిశా నిర్దేశం ● మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో వివిధ శాఖలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీ-షెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది.



2లో

# కేంద్రం కోసం ఈసీ పనిచేయదు



6లో

● విపక్షాలు ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నాయి ● ఎస్ఐఆర్‌పై లోక్ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రసంగం

ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఎస్ఐఆర్పై ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్షా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కోసం ఎన్నికల సంఘం పనిచేయదని తెలిపారు. ఈసీని కేంద్ర ప్రభుత్వం వాడుకుంటుందనేది అవాస్తవమని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల సిబ్బంది జవాబుదారీదారులని చెప్పారు."ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

● 275 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 81 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ● టాటా స్టీల్, సన్ ఫార్మా షేర్లు లాభపడగా, ఎటర్నల్, ట్రెంట్‌కు నష్టాలు



5లో

## ఓట్ చోరీ అంశంలో నా ప్రెస్ మీట్‌పై చర్చకు రెడీ

● అమిత్ షాకు రాహుల్ సవాల్

● లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై వాడి వేడి చర్చ

6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ప్రజలు మెచ్చే పాలన అందివ్వాలి

● ప్రజల కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చండి ● మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం ● వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు... అభివృద్ధి పనులు ● మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీల సమావేశంలో ప్రారంభ ఉపన్యాసంలో సీఎం చంద్రబాబు

ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీల కాన్ఫరెన్సు జరిగింది.




2లో

# ప్రమోషన్ల ఆనందం ప్రజలకు అందించే సేవల్లో కనబడాలి

● ఉద్యోగులు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలి ● పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికే నూతన సంస్కరణలు ● గత ప్రభుత్వంలో పోస్టింగ్‌కీ, ప్రమోషన్‌కీ ఓ రేటు కార్డు ఉండేది ● కూటమి పాలనలో సీనియారిటీ, సిన్సియారిటీకే ప్రాధాన్యమిచ్చాం ● గతంలో ఎన్నడూ లేని విధంగా 10 వేల మందికిపైగా పదోన్నతులు కల్పించాము ● పంచాయతీరాజ్ ఉద్యోగులతో మాటా-మంతి కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్

ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామ'ని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు.



2లో

## అంతా ఇంతే!




అయితే ఓటు చోరీకి చాలా చరిత్ర ఉందన్నమాట !

# బహుళ-వార్షిక ప్రపంచ స్థాయి భాగస్వామ్యం

● ఐఫాతో తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన ● తెలంగాణ మరియు ఐఫాల విప్లవాత్మక సాంస్కృతిక మరియు సృజనాత్మక ఆర్థిక కూటమి ఆవిష్కరణ ● 'తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడం' మరియు 'ప్రపంచాన్ని తెలంగాణకు రప్పించడం' అనే చారిత్రాత్మక ద్వంద్వ ప్రపంచ వ్యూహం ● ఐఫా వీకెండ్ అవార్డ్స్, 2026లో అధికారిక భాగస్వామ్య రాష్ట్రం హైదరాబాద్‌లో ఐఫా ఉత్సవం (2026-2028) ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ

భారతదేశ సాంస్కృతిక దౌత్యం మరియు సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ఒక చారిత్రాత్మక ముందడుగుగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ వీకెండ్ ? అవార్డ్స్ మరియు ఐఫా ఉత్సవం తో ఒక కీలక బహుళ-వార్షిక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ప్రథమ ప్రయత్నం భారతీయ సినిమాను ప్రపంచ వేదికపై ఏకం చేయడమే కాకుండా, తెలంగాణను భారతదేశపు సాంస్కృతిక మరియు సృజనాత్మక రాజధానిగా నిలబెడుతుంది.



6లో

## బీసీ స్టడీ సర్కిల్ ఉచిత కోచింగ్‌కు 100 మంది ఎంపిక



3లో

● స్క్రీనింగ్ పరీక్షకు హాజరైన 723 మందిలో మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ● 12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన ● 14వ తేదీ నుండి హైద్రాబాదుకు చెందిన లా-ఎక్సలెన్సు ఐఏఎస్ ఇన్స్టిట్యూట్ వారిచే కోచింగ్ ప్రారంభం ● రాష్ట్ర బీసీ, ఈబీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత

# భాషకు మతంతో సంబంధం లేదు

● పని చేయని వారిపై శాఖాపరమైన చర్యలు ● ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ● ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు




3లో

దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృషి కొరకు పాటు పడిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనారిటీ శాఖా మంత్రి ఫరూఖ్ ఉద్ఘాటించారు. బుధవారం విజయవాడ షా జాహుర్ ముసఫిర్ ఖనలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదు అన్నారు. ఉర్దూ అకాడమీ చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తామని చెప్పారు.




# అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం

- అప్పులు రీ-షెడ్యూల్ అయితే వడ్డీ భారం తగ్గుతుంది... ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుంది
- కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి... యూసీలు ఇవ్వండి
- మంత్రులు, అధికారులు ఫైళ్లను పెండింగులో పెట్టొద్దు
- పనితీరు మెరుగు పరుచుకోవాలంటూ మంత్రులు, అధికారులకు సీఎం దిశా నిర్దేశం
- మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతుల సమావేశంలో వివిధ శాఖలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వం అధిక వడ్డీలతో చేసిన రుణాల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రానికున్న బ్రాండ్ దెబ్బ తినడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రుణాలు, వడ్డీలను రీ-షెడ్యూల్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాకులో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ ఓడీల సమావేశంలో వివిధ శాఖల అధికారులు... ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మేరకు సీఎం వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నిర్లక్ష్యంతో సగటున 12 శాతం మేర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. కొన్ని రుణాలను రీషెడ్యూలింగ్ ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.512 కోట్ల మేర ఆదా చేయగలిగాం. ఈ ఏడాది మార్చి నాటికి రూ.1000 కోట్ల మేర ఆదా అవుతుంది. ఇవి కొన్ని కార్పోరేషన్లు వివిధ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను పరిశీలించి... బ్యాంకులతో సంప్రదింపులు జరిపితే... ఈ మేరకు ఆదా అయింది. హెచ్ఓడీలు జాగ్రత్తగా వ్యవహరిస్తే ప్రజా ధనం వృధా కాకుండా నిలువరించే అవకాశం ఉంది. మొత్తంగా అప్పులపై రూ.7 వేల కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. గత పాలనలో ఏపీ బ్రాండ్ పోవటం వల్ల అదనంగా వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. ఇప్పుడు వాటన్నిటినీ రీషెడ్యూలు చేసి ప్రజాధానాన్ని కాపాడుతున్నాం. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం రావడంతోపాటు... వాళ్లకు సంతృప్తి కలిగించేలా ప్రభుత్వ శాఖలు పనిచేయాల్సిందే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు. టెక్నాలజీ ఆడిటింగ్ తో పాటు ఆఫీసర్ల వ్యవహారశైలి మారితే ప్రజలు సంతృప్తి చెందుతారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవడమే కాదు... ఫలానా అధికారి, ఫలానా విభాగం బాగా పని చేస్తుందని ప్రజలే చెప్పే స్థాయిలో అధికారులు పని చేయాలి. అంతా కలిసి పని చేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉంది."అని సీఎం అన్నారు.

**ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు**

"ప్రజారోగ్యం విషయంలో అధికారులు అలెర్టుగా ఉండాలి. నీటి సరఫరా లోపాల వల్ల వ్యాధుల వచ్చే పరిస్థితి ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి వాటికి ఆయా శాఖలకు చెందిన అధికారులనే బాధ్యులుగా చేస్తాం. ప్రజలకు సేవలందించే విషయంలో సమాచారాన్ని క్రోడీకరించి... త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విషయంలో అధికారుల్లో పోటీతత్వం పెరగాలి. దీని కోసమే మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి డేటా లేక్ వ్యవస్థను తెచ్చాం. అవేర్ ద్వారా 42 అంశాల్లో ప్రజలకు సమాచారం అందించేలా కార్యాచరణ చేశాం. ప్రతీ విభాగం శాటిలైట్ డేటాను వినియోగించుకుని ప్రజలకు మేలు జరిగేలా ఆ సమాచారాన్ని వినియోగించాలి. ప్రస్తుతం 800కు పైగా సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. మిగతా 383కుపైగా సేవలు కూడా ఈ పరిధిలోకి వస్తే 1200 సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందించే అవకాశం ఉంటుంది. అధికారులు తప్పు చేసినా... ప్రజాప్రతినిధులు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. న్యాయ విభాగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పెండెన్సీ కేసుల విషయంలో ప్రణాళికలు చేయండి. ఇ-ఫైల్స్ డిస్పోజల్ కూడా వేగంగా జరిగేలా చూడండి. కోర్టు కేసులను త్వరగా క్లియర్ అయ్యేలా చూడాలి."అని సీఎం స్పష్టం చేశారు.

**నిధులను ఖర్చు పెట్టండి... యూసీలివ్వండి**

"డిసెంబర్ నెలాఖరులోగా ఖర్చు పెట్టాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను ఇప్పటికీ ఖర్చు పెట్టకుండా వివిధ శాఖలు జాప్యం చేస్తున్నాయి. ఇవి సుమారుగా రూ. 1171 కోట్లు ఉంటాయి. ఈ నిధులను డిసెంబరు 20 లోగా ఖర్చు చేయాలి. వాటికి యుటిలైజేషన్ సర్టిఫికెట్లనూ కేంద్రానికి పంపాలి. ఈ ఏడాది మరిన్ని ప్రాజెక్టుల ద్వారా అదనపు నిధులు వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది. కేంద్రం ఇచ్చిన నిధులు మురిగిపోకుండా తక్షణం సద్వినియోగం చేసుకోవాల్సిందే. మంత్రులు ఈ విషయంలో చురుగ్గా వ్యవహరించాలి. ఈ మేరకు వారి వారి కార్యదర్శుల్ని గైడ్ చేయాలి. ఫైనాన్స్ విభాగం, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్లు ఈ అంశంలో బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలు చేసిన ఖర్చులపై కూడా విశ్లేషణ చేసి వారిని బాధ్యులను చేస్తాం. కేంద్ర ప్రాయోజిత పథకాలపై అన్ని ప్రభుత్వ శాఖలూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. 2026 మార్చి నాటికల్లా ప్రతీ విభాగం ఆడిట్ పరిధిలోకి రావాలి. ప్రభుత్వ శాఖలు చేసిన వ్యయాన్ని కాగ్ కు పూర్తిస్థాయిలో వివరించండి. అప్పుడే పారదర్శకంగా నివేదిక ఉంటుంది. తద్వారా క్రెడిబిలిటీ వస్తుంది. రోజుల తరబడి మంత్రుల వద్ద ఫైళ్లు ఉండేందుకు వీల్లేదు. వాటిని వేగంగా పరిష్కరించాల్సిందే. ప్రతీ శాఖ మంత్రి, కార్యదర్శులు ఫైళ్ల క్లియరెన్సును సీరియస్సుగా తీసుకోవాలి."అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

**పనితీరు పెరగాలి... ఫిర్యాదులు తగ్గాలి**

"సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓసారి సమీక్ష చేస్తాం. రైతులు, పంటల ధరలు, రహదారులు, ఉద్యోగాలకల్పన, తాగునీరు, ధరల పెరుగుదల లాంటి అంశాల్లో మెరుగ్గా స్పందించాలి. వేసవిలో తాగునీటి సరఫరా విషయంలో ఇప్పటి నుంచే ప్రభుత్వ శాఖలు సిద్ధం కావాలి. సుపరిపాలనకు అనుగుణంగా బిజినెస్ రూల్స్ సవరించాలి. ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలను విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలి. ప్రతి ఒక్క అర్హుడికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కలిగేలా కార్యాచరణ చేపట్టాలి. ఫిర్యాదులు తగ్గాలి... అప్పుడే ఆయా శాఖల పనితీరు మెరుగైనట్టుగా భావిస్తాం. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున గ్రీవెన్సులు వస్తున్నాయి. ప్రజాఫిర్యాదులు వెంటనే పరిష్కారం కావాలి. క్షేత్రస్థాయిలో సుపరిపాలన ప్రజలకు చేరేలా అంతా కలిసి పనిచేయాలి. ప్రభుత్వం అందించే పౌర సేవలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తున్నాం. రియల్ టైమ్ లోనే పరిష్కారాలు అందించేలా చర్యలు చేపట్టాలి. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారు. ఓ చిరు ప్రయత్నం విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువచ్చింది. ఇలాంటి మంచి కార్యక్రమాలను రాష్ట్రం మొత్తం అమలు చేయాలి."అని సీఎం వివరించారు.

## నెగటివ్ వద్దు...పాజిటివ్ ఆలోచనలతో పనిచేయండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో వారిని ప్రేరేపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. అధికారులు ఎవరూ ప్రతికూల ఆలోచనలు చేయ వద్దన్నారు. ఏ పని చెప్పినా, ఏ కార్య క్రమం తలపెట్టినా కొందరు ప్రతి కూల ఆలోచనలు చేస్తున్నారని, ఎలా ఆ పనిచేయకుండా ఉండాలి అనే విధంగా కొంతమంది ఆలోచిస్తు న్నారని అన్నారు. ఈ పద్ధతిని విడనాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక కార్యక్రమం తలపెట్టినా, ఒక ఆదేశం ఇచ్చినా సానుకూలంగా తీసుకుని దాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వంలో ఏ స్థాయిలో అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. "చాలా మంది అధికారులు ఎంతో అద్భుతంగా పనిచేస్తారు...మంచి ఫలితాలు చూపిస్తారు అయితే వారి వ్యవహార శైలి, అనుసరించే విధానం కూడా బాగుండాలి. ప్రజలు, అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఎంత మంచి ఫలితం సాధించినా...ఆ అధికారి ప్రవర్తన కూడా కూడా ముఖ్యమే" అని సీఎం అన్నారు. "ప్రభుత్వంలో అనేక శాఖల్లో 18 నెలల్లో చాలా మార్పులు తెచ్చాం. అయితే దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉంది. ఈ రెండు శాఖలు ఇంకా పికప్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత తిరుమల శ్రీవారి ఆలయంలో అనేక మార్పులు తెచ్చాం. ఆ తరహా మార్పులు దేవాదాయ శాఖలోని ప్రతి దేవాలయంలో రావాలి. ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ ఆన్ లైన్‌లో పొందే పరిస్థితి రావాలి. అన్ని సేవలు ఆన్ లైన్‌లో రావడానికి జనవరి 15 డెడ్ లైన్. దానికి అవసరమైన కసరత్తు పూర్తి చేసి ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంచాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## రాజధాని అమరావతి రైతులకు ఈ-లాటరీ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజారాజధాని అమ రావతి నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ) పరిధిలో భూ సమీకరణ పథకంలో సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణం నిమిత్తం ఏపీ సిఆర్డీఏ వారికి భూములను అందజేసిన ఉండవల్లి గ్రామ రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు 2025 డిసెంబర్ 10వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాయపూడిలోని ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ - లాటరీ జరిగింది. వీటిలో 11 నివాస ప్లాట్లు కాగా 5 వాణిజ్య ప్లాట్లు, మొత్తంగా 11 మంది రైతులు, భూయజమానులకు ఈ- లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది. ఈ- లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సిఆర్‌డిఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎ.జి.చిన్నికృష్ణ గారు మాట్లాడుతూ..ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు.

# ప్రజలు మెచ్చే పాలన అందివ్వాలి

- ప్రజల కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చండి
- మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం
- వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు... అభివృద్ధి పనులు
- చాలా శాఖలు గాడిన పడ్డాయి... ఇంకొన్ని మరింత గేరప్ కావాలి
- రాష్ట్రానికున్న అప్పులన్నింటినీ రీ-షెడ్యూల్ చేస్తున్నాం
- ఏపీ బ్రాండ్ తిరిగి తెచ్చాం... పెట్టుబడులు వచ్చాయి
- మంత్రులు, కార్యదర్శులు, హెచ్వోడీల సమావేశంలో ప్రారంభ ఉపన్యాసంలో సీఎం చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీల కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరయ్యారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. అలాగే మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్సు అంశాలపై సూచనలు చేశారు. దీంతో పాటు సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్ఓడీలకు సీఎం సూచనలు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ..'18 నెలల పాలను సమీక్షించుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి చర్చించుకుని ఆ దిశగా అందరూ పని చేయాలి. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది... ప్రజలు మెచ్చే పాలన అందించాలి. ఫైళ్లు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారంతో డేటా లేక్ వ్యవస్థ సిద్ధం అయ్యింది. ఈ సమాచారంతో ఇకపై డేటా డ్రివెన్ గవర్నెన్స్ దిశగా అందరూ పని చేయాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోంది. అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. విశాఖలో 1 గిగా వాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ప్రధానిని మైక్రో సాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కలిశారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమని చెప్పారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు. ప్రజల అవసరాల కోసం రాజ్యాంగాన్నే చాలాసార్లు సవరణలు చేశారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ ఆఫీసులకు వచ్చే పరిస్థితి ఉండకూడదు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరే పరిస్థితి రావాలి. గత పాలకులు పూర్తిగా కేంద్ర ప్రాయోజిత పథకాలను అస్తవ్యస్తం చేశారు. గత ప్రభుత్వం అవలంభించిన విధానాలతో కేంద్ర ప్రభుత్వం ఏకంగా నిబంధనలే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. వీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలి. గత పాలకుల నిర్వాకం వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. దానివల్ల అభివృద్ధి ఆగిపోయింది. ఆదాయం తగ్గింది. క్రెడిట్ రేటింగ్ తగ్గిపోవటం వల్ల వడ్డీల భారం పెరిగింది. ఇప్పుడు ఉన్న అప్పును, వడ్డీలను రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి. అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలు ఆడిట్ పరిధిలోకి రావాల్సిందే. ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి సుపరిపాలన, అభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ హామీ ఇచ్చాం. ఆ దిశగా పాలన సాగేలా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ పని చేయాలి"అని సీఎం స్పష్టం చేశారు.

**విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం**

'స్వర్ణాంధ్ర విజన్ యూనిట్లను రేషనలైజ్ చేసి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో అవసరమైనట్టుగా విధులు చేపట్టేలా మార్చుకుందాం. ప్రతీ ప్రభుత్వ శాఖ ఓ మంచి ఫలితాల కోసమే పనిచేస్తోంది. ఆ ప్రయోజనాలు ప్రజలకు తెలియాలి. విద్య, విద్యుత్, నీటి భద్రత, వ్యవసాయం, వైద్యం సహా వివిధ శాఖల్లో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలపై భారం పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే... సంస్కరణల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా చూస్తున్నాం. పీపీఏలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్లు ప్రజా ధనం దుర్వినియోగం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్ లో యూనిట్ విద్యుత్ ను రూ.5.19 చొప్పున కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దానిని రూ.4.92కు తగ్గించాం. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చింది. కానీ దీని వల్ల ప్రజలపై భారం పడుతుంది. అందువల్ల ఈఆర్సీ సూచనల అమల ఆలోచన చేయడం లేదు. ప్రజలపై భారం వేయకూడదని నిర్ణయించాం. విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లల్లో విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4కు తగ్గించేలా కృషి చేస్తున్నాం. అందరం కలిసి సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఒక్క పెన్షన్లలోనే ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లకు పైగా పేదలకు పంపిణీ చేశాం. ఏపీ బ్రాండ్ అనేది చాలా స్ట్రాంగ్ బ్రాండ్. గత పాలకుల వల్ల ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ బ్రాండ్ తిరిగి తీసుకురాగలిగాం. విశాఖ సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. మన యువతకు ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పటికప్పుడు ఎస్ఐపీబీలు పెట్టుకుని పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నాం. మొదటి త్రైమాసికంలో 12.02 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. రెండో త్రైమాసికంలో 11.28 శాతం వృద్ధి నమోదు అయ్యింది. 8.70 శాతం జాతీయ సగటు కంటే ఎక్కువ ప్రగతి సాధించగలిగాం. ఇక భవిష్యత్ కాలానికి 17.11 శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. నీటి భద్రత విషయంలో ముందు చూపుతో పని చేశాం. సాగు నీటి ప్రాజెక్టుల్లో 944 టీఎంసీల నిల్వ చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**అధికారులలో ఆలోచనా విధానం మారాలి**

"ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచన చేసి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... అభివృద్ధి పనులు ఆగకుండా చూడాలి. ఈ విధంగా చేయాలంటే అధికారులు వినూత్నంగా ఆలోచన చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాన్ని జోన్లుగా, రీజియన్లుగా, కారిడార్లుగా, క్లస్టర్లుగా హబ్ లుగా విభజించుకుని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంతృప్త స్థాయిని నమోదు చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చక్కగా వ్యవహరించాలి. టీటీడీ పనితీరు మెరుగు అవుతోంది. కానీ దేవదాయ శాఖ పని తీరు మెరుగు పడడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి. జనవరి 15 నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో సేవలందించే పరిస్థితి రావాలి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి

శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ): జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ ఆర్ అండ్ డి/ ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి. విశాఖపట్నంలో ఒక జీసీసీ (%+జజ%) ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. విద్యారంగం రిమోట్ లెర్నింగ్ లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పట్టణ ప్రాంతంలో ఉన్న నిపుణులైన ఉపాధ్యాయులను వేలాది గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కలిపి, నాణ్యమైన విద్యను అందించేందుకు వర్చువల్ క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు సహకారం అందించండి. రాష్ట్రంలో టెలీ మెడిసిన్, ప్రజారోగ్యాన్ని విస్తరించేందుకు జూమ్ వేదిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించండి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ క్లినిక్స్‌లోని రోగులు జిల్లా ఆసుపత్రుల నిపుణ వైద్యులతో వీడియో కన్సల్టేషన్ ద్వారా సంప్రదించేందుకు వీలుగా టెలీ మెడిసిన్ నెట్ వర్క్ ఏర్పాటుకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగం మాట్లాడుతూ... తమ సంస్థ బెంగుళూరు, చెన్నై లోని టెక్నాలజీ సెంటర్లతో భారత్ గ్లోబల్ ఆర్ అండ్ డి, ప్రొడక్ట్ ఇంజనీరింగ్ లో కీలకపాత్ర పోషిస్తూ ఇన్నోవేషన్, సపోర్ట్ హబ్ గా ఉంది.

# ప్రమోషన్ల ఆనందం ప్రజలకు అందించే సేవల్లో కనబడాలి

- ఉద్యోగులు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలి
- పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికే నూతన సంస్కరణలు
- గత ప్రభుత్వంలో పోస్టింగ్‌కీ, ప్రమోషన్‌కీ ఓ రేటు కార్డు ఉండేది
- కూటమి పాలనలో సీనియారిటీ, సిన్సియారిటీకే ప్రాధాన్యమిచ్చాం
- గతంలో ఎన్నడూ లేని విధంగా 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించాము
- నేను జవాబుదారీతనంతో ఉంటా... మీరూ తప్పు చేయొద్దు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో మాటా-మంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. నా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఏం చేయగలనని మొదటి నుంచి ఆలోచించాను. ఉన్నతాధికారులను అడిగితే తీసుకురావాల్సిన సంస్కరణలు చాలా ఉన్నాయని చెప్పారు. ఒక ప్రమోషన్ వస్తే ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. వారు మరింత ప్రభావవంతంగా పని చేస్తారు. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారాన్ని బలంగా, పారదర్శకంగా ముందుకు తీసుకువెళ్లామ'ని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ రోజు ప్రమోషన్లతో మీరు ఎంత సంబరపడ్డారో.. మీరు అందించే సేవల ద్వారా ప్రజలు కూడా అంతే ఆనందపడాలన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో మీరంతా నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఎన్నో నూతన సంస్కరణలు అమలు చేశాం.. మరిన్ని అమలు చేయబోతు న్నామన్నారు. చట్టబద్ధంగా మీకు చేయగలిగినవన్నీ చేస్తామని తెలి పారు. ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తామన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పెండింగ్ ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. బుధవారం మంగళగిరిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బందితో మాటా మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పల్లెలు బాగుంటే దేశం బాగుంటుంది. అందుకే గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పంచాయతీరాజ్ శాఖను ఎంచు కున్నా. అనుభవం ఉన్న అధికారి పర్యవేక్షణ కావాలని శశిభూషణ్ కుమార్ ని ప్రధాన కార్యదర్శిగా తీసుకున్నాం. ఉపముఖ్యమంత్రి హోదాలో ఎక్కడా నా సొంత తెలివితేటలు వాడలేదు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు తీసుకోకుంటే ఒప్పు అన్న పరిస్థితులు ఎదురయ్యాయి. అందుకే నా పని నేను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాను. శశిభూషణ్ కుమార్, కృష్ణతేజ, వెంక టకృష్ణ లాంటి నిబద్ధతతో పని చేసే బలమైన అధికారులు నాతో ఉన్నారు. వారి అనుభవంతో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాం. గత ప్రభుత్వ పాలనలో చాలా అంశాల్లో పారదర్శకత లేదన్న విష యాన్ని వీరు నా దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధి చేయలేదు. కనీస మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించలేదు. ప్రతి పోస్టుకీ, బదిలీకి ఒక రేటు కార్డు ఉండేది. ఇలాంటి పరిస్థితులు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నా. మన వరకు ఉద్యోగులకు ఎంత పారదర్శకంగా వ్యవహరించగలమనే ఆలోచన చేశాం

**పూర్తి పారదర్శకంగా పదోన్నతులు :** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఔట్ సోర్సింగ్ తో కలిపి సుమారు రెండు లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి పదోన్నతులు కల్పించే వ్యవహారంలో కార్యాలయ అధికారులు వెన్నెముకలా నిలిచారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వ్యవస్థ ప్రక్షాళనకు సంస్కరణలు అవసరం అని వారు చెప్పేవారు. సమీక్షల సమయంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పదోన్నతుల వ్యవహారంలో నేను కల్పించుకోను అని ముందే చెప్పా. అయితే పాదర్శకతతో కూడిన పాలన కావాలని మాత్రమే కోరుకున్నా. సీనియారిటీ, సిన్సియారిటీ ఆధారంగా నివేదికలు ఇవ్వాలని సూచించా. బదిలీలు, పదోన్న తులపై ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు లెటర్లు ఇచ్చారు. సిఫార్సు పొందిన ఉద్యోగికి నిర్దేశిత ప్రమాణాలకు తగ్గ అర్హత ఉంటేనే దాన్ని ఆమోదించాలని స్పష్టంగా చెప్పాం.

**ఆర్థిక వ్యవస్థ గాడినపడితే ఉద్యోగుల ఆకాంక్షలు తీరుతాయి**

ఈ రోజున మనం 10 వేల మంది పైచిలుకు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పదోన్నతుల వ్యవహారంలో ఇంత భారీ స్థాయిలో సంస్కరణలు అమలు చేయలేదు. నేడు పూర్తి పాదర్శకంగా మీకు పదోన్నతులు కల్పించాం. మేము ఎంత పాదర్శకంగా నిలబడ్డామో అదే స్ఫూర్తిని మీరు గ్రామాల్లోనూ ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాం. ప్రతి ఒక్కరు సంపద పెంచిన తర్వాత హక్కులు, జీతాల పెంపు గురించి మాట్లాడాలి. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా అన్నీ ఒకేసారి చేయలేమన్న విషయాన్ని గుర్తించాలి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారం, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నాం. అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతులు ఎలా వచ్చాయో అంతా చూశారు. గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారంలో అనేక సమస్యలు ఉండేవి. వి.డి.ఒ.లుగా నియమితులైన వారు అదే పోస్టులో పదవీ విరమణ పొందిన సందర్భాలు ఉన్నాయి. గ్రూప్ 1 ద్వారా ఎం.పి.డి.ఒ. గా నియమితులైన వారికి 22 ఏళ్ల పాటు పదోన్నతి లేని పరిస్థితి. దీంతో పని పట్ల అధికారుల్లో కొంత మేర నిర్లిప్తత ఉండేది. దీన్ని పోగొట్టేందుకు చట్టబద్ధంగా అవకాశం ఉన్నంత వరకు సంస్కరణలు తీసుకువచ్చాం. గ్రూప్ 1 ద్వారా ఎం.పి.డి.ఒ. స్థానంలో నేరుగా డి.డి.ఒ.లుగా ఎంపికయ్యే వెసులు బాటు కల్పించాం. ప్రమోషన్ల వ్యవహారంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా అమలు చేయని నిర్ణయాలను మన ప్రభుత్వం అమలు చేస్తుంది. గతంలో జిల్లా పరిషత్ సీఈవో స్థాయిలో ప్రమోషన్లు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు ఆ స్థాయిలో కూడా తొలిసారి 70 మందికి ప్రమోషన్లు ఇవ్వబోతున్నాం. ఇంజినీరింగ్ విభాగంలో ఇ.ఎన్.సి. స్థాయి అధికారిగా కూడా డిప్యూటీ ఇంజినీరు, ఎగ్జికూటివ్ ఇంజినీరు పోస్టుల్లో ఉన్న అధికారులే బాధ్యతలు నిర్వర్తించేవారు. మన ప్రభుత్వం వచ్చాక ఇ.ఎన్.సి. స్థాయికి కూడా రెగ్యులర్ ప్రమోషన్లు ఇస్తూ పదోన్నతులు కల్పిస్తున్నాం.

**సంస్కరణలతో పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధి :** గ్రామాల అభివృద్ధి ప్రక్రియలో భాగంగా ఎన్నో సంస్కరణలు అమలు చేశాం. పంచాయతీల అధికారాలు పంచాయతీలకు బదిలీ చేసే ప్రక్రియలో భాగంగా గతంలో ఉన్న క్లస్టర్ వ్యవస్థను రద్దు చేశాం. 13,350 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పాలనా యూనిట్లుగా మార్చాం. జనాభా ప్రాతిపదికన నాలుగు గ్రేడ్లుగా విభజించాం. క్లస్టర్ వ్యవస్థలో మూడు, నాలుగు పంచాయతీలకు ఒక గ్రామ కార్యదర్శి విధులు నిర్వహించే వారు. నూతన విధానంతో గ్రేడ్ల వారీగా విభజించబడిన ప్రతి పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రటరీని నియమించాం. తద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు మరింత సులభతరం అవుతాయి. అలాగే పంచాయతీ కార్యదర్శి పేరును గ్రామ అభివృద్ధి అధికారి (విలేజ్ డెవలప్ మెంట్ ఆఫీసర్) గా మార్చాము. 10 వేల జనాభా దాటిన గ్రామ పంచాయతీలను మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కలలను సాకారం చేసే దిశగా రూర్బన్ పంచాయతీలుగా గుర్తించాం. డిప్యూటీ ఎంపీడీఓ స్థాయి గెజిటెడ్ అధికారిని నియమించి మున్సిపాలిటీలతో సమాన అభివృద్ధి చేపట్టేలా చర్యలు తీసుకున్నాం.

**పని చేసే పరిస్థితుల్లో మార్పు తెచ్చాం :** 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో గ్రామ స్థాయిలో పాలనను సులభతరం చేసే ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 77 డి.డి.ఒ. కార్యాలయాలు ప్రారంభించాం. గతంలో ఎంపీడీఓ కార్యాలయాల్లో ఓ మూలన కూర్చుని విధులు నిర్వహించుకునే పరిస్థితి నుంచి పూర్తి స్థాయి సిబ్బందితో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేశాం. ఈ కార్యాల యాల్లో ఆర్డీఓ స్థాయి అధికారిని నియమించి పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలోని అన్ని విభాగాల డివిజినల్ అధికారులు అయిన %ణఖా, ఖూాా, ూాణ%(డ్వామా) మరియు ఇతర అధికారులు ఈ కార్యాలయం నుంచే సేవలు అందిస్తారు. పౌర సేవలు విస్తృతం చేసి ప్రజలకు చేరువయ్యేందుకు ఈ మార్గం దోహద పడుతుంది.

**మహిళా ఉద్యోగులను వేధిస్తే కఠిన చర్యలు**

దీంతోపాటు ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణను వ్యక్తిగతంగా తీసుకుని ముందుకు తీసుకువెళ్తున్నాం. విధి నిర్వహణలో చిన్నపాటి ఉద్యోగికి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తాం.




# వ్యవసాయ యాంత్రీకరణకు అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్

● సాగువ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలు ● హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానం ● పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులపై సీసీఐపై సీఎం అసహనం ● ఉద్యాన పంటల కొనుగోలుదారులతో త్వరలో సమావేశం ● సాగువ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలు ● ధాన్యం, పత్తి, మిరప కొనుగోళ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యవసాయానికి అవసరమైన ఆధునిక సాగు యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్మెంట్ బ్యాంక్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సాగు వ్యయం తగ్గేలా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖకు సీఎం దిశానిర్దేశం చేశారు. బుధవారం సచివాలయంలో ధాన్యం, పత్తి, మిర్చి సహా వివిధ వాణిజ్య పంటల కొనుగోళ్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. శాస్త్రీయ విధానంలో పంటల సాగు ప్రణాళిక, వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు, డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించాలని తద్వారా రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ వెబ్ సైట్ ను ప్రారంభించి పరికరాల వివరాలు తెలిపేలా సమాచారం ఉంచాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో పాటు వివిధ పంటల కొనుగోళ్లు, మార్కెటింగ్ పై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని.. 7.39 కోట్ల గోనె సంచులు కూడా రైతులకు అందుబాటులో ఉంచినట్టు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రూ.4,085 కోట్ల మేర రైతులకు చెల్లింపులు చేసినట్టు సీఎంకు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 32 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగినట్టు తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎన్డీఏ ప్రజాప్రతినిధులు అంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అండగా నిలబడాలని సూచించారు. రబీ సీజన్ లో ప్రజలు తినే వెరైటీ వరి సాగుతో పాటు వాటి కొనుగోలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రాగులు, జొన్న, సజ్జ లాంటి చిరు ధాన్యాల పంటలను సేకరించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు.

**పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ**

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన స్లాట్లు కేటాయింపు, ఇతర సాంకేతిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి పత్తి కొనుగోళ్లలో సమస్యల్ని సృష్టించొద్దని సీసీఐకి సూచించారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మిర్చి లాంటి పంటలకు మార్కెట్ కల్పించే విషయంలో వివిధ విశ్లేషణా సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.



సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించటం ద్వారా నాణ్యమైన పంట రైతులకు అందివస్తుందని వీటిపై వారికి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో 45,420 హెక్టార్లలో సుబాబుల్ సాగైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మార్కెట్ కు అనుగుణంగా సుబాబుల్ రైతులకు ధర దక్కేలా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. అరటి, నిమ్మ లాంటి ఉద్యాన పంటలకు సంబంధించి కొనుగోలు దారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

**ధరలు పడిపోకుండా హార్వెస్టింగ్ రేషనలైజేషన్**

కనీస మద్దతు ధర దక్కేలా వాణిజ్య పంటల హార్వెస్టింగ్ ప్రక్రియలో రేషనలైజేషన్ విధానాన్ని పాటించాలని.. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు రవాణా ఖర్చులు తగ్గించి అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను అనుసంధానించాలని సీఎం సూచించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో పండే పంటలకు సంబంధించి ప్రొడక్ట్ క్లస్టర్ల ద్వారా పంట ఉత్పత్తి, మార్కెటింగ్ లను సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లి పంటకు నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అమరావతిలో గ్రామకంఠాల సమస్యకు పరిష్కారం

## క్షేత్రస్థాయి సిబ్బందికి కీలక ఆదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో గ్రామకంఠాల సమస్యను పరిష్కరించేందుకు ఏపీ సిఆర్డీఏ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేస్తోంది. ఇప్పటికే దీనిపై కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ గారు, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ , తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తో త్రిసభ్య కమిటీ ఏర్పడగా..సిఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గ్రామకంఠాల సమస్య అధ్యయనం, సత్వర పరిష్కారం కొరకు రాజధాని గ్రామమైన నేలపాడులో ఇటీవల పర్యటించారు. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాలలో గ్రామకంఠాల సమగ్ర వివరాలు, మినహాయింపులు, ప్రతిపాదనల వివరాలు సేకరించేందుకు బుధవారం రాయపూడిలో సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ వాస్తవ ఐ.ఏ.ఎస్ , తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజన సింహ, అమరావతిలోని యూనిట్ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, మండల తహసీల్దార్లు, వారి కార్యాలయ సిబ్బంది, సర్వేయర్లు, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామకంఠాల సమగ్ర వివరాల సేకరణలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పనిచేయాలని అడిషనల్ కమిషనర్ గారు, జాయింట్ కలెక్టర్ సూచించారు. అలాగే ఈ ప్రక్రియకు సంబంధించి సమావేశంలో పాల్గొన్న సిబ్బంది యొక్క సందేహాలను అడిషనల్ కమిషనర్ నివృత్తి చేశారు. సిఆర్డీఏ కార్యాలయం నుంచి అందజేయబడిన మ్యాప్లు, వివరాల ఆధారంగా వివరాల సేకరణ, నమోదు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు రాజధాని అమరావతిలో గ్రామకంఠాల సమస్యను పరిష్కరించే కృతనిశ్చయంతో సిఆర్డీఏ పనిచేస్తోందని అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. స్పష్టం చేశారు. అందుకు తగినట్లుగా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలన్నారు.



# 58,204 మంది అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్ ఫోన్లు

● ఐసీడీఎస్ రాష్ట్ర స్థాయిలో 98 శాతంతో ఏ కేటగిరితో నాలుగో స్థానం ● గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు ● నూతన సాంకేతికతతో అంగన్వాడీ సేవలు అందించేందుకు 5 జి సెల్ ఫోన్లు

● మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



ఏపీ, స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5 జి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5 జి స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్ లు సరిగ్గా పనిచేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5 జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55,204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25 వేల మంది సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు సచివాలయంలో శాఖల, మంత్రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ర్యాంకులు ప్రకటించగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో 98 శాతం సేవలతో ఏంం కేటగిరి తో నాలుగో స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దీన్ని నూరు శాతం సాధించే దిశగా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ర్యాంకింగ్ లో చివరి స్థాయిలో ఉండగా నేడు నాలుగో స్థాయికి తీసుకురావడం వెనుక ఉద్యోగులందరి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా లో అంగన్వాడీ సెంటర్స్ లో పిల్లలను అందంగా తయారు చేయటానికి (పిల్లలను అందంగా అలంకరించటానికి) ముస్తాబు అనే ఒక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి మంచి ఫలితాలు సాధించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాలంలోనే 3 సార్లు రూ. 1200 నుంచి రూ. 2,200 తిరిగి ఎన్ని ఆర్థికి ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 11,500 వరకు వేతనాలు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. 7 వేల అంగన్వాడీల్లో 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మిగిలిన అంగన్వాడీలలో ఉన్న టీచర్లకు 10 తరగతి అర్హత వచ్చిన అనంతరం మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లో పనిచేసే సిబ్బందిని అన్ని విధాల ఆదుకుంటున్నామని ఆర్థికంగా మీకు ఏం కావాలంటే అది చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయినప్పటికీ ఊరికే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు, నిరసనలు చేయడం తగదన్నారు. యాప్ లు తగ్గించమని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో మీకు కొత్త యూనిఫాం చీరలు అందిస్తామన్నారు. ప్రతీ అంగన్వాడీ సెంటర్ కు మౌలిక వసతుల కల్పనకు లక్ష రూపాయలు అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని అదేసమయంలో శాఖాభివృద్ధికి కూడా మీరు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. అంగన్వాడీ ఆయాల జీతాల పెంపుపై కూడా దృష్టి సారించామని మంత్రి తెలియజేశారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు వచ్చే వారి శాతం 70 శాతం ఉండగా, రాష్ట్రంలో 96 శాతంగా ఉండటం అంగన్వాడీల పనితనానికి నిదర్శనమన్నారు. అనంతరం బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్ ను ఆవిష్కరించారు..కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కే. ప్రవీణా, జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా భేగం, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, బ్లాక్ అర్డినేటర్లు పాల్గొన్నారు.

# భాషకు మతంతో సంబంధం లేదు

● పని చేయని వారిపై శాఖాపరమైన చర్యలు ● ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వారోత్సవాలు : మంత్రి ఫరూక్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ చరిత్రలోనే ఉర్దూ భాషాభివృషి కొరకు పాటు పడిన ఏకైక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైనారిటీ శాఖా మంత్రి ఫరూఖ్ ఉద్ఘాటించారు. బుధవారం విజయవాడ షా జాహుర్ ముసఫిర్ ఖనలో ఉర్దూ అకాడమీ ఉద్యోగుల సమీక్షా సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంగించారు. సమావేశానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ శుబ్లీ అధ్యక్షత వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భాషకు మతంతో సంబంధం లేదు అన్నారు. ఉర్దూ అకాడమీ చరిత్రలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తామని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగుల్లో పని చేసిన వారికి గుర్తింపు, చెయ్యని వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. .చైర్మన్ ఫరూక్ శుబ్లీ మాట్లాడుతూ ఉద్యోగులంతా నా కుటుంబ సభ్యులు మరియు మీ కష్టాలను మా కష్టాలు అని అనుకునే విధంగా శక్తివంచన లేకుండా పని చెయ్యండి అని అన్నారు. సీఎం చేతుల మీదుగా బ్రోచర్ విడుదల చేసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అలాగే అధిక ప్రాధాన్యత రాయలసీమ ప్రాంతానికి ఇస్తామని అన్నారు.159 మంది ఉద్యోగుల్లో 14 మంది గైర్హాజరైన వారికి తక్షణమే మెమో జారీ చెయ్యాలని అకాడమీ సెక్రటరీకి ఆదేశించడం జరిగింది.కూటమి ప్రభుత్వం మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని షిబ్లీ అన్నారు. అందులో భాగంగా స్కిల్ డెవలప్మెంట్, యూత్ ఎంపవర్మెంట్, టెక్నాలజీ ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరిచే విధంగా పని చేస్తామని అన్నారు. వారోత్సవాలను సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహిస్తామని అన్నారు.మీరు ఉర్దూ అకాడమీ ఉద్యోగులు కాదు కల్చరల్ అంబాసిడర్ అనగా (సాంస్కృతిక రాయబారి) అని చైర్మన్ ఫరూఖ్ షిబ్లీ స్పష్టం చేశారు. ఉర్దూ భాష, సంస్కృతి ఇది మనందరి భారతదేశ వారసత్వం అని అన్నారు. రానున్న 90 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అకాడమీ లైబ్రరీ సెంటర్లను, కంప్యూటర్ సెంటర్లను స్వయంగా చైర్మన్ గారే పర్యటనలు చేస్తారని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మైనార్టీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిహెచ్ శ్రీధర్ ఉర్దూ అకాడమీ సెక్రటరీ గౌస్ పీర్ రాష్ట్రవ్యాప్త ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సరికొత్త ఆవిష్కరణలకు పర్యాటక శాఖ నాంది

● వినూత్న ఆలోచనలు, 16 నెలల కాలంలో దాదాపు 30,000 పర్యాటక పెట్టుబడులతో ప్రగతి
● మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుండి అత్యధికంగా రూ.428 కోట్ల నిధులు రాబట్టిన పర్యాటక శాఖ
● బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా అడుగులు వేస్తోన్న పర్యాటక శాఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వంలో ఏపీ పర్యాటక రంగానికి సరికొత్త జవసత్వాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల చేయడం దానికి అనుబంధంగా అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ-2025 లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికిన పర్యాటక శాఖ అనతి కాలంలోనే అనుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేసింది. పీపీపీ విధానంలో ముందుకు వెళ్తోన్న పర్యాటక శాఖ వందలాది మంది ఇన్వెస్టర్లను ఆకర్షించి వారి నమ్మకాన్ని పొందింది. పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో ఎప్పటికప్పుడు పర్యాటక పెట్టుబడిదారులకు దిశానిర్దేశం చేస్తోంది. త్వరితగతిన ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తోంది. అదే విధంగా ఐదేళ్ల కాలంలో 25,000 పర్యాటక పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించుకున్న పర్యాటక శాఖ కేవలం ఏడాదిన్నర కాలంలోనే 30,000 కు పైగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు, 10,000 హోమ్ స్టే లు, 20 శాతం జీవీఏ సాధన, 15 శాతం ఉద్యోగాల కల్పన, పర్యాటకులు చేసే ఖర్చు 1700 నుండి 25000 కు పెంచేలా, పర్యాటక ప్రాంతాల్లో ఎక్కువ రోజులు గడిపేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ టీమ్ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా 4500 నుండి 20 వేలకు పైగా క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటు, తలసరి ఆదాయానికి పర్యాటక శాఖ నుండి ఆర్థిక సహకారం అందించడం, ఉపాధి కల్పన, సమాజ భాగస్వామ్యంతో సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలకు సరికొత్త రూపుతెస్తూ అవకాశాలను అందిపుచ్చుకొని స్థానిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ వేలాది మంది యువతకి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధికి మార్గం చూపిస్తోంది. త్వరలోనే కాంక్రీట్, చారిత్రక కట్టడాలు, మైస్, బీచ్ శాక్ , ఫిల్మ్ టూరిజం పాలసీతో పర్యాటక శాఖలో మరింత నూతనోత్తేజం సంతరించుకోనుంది. ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించగా వీటిలో 3 ప్రాజెక్టులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. పురోగతిలో 12, శంకుస్థాపనకు సిద్ధంగా 5, 7 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి అయ్యాయి. ఈ నిర్మాణాలన్నీ పూర్తయితే పర్యాటకులకు 4597 రూమ్స్ అందుబాటులోకి రానున్నాయి. 2025-26లో దేశవ్యాప్తంగా 11,272 రూమ్స్ ఏర్పాటైతే మూడింట ఒక వంతు హోటళ్లు ఏపీలోనే ఏర్పాటు కావడం కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనం. రాష్ట్ర విభజన తర్వాత కూటమి ప్రభుత్వ హయాంలో 8 పర్యాటక గమ్యస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుండి అత్యధికంగా రూ.428 కోట్ల నిధులను పర్యాటక శాఖ రాబట్టి సీఎం చంద్రబాబునాయుడు విశ్వాసాన్ని గెలిచింది. అందులో అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, నాగార్జున సాగర్, అరకు, అన్నవరం, సింహాచలం తదితర ప్రాంతాల్లో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. మిషన్ -2029కి అనుగుణంగా ఆర్థిక వృద్ధి, ఉపాధి, సాంస్కృతిక మార్పిడికి కీలకమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాటలు నిత్యం అంతర్జాతీయ, జాతీయ, క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పనుల తీరుని పర్యవేక్షిస్తూ తదనుగుణంగా అధికారులకు మార్గదర్శకత్వం అందిస్తూ పర్యాటక శాఖ పురోగతికి ఇంధనంగా, పర్యాటక శాఖ ప్రగతికి చిరునామాగా నిలిచారు. త్వరలోనే పర్యాటక రంగం సరికొత్త పుంతలు తొక్కి ఏపీ ప్రపంచ పర్యాటక గమ్యస్థానాల్లో అగ్రగామిగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.




# ఏఐ విప్లవంతో

## ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలుపుతాం

● ప్రతి కుటుంబంలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలనేది సీఎం చంద్రబాబు విజన్ ● ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే ● ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వం ఉంది ● మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన ● శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేష్



శాన్ ఫ్రాన్సిస్కో: దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏఐ యుగంలో నైపుణ్యాలు, విశ్వాసం, రంగాల మార్పును సమన్వయం చేయడం అనే అంశంపై శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి. ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. 15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం. ఆయా రంగాలను క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను ఏర్పాటుచేస్తాం. కియా గ్లోబల్ ఉత్పత్తిలో 9 శాతం ఏపీ నుంచే వస్తోంది. దేశంలో తయారయ్యే ఏసీల్లో 50 శాతం ఏపీ నుంచే తయారవుతున్నాయి. వచ్చే 24 నెలల్లో దీనిని 70శాతానికి తీసుకెళ్తాం. లిపునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీలి పునరుత్పాదక శక్తిలో దేశంలోనే టాప్-5లో ఏపీ నిలుస్తుంది. ఆయా రంగాల్లో ఏపీ నెం.1 లేదా 2వ స్థానంలో ఉండేలా కృషిచేస్తున్నాం. ఏపీలోనే ఎందుకు పెట్టుబడులు పెట్టాలనే వారికి మూడు కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం, దార్శనికత కలిగిన సమర్థ నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అనుభవం కలిగిన నాయకుడు. ఆయనకు సుస్థిర ట్రాక్ రికార్డ్ ఉంది. ఏపీలో ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 50శాతం మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది మొదటిసారి మంత్రులు. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఇతర రాష్ట్రాలు ఇవ్వలేని వేగాన్ని నిరంతరంగా మేం అందిస్తాం. ఒక్కసారి మాతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ప్రతి ఎంవోయూను ట్రాక్ చేస్తాం. నిశితంగా పర్యవేక్షిస్తాం. ఒక నిర్థిష్టస్థాయి కంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఫాలో అప్ చేస్తాం. దాదాపు 30 వాట్సాప్ గ్రూప్ ల్లో నేను ఉన్నాను. లిమార్చిలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపనలి ఆదిత్య మిట్టల్ తో నా మొదటి జూమ్ కాల్ నుంచి 16 నెలల్లోనే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ గ్రౌండ్ బ్రేక్ అవుతోంది. పర్యావరణ అనుమతులు, హియరింగ్స్, భూమి కేటాయింపు, ఆర్ అండ్ ఆర్ అన్నీ పూర్తయ్యాయి. గూగుల్ తో మా సంభాషణ 13 నెలల్లోనే ముగిసింది. వచ్చే ఏడాది మార్చిలో గూగుల్ కు శంకుస్థాపన చేయబోతున్నాం. ఈ నెల 12 వ తేదీన కాగ్నిజెంట్ కు భూమిపూజ చేస్తున్నాం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాం. లిదేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలుపుతాంలి ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమే. ఇవాళ గూగుల్ లీడర్ షిప్ తో రెండు గంటల పాటు చర్చించాం. ప్రతి కుటుంబంలో ఏఐ నిపుణుడు ఉండాలనేది సీఎం చంద్రబాబునాయుడు గారి విజన్. విద్య, ఆరోగ్యం.. ఏ రంగమైనా ప్రతి కుటుంబం ఏఐ ఆధారిత యూజ్ కేస్ సృష్టించాలి. ఏపీలో కాన్వర్సేషనల్ ఏఐ ద్వారా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నాం. ఏసీ రిపేర్ టెక్నీషియన్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు స్కిల్ అసెస్ చేస్తాం. దేశ ఏఐ విప్లవంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు.

ఈ సమావేశంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏఐ డేటా, ఇన్నోవేషన్ హెడ్ ఆండ్రీ డూయెట్, ఫ్యూజన్ ఫండ్ ఇన్వెస్ట్ మెంట్ పార్ట్‌నర్ డేవిడ్ గెర్ స్టర్, బెంజిమిన్ లార్సన్(ఇనీషియేటివ్ లీడ్, ఏఐ సిస్టమ్స్ అండ్ సేఫ్టీ, సెంటర్ ఫర్ ఏఐ ఎక్స్ లెన్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం), పీటర్ లీరో-మునోజ్(ఎస్ వీపీ ఫర్ టెక్ ఇన్నోవేషన్ అండ్ పాలసీ, బే ఏరియా కౌన్సిల్), లూకే కోవాల్స్కి(ఎస్ వీపీ కార్పోరేట్ ఆర్కిటెక్చర్, ఒరాకిల్), మాక్స్ లోబో(సీఈవో, ఆస్క్ మీడియా), విశాల్ మిశ్రా(జనరల్ పార్ట్‌నర్, క్లియన్ స్టోన్ వెంచర్స్), సీన్ రాండాల్ఫ్(సీనియర్ డైరెక్టర్, బే ఏరియా కౌన్సిల్ ఎకనమిక్ ఇన్ స్టిట్యూట్), వివేక్ వాద్వా(సీఈవో, వియోనిక్స్ బయోసైన్సెస్), సోంగీ యూన్(మేనేజింగ్ పార్ట్ నర్, ప్రిన్సిపల్ వెంచర్ పార్ట్‌నర్స్) తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కెనడియన్ పెట్టుబడులకు సహకరించడండి

**బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేష్ భేటీ**



టొరంటో (కెనడా): స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో శరవేగంగా దూసుకెళ్తున్న ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా ప్రెసిడెంట్ గోల్డీ హైదర్ తో మంత్రి లోకేష్ టొరంటోలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు .ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి సుదీర్ఘ పాలనానుభవంతోపాటు సైబరాబాద్ వంటి నగరాలను నిర్మించిన చరిత్ర ఉంది. ఆయన నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్ కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పైప్ లైన్ లో ఉన్నాయి. 1053 కి.మీ.ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉంది. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. విశాఖపట్నం - చెన్నై ఇండస్టిరియల్ కారిడార్ లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటి కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోల్డీ హైదర్ మాట్లాడుతూ... ఒట్టావా కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్టను బలోపేతం చేయడానికి కృషిచేస్తుంది. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. ఈ సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉన్నట్లు చెప్పారు. తాము పన్ను సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడుల ఆకర్షణ, వాణిజ్యం %ు% అంతర్జాతీయ సంబంధాలు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పురోగతి , సప్లయ్ చైన్ బలోపేతంపై దృష్టి సారిస్తున్నాం. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నాం. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నాం. ఆర్థిక భాగస్వామ్యాల చేరిక (ఇన్క్లూజన్) కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాం. జి7/బి 20 వంటి అంతర్జాతీయ సమావేశాలు, ప్రపంచ ఆర్థిక వేదిక వంటి అంతర్జాతీయ వేదికల్లో కెనడియన్ వ్యాపార ప్రయోజనాలే మా ధ్యేయం. యూఎస్ బిజినెస్ రౌంటేబుల్ , బిజినెస్ యూరోప్వం టి సమాన సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డీ హైదర్ చెప్పారు.

సూర్య
గురువారం11 డిసెంబర్ 2025

## బాస్మతి బలమే భారత్‌కు ధీమా!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతీయ ఎగుమతులపై సుంకాల పంజా విసరడానికి సిద్ధమవుతున్నట్లు సంకేతాలిచ్చారు. ముఖ్యంగా, భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యాన్ని లక్ష్యంగా చేసుకుని, అమెరికా మార్కెట్‌లో భారతీయ బియ్యం 'డంపింగ్'అవుతోందని, దేశీయ రైతుల ప్రయోజనాలకు భంగం కలుగుతోందని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలలో కొత్త ఉద్రిక్తతకు దారితీశాయి. వైట్‌హౌస్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో, అమెరికన్ రైతులకు 12 బిలియన్ డాలర్ల తాజా సహాయ ప్యాకేజీని ప్రకటించిన సందర్భంగా ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. లూసియానాకు చెందిన ప్రముఖ రైస్ మిల్ యజమాని మెరిల్ కెన్నెడీ వంటి ఫార్మింగ్ ప్రతినిధులు, భారత్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి వస్తున్న చౌక బియ్యం కారణంగా తమ పంటలు, ధరలు దెబ్బతింటున్నాయని ఫిర్యాదు చేయగా, ట్రంప్ వెంటనే స్పందిస్తూ, 'వారు డంపింగ్ చేయకూడదు. నేను ఈ సమస్యను చూసుకుంటాను. సుంకాలతో ఈ సమస్య ఒక్క రోజులో పరిష్కారమవుతుంది,'అని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగానే, అమెరికా విదేశాంగ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్‌ను ఉద్దేశించి, 'భారత్‌కు అలా చేయడానికి ఎందుకు అనుమతి ఉంది? వారికి బియ్యంపై మినహాయింపు ఉందా?' అని ట్రంప్ నేరుగా ప్రశ్నించడం, ఆయన ఈ అంశాన్ని ఎంత సీరియస్‌గా తీసుకున్నారో తెలియజేస్తుంది. ఈ తాజా పరిణామం నేపథ్యంలో, ఇప్పటికే భారతీయ వస్తువులపై ప్రపంచంలోనే అత్యధికంగా 50% సుంకాలను విధించిన అమెరికా, మరోసారి అదనపు డ్యూటీలను మోపేందుకు సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.

అయితే, వాణిజ్య నిపుణులు, భారతీయ ఎగుమతిదారుల సమాఖ్య (ఐఆర్ఈ ఎఫ్) మాత్రం ఈ తాజా ముప్పును రాజకీయ ప్రేరేపితమైనదిగా, ఎన్నికల ప్రచారంలో రైతులకు ఊరటనిచ్చే సందేశంగానే పరిగణిస్తున్నారు. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటి ఆర్ ఐ) వంటి సంస్థలు చెబుతున్న దాని ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసిన బియ్యం విలువ 392 మిలియన్ డాలర్లు మాత్రమే, ఇది భారతదేశ మొత్తం బియ్యం ఎగుమతుల్లో కేవలం 3% వాటా మాత్రమే. అంతకుమించి ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ ఎగుమతుల్లో 86% ప్రీమియం బాస్మతి రకానికే పరిమితం. వాణిజ్యపరమైన లెక్కల ప్రకారం, అమెరికాలోని భారతీయ మూలాలున్న జనాభా, అలాగే గల్ఫ్, ఆగ్నేయాసియా సంస్కృతులకు చెందిన వినియోగదారుల ప్రత్యేక డిమాండ్‌ను బట్టే ఈ బియ్యం ఎగుమతులు జరుగుతున్నాయి. బాస్మతి బియ్యానికి ఉండే ప్రత్యేకమైన సువాసన, రుచి, ధాన్యం పొడవు వంటి లక్షణాలు అమెరికాలో పండించే సాధారణ రకాలకు సాధ్యం కావు. బిర్యానీ వంటి సంప్రదాయ వంటకాల తయారీకి ఇది అనివార్యం కాబట్టి, భారతీయ బియ్యం ఎగుమతి రంగం ప్రపంచవ్యాప్తంగా బాగా వైవిధ్యభరితంగా, పటిష్టంగా ఉండటం వలన, అమెరికాలో అదనపు సుంకాలు విధించినా భారతీయ ఎగుమతిదారులపై పెద్దగా ప్రభావం చూపదని ఐఆర్ ఈ ఎఫ్ ధీమా వ్యక్తం చేస్తోంది. అంతకుముందు 10% ఉన్న సుంకాలు 50%కి పెరిగినా కూడా ఎగుమతులు కొనసాగడానికి కారణం, వినియోగదారులకు ఈ ఉత్పత్తి ప్రాముఖ్యత ఎంత ఉందో నిరూపిస్తుంది.

ఈ అదనపు సుంకాల భారం భారతీయ ఎగుమతిదారులపై కంటే ఎక్కువగా అమెరికన్ వినియోగదారులపైనే పడుతుందని ఆర్థిక విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. గతంలో సుంకాలు పెంచినప్పుడు కూడా, అమెరికా రిటైల్ మార్కెట్లో బియ్యం ధరలు పెరిగి, ఆ భారాన్ని అక్కడి కొనుగోలుదారులే మోశారని, భారతీయ ఎగుమతిదారుల ఆదాయాలు స్థిరంగా ఉన్నాయని మార్కెట్ పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామం ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై జరుగుతున్న చర్చల సమయంలో చోటు చేసుకోవడం గమనార్హం. ఒకవైపు అమెరికన్ ప్రతినిధి బృందం వాణిజ్య ఒప్పందంపై చర్చల కోసం ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతుండగా, మరోవైపు ట్రంప్ ఈ సుంకాల హెచ్చరిక చేయడం, భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ అందుబాటు, సబ్సిడీల విషయంలో అమెరికా నుంచి ఒత్తిడి పెంచడానికి ఒక వ్యూహాత్మక అస్త్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా, భారత్ తన రైతుల కోసం అమలు చేస్తున్న కనీస మద్దతు ధర పథకం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను ఉల్లంఘిస్తోందని, తద్వారా డంపింగ్ జరుగుతోందని అమెరికా గతంలోనే డబ్ల్యు టి ఓ లో వివాదాన్ని లేవనెత్తింది. ఈ నేపథ్యంలో, బియ్యంపై సుంకాల ముప్పు అనేది, కేవలం ఎన్నికల రాజకీయ సందేశం కాకుండా, వాణిజ్య చర్చల్లో భారత్‌ను ఇరుకున పెట్టేందుకు అమెరికా తీసుకుంటున్న తీవ్రమైన చర్యల్లో భాగంగానే నిపుణులు చూస్తున్నారు. అంతిమంగా, ఈ చర్యలు అమెరికాలోని వినియోగదారులకు, అలాగే సున్నితమైన ద్వైపాక్షిక సంబంధాలకు ఎలాంటి పరిణామాలను కలిగిస్తాయో వేచి చూడాలి. ట్రంప్ సుంకాల ముప్పు అనేది అమెరికా దేశీయ రాజకీయాలకు, ముఖ్యంగా రైతు వర్గానికి ఇచ్చే ఎన్నికల హామీగానే పరిగణించబడుతోంది. ఈ విషయంలో భారత్ ఏ మాత్రం వెనక్కి తగ్గవలసిన అవసరం లేదని, అమెరికా డిమాండ్లకు లొంగడానికి గాని సిద్ధంగా లేదని వాణిజ్య విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఎందుకంటే, ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో భారతదేశం తిరుగులేని శక్తిగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్‌లో భారత్ 40% వాటాను కలిగి ఉంది. దీనికి తోడు, భారతదేశం తన వ్యవసాయ ఉత్పత్తులకు, ముఖ్యంగా బియ్యానికి సంబంధించి అనుసరిస్తున్న కనీస మద్దతు ధర విధానం అనేది దేశీయ ఆహార భద్రత, మిలియన్ల మంది రైతుల జీవనోపాధికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశం. దీనిపై అమెరికా చేస్తున్న 'డంపింగ్' ఆరోపణలు ప్రపంచ వాణిజ్య సంస్థలో వివాదాస్పదంగా ఉన్నప్పటికీ, ఆహార భద్రత పేరుతో ఈ విధానాన్ని సమర్థించుకునేందుకు భారత్‌కు పటిష్టమైన అంతర్జాతీయ వేదికలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, అమెరికా కేవలం 3% ఎగుమతులపై సుంకాల భారం మోపితే, అది భారత మొత్తం ఎగుమతులపై గణనీయమైన ప్రభావాన్ని చూపదు.నిజానికి, అదనపు సుంకాలు విధిస్తే కలిగే నష్టం పూర్తిగా అమెరికా మార్కెట్‌కే పరిమితమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతీయ బాస్మతి బియ్యం అనేది అమెరికన్ మార్కెట్‌లో ఒక అనివార్యమైన ఉత్పత్తి. ఆసియా, గల్ఫ్ దేశాల మూలాలున్న జనాభా పెరుగుతున్నందున, బిర్యానీ, ఇతర సాంప్రదాయ వంటకాల కోసం బాస్మతి డిమాండ్ స్థిరంగా పెరుగుతోంది. ఈ ప్రీమియం బియ్యాన్ని అమెరికాలో పండించడం సాధ్యం కాదు. ఒకవేళ ట్రంప్ అదనపు సుంకాలు విధిస్తే, రిటైల్ మార్కెట్లో బాస్మతి ధరలు మరింత పెరిగి, ఆ భారం అమెరికన్ పౌరులపైనే పడుతుంది. ఇప్పటికే 50% సుంకాలు ఉన్నప్పటికీ ఎగుమతులు తగ్గకపోవడానికి కారణం ఇదే %-% వినియోగదారులు ఆ అధిక ధరను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. ఒకవేళ భారత్ నుంచి దిగుమతులు నిలిపోతే, అమెరికన్ వినియోగదారులు ఇతర దేశాల (పాకిస్తాన్, థాయ్‌లాండ్) నుంచి అదే నాణ్యత గల బాస్మతిని మరింత ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది అమెరికా మార్కెట్‌లో బియ్యం సరఫరాను దెబ్బతీసి, కృత్రిమ కొరతకు, ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చు.

మరోవైపు, భారత్ తన ఎగుమతుల మార్కెట్‌ను చైనా, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు విజయవంతంగా విస్తరించింది. ఈ దేశాల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, అమెరికన్ మార్కెట్‌లో ఎదురయ్యే చిన్నపాటి అడ్డంకులను భారత్ సులభంగా అధిగమించగలదు. అదనపు సుంకాలతో అమెరికా తన ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసుకోవడమే కాకుండా, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వాణిజ్య వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి బదులు, ఏకపక్షంగా సుంకాల ఆయుధాన్ని ఉపయోగించడం వలన, చర్చల్లో భారత్ మరింత పట్టుదలతో తన వైఖరిని గట్టిగా వినిపిస్తుంది. భారతదేశం తన జాతీయ ప్రయోజనాలు, ముఖ్యంగా వ్యవసాయ రంగం యొక్క రక్షణ విషయంలో రాజీ పడకుండా, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను అనుసరించి ముందుకు వెళ్లగల సత్తా కలిగి ఉంది. కాబట్టి, ఈ సుంకాల హెచ్చరికలు భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, అమెరికన్ వినియోగదారులు, వ్యాపారులే దీని ప్రధాన బాధితులుగా మారే ప్రమాదం ఉంది.

భారతీయ బియ్యంపై అదనపు సుంకాల గురించి ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు, వాణిజ్యపరమైన నిర్ణయాల కంటే దేశీయ రాజకీయాల ప్రభావాన్ని ఎక్కువగా సూచిస్తున్నాయి. ప్రపంచంలోనే బియ్యం ఎగుమతుల్లో 40% వాటాతో అగ్రగామిగా ఉన్న భారత్, అమెరికా మార్కెట్‌పై కేవలం 3% వాటాతోనే ఆధారపడటం లేదు. అందువల్ల, ఈ సుంకాల వల్ల భారతీయ ఎగుమతిదారులకు నష్టం శూన్యం. వారు తమ ఉత్పత్తులను సులభంగా ఇతర దేశాల మార్కెట్లకు మళ్లించగల సామర్థ్యం కలిగి ఉన్నారు. మరోవైపు, అమెరికాలోని వినియోగదారులకు, ముఖ్యంగా బాస్మతి వంటి ప్రీమియం రకాలకు పెరిగే ధరల రూపంలో ఈ భారం పడుతుంది. ఆహార భద్రత, కోట్లాది మంది రైతుల జీవనోపాధిని కాపాడే కనీస మద్దతు ధర విధానాన్ని పరిరక్షించుకోవడంలో భారత్ దృఢంగా ఉంది. ఈ విధానాలపై అమెరికా ఒత్తిడికి లొంగి, వ్యూహాత్మక వ్యవసాయ విధానాలను మార్చుకోవడానికి భారత్ సిద్ధంగా లేదు. ఈ నేపథ్యంలో, ట్రంప్ పరిపాలన ఏకపక్షంగా సుంకాలు విధిస్తే, అది ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలను మరింత క్లిష్టం చేయడమే కాకుండా, అంతిమంగా అమెరికన్ వినియోగదారులు మరియు వ్యాపారాలపైనే అధిక ఆర్థిక ఒత్తిడిని పెంచుతుందని, కానీ భారతీయ వ్యవసాయ ఎగుమతి రంగంపై మాత్రం దీని ప్రభావం నామమాత్రంగానే ఉంటుందని స్పష్టమవుతోంది.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్ 2025

- 'తెలంగాణ రైజింగ్ 2047 నినాదంతో అద్భుత కార్యక్రమం
- వేలాదిగా తరలి వచ్చిన వ్యాపార వాణిజ్య దిగ్గజాలు
- రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహాన్ని పారించిన రెండ్రోజుల సమ్మిట్
- దాదాపు ఆరు లక్షల కోట్ల పెట్టుబడులతో లక్షలా4ది మందికి ఉపాధి అవకాశాలు
- 2034 నాటికి $1 ట్రిలియన్, 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యం




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
984932849

రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం ఆర్థిక భవిష్యత్తును సరికొత్తగా మలచే లక్ష్యంతో, 'తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్' 2025 డిసెంబర్ 8 మరియు 9 తేదీల్లో హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో అద్భుతంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించబడిన ఈ సమ్మిట్, ప్రపంచవ్యాప్తంగా 44 దేశాల నుండి 1,000 మంది డెలిగేట్లు, 500 కంపెనీల ప్రతినిధులను ఆకర్షించింది. ఈ రెండు రోజుల శిఖరాగ్ర సమావేశంలో మొత్తం ?5,75,000 కోట్ల (సుమారు $69 బిలియన్లు) విలువైన రికార్డు స్థాయి పెట్టుబడి ఒప్పందాలు (ఎంఓయు) కుదిరాయి. మొదటి రోజు 2,43,000 కోట్లు, రెండో రోజు 3,32,000 కోట్లతో పెట్టుబడులను ఆకర్షించడం తెలంగాణ పారిశ్రామిక సామర్థ్యాన్ని, కొత్త ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని చాటింది. ఈ సమ్మిట్‌లో విడుదల చేసిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్, రాష్ట్రాన్ని 2034 నాటికి $1 ట్రిలియన్, 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యాన్ని నిర్దేశించింది.

**దీర్ఘకాలిక అభివృద్ధికి పునాది:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో కుదిరిన ?5.75 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, కేవలం ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాకుండా, రాష్ట్రాన్ని 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే 'విజన్ 2047' లక్ష్యాలకు బలమైన పునాది. ఈపెట్టుబడులు, గతంలోహైదరాబాద్ కేంద్రంగా జరిగిన అభివృద్ధి లోపాలను సరిదిద్ది, రాష్ట్రంలోని అన్ని రంగాలకు, అన్ని ప్రాంతాలకు సమగ్ర ప్రయోజనాలను చేకూర్చనున్నాయి.

**1. ఉపాధి, నైపుణ్యాల విప్లవం:** ఈ పెట్టుబడులు రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను గణనీయంగా పరిష్కరిస్తాయి. ఉద్యోగాల సృష్టిలో గుణాత్మక మార్పు వస్తుంది.ఈ 5.75 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 1 లక్షకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, లక్షల సంఖ్యలో పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఉదాహరణకు, భారత్ ఫ్యూచర్ సిటీలో మౌలిక సదుపాయాలు, టెక్నాలజీ, సేవల రంగాలలో 13 లక్షల ఉద్యోగాలు సృష్టించబడే భారీ అవకాశం ఉంది.

హెటెరో గ్రూప్ 1,800 కోట్ల పెట్టుబడితో 9,000 ఉద్యోగాలు, ఆర్సీపీఎల్ వంటి సంసలు అదనంగా 1,000 ఉద్యోగాలు కల్పిస్తాయి.టూరిజం - హాస్పిటాలిటీలో 7,045 కోట్ల పెట్టుబడులు ప్రత్యక్షంగా 10,000, పరోక్షంగా 30,000 ఉద్యోగాలకు అవకాశం ఇస్తాయి.టామ్‌కామ్ సంస్థతో కుదిరిన ఎంఓయు ల ద్వారా జర్మనీ, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో డిమాండ్ ఉన్న నర్సింగ్, టెక్నికల్ స్కిల్స్ వంటి రంగాలలో తెలంగాణ యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ, ఉపాధి మద్దతు లభిస్తుంది. దీని ద్వారా రాష్ట్ర యువత గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో భాగమయ్యే అవకాశం ఏర్పడుతుంది.

**2. ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ పెట్టుబడులుహైదరాబాద్‌కే పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని పంచుతాయి.భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అనేది కేవలం హైదరాబాద్‌లోని ఒక ప్రాంతం అభివృద్ధి కాదు. ఇది భవిష్యత్తులో నగర కేంద్రంగా ఉండి, చుట్టుపక్కల రంగారెడ్డి, మెదక్, నల్గొండ వంటి జిల్లాలకు పారిశ్రామిక మరియు ఆర్థిక పెట్టుబడులను విస్తరిస్తుంది. కొత్త నగరాల ఏర్పాటు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ఇది దోహదపడుతుంది.భారత్ ఫ్యూచర్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటివి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, అనుబంధ పరిశ్రమలకు కేంద్రాలుగా మారతాయి. ఫలితంగా, ఉద్యోగాలు, ఆదాయం పంపిణీ సమతుల్యం అయి, గతంలో ఉన్న ప్రాంతీయ ఆర్థిక అసమానతలు తగ్గుముఖం పడతాయి.

**3. డీప్ టెక్, ఏరోస్పేస్ హబ్ :** తెలంగాణ సాంకేతిక రంగంలో ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కోవడానికి ఈ పెట్టుబడులు కీలకం.బ్రూక్‌ఫీల్డ్, ఇన్ఫ్రాకీ, ఏజీఐడీసీ వంటి సంస్థల నుంచి వచ్చిన 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాష్ట్రంలో డేటా సెంటర్ల స్థాపనకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డీప్ టెక్నాలజీల పరిశోధన మరియు అభివృద్ధికి మద్దతు ఇస్తాయి. ఇది తెలంగాణను గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా మారుస్తుంది.జీఎంఆర్ గ్రూప్ యొక్క 15,000 కోట్ల పెట్టుబడి, ఎంఆర్ఓ సేవలు, విమానయాన కార్గో నిర్వహణ మరియు ఏవియేషన్ తయారీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. అపోలో మైక్రోసిస్టమ్స్ వంటి సంస్థల పెట్టుబడులు రక్షణ ఉత్పత్తులు, ఫిరంగుల వ్యవస్థల తయారీని విస్తరించి, దేశ రక్షణ రంగ అవసరాలను తీర్చడంలో తెలంగాణను కీలకంగా మారుస్తాయి.

**4. సుస్థిరత & గ్రీన్‌ఎనర్జీ :** పర్యావరణ పరిరక్షణతో కూడిన ఆర్థిక వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మిట్ ద్వారా ప్రాధాన్యతనిచ్చింది.భారత్ ఫ్యూచర్ సిటీని 'నెట్ జీరో' ఉద్గారాల అర్బన్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పం, రాష్ట్ర పర్యావరణ విధానాలకు ఒక కొత్త ఒరవడి. ఇది సుస్థిరమైన నిర్మాణ పద్ధతులు, వ్యర్థాల నిర్వహణ మరియు ఇంధన వినియోగంలో ఆధునిక సాంకేతికతలకు మార్గం సుగమం చేస్తుంది.గ్రీన్ ఎనర్జీ సెక్టార్‌లో 3,24,698 కోట్ల భారీ పెట్టుబడులు, సౌర మరియు పవన హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర ఇంధన భద్రతను పెంపొందిస్తాయి.ముఖ్యంగా, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ మరియు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు, విద్యుత్ నిల్వ సామర్థ్యాన్ని పెంచి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. ఇది రాష్ట్రంలో పర్యావరణ అనుకూల ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి కీలకమైనది.

**5. పర్యాటకం, వినోదం & ఆరోగ్య సంరక్షణ :** టూరిజం సెక్టార్‌లో 7,045 కోట్ల పెట్టుబడులు, అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్లు (ఫుడ్‌లింక్), రిసార్ట్‌లు, మరియు ఫ్లూయిడ్రా యొక్క ఆర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మారుస్తాయి. రిలయన్స్ వంతారా వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్ కేంద్రం ఏర్పాటు పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది.

సల్మాన్ ఖాన్ వెంచర్స్ ద్వారా ఫిల్మ్ స్టూడియోలు, ట్రంప్ మీడియా టెక్ సెంటర్‌తో భాగస్వామ్యం ద్వారా తెలంగాణ వినోదం మరియు మీడియా టెక్నాలజీ రంగాలకు గ్లోబల్ హబ్‌గా ఎదగడానికి అవకాశం లభిస్తుంది.హెటెరో, బయాలజికల్ ఈ, అపోలో వంటి సంస్థల పెట్టుబడులు ఫార్మాస్యూటికల్ తయారీని, ఆర్ అండ్ డి కార్యకలాపాలను విస్తరిస్తాయి, తద్వారా జీవశాస్త్ర రంగంలో తెలంగాణ యొక్క 'జీనోమ్ వ్యాలీ' స్థానం మరింత పటిష్టం అవుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వడం ద్వారా, యువతకు భారీ ఉద్యోగాలు, రాష్ట్రానికి స్థిరమైన, పటిష్టమైన అభివృద్ధిని అందించగలదని నిరూపించిం ది.'తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్' అద్భుతమైన విజయం సాధించ డానికి కేవలం భారీ పెట్టుబడుల ప్రకటన మాత్రమే కారణం కాదు, దీని వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన స్పష్టమైన వ్యూహం మరియు పారదర్శక పారిశ్రామిక విధానాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం పెట్టుబడదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో కీలకపాత్ర పోషించింది.

**నూతన పారిశ్రామిక విధానం & సులభతర వ్యాణిజ్యం:** ఈ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవ రూపం దాల్చడానికి ప్రభుత్వం "సింగిల్ విండో సిస్టమ్" లో పారదర్శకతను పెంచింది. ముఖ్యంగా, ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేయడంలో జాప్యాన్ని తగ్గించి, పెట్టుబడుల ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంది.పారిశ్రామిక అవసరాల కోసం భూమి కేటాయింపుల్లో గతంలో ఉన్న వివాదాలు, జాప్యాన్ని తొలగించి, పారిశ్రామిక పార్కులకు, ఫ్యూచర్ సిటీకి అవసరమైన భూమిని వేగంగా అందుబాటులోకి తీసుకురావడానికి కఠినమైన చర్యలు చేపట్టింది.

**రంగాల వ్యారీగా ప్రోత్సహకాలు :** డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మరియు గ్రీన్ ఎనర్జీ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగింది. ఈ రంగాలలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు విద్యుత్ రాయితీలు, మూలధన సబ్సిడీలు , మరియు పన్ను మినహాయింపులు వంటి ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించడం జరిగింది. బ్రూక్‌ఫీల్డ్, ఎవ్రెన్/ఆక్సిస్ వంటి భారీ కంపెనీలు గ్రీన్ ఎనర్జీలో రూ. 3.24 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టడానికి ఈ ప్రోత్సాహకాలే ప్రధాన కారణం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రుల బృందం అమెరికా, సింగపూర్ వంటి దేశాల్లో నిర్వహించిన రోడ్‌షోలు, ముఖ్యంగా ట్రంప్ మీడియా, ఏజీఐడీసీ వంటి సంస్థలను ఒప్పించడంలో కీలకపాత్ర పోషించాయి.

**తెలంగాణ అంతర్జాతీయ ప్రతిష్ట:** ఈ సమ్మిట్‌లో 44 దేశాల నుంచి, 500 కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం ద్వారా, తెలంగాణ ప్రపంచ పటంలో ఒక విశ్వసనీయమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న పెట్టుబడి గమ్యస్థానంగా స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.'విజన్ 2047' లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా, తెలంగాణ ఇకపై దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా, చైనాలోని షెన్‌జెన్, సింగపూర్ వంటి ప్రపంచ స్థాయి ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉందని నిరూపించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరిపి ఒప్పందాలు కుదుర్చుకోవడంతో, కొత్త ప్రభుత్వం యొక్క స్థిరత్వంపై, మరియు దార్శనికతపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకం మరింత పెరిగింది.

ఈ పటిష్టమైన విధానాలు, లక్ష్యంతో కూడిన ప్రోత్సాహకాలు మరియు ముఖ్యమంత్రి దార్శనికత కలగలిసి తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్‌ను చారిత్రక విజయంగా మార్చాయి. రాబోయే దశాబ్దాలలో ఈ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక, సామాజిక పురోగతికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి అనడంలో సందేహం లేదు.

### సమ్మిట్‌లో కుదిరిన కీలక ఒప్పందాలు వివర్యాలు

ఈ గ్లోబల్ సమ్మిట్‌లో మూడు ప్రధాన రంగాలు %-% డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్‌పై ప్రధానంగా దృష్టి సారించి, పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి:

**1. డీప్ టెక్నాలజీ, డేటా సెంటర్లు & ఫ్యూచర్ సిటీ (?2,72,000 కోట్లు)**

**బ్రూక్‌ఫీల్డ్-యాక్సిస్ వెంచర్స్ కన్సార్టియం:** 75,000 కోట్లు - భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డి) హబ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డ్రివెన్ డేటా సెంటర్లు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఈ పెట్టుబడి.

**ఇన్ఫ్రాకీ డేటా సెంటర్ పార్క్స్:** 70,000 కోట్లు - 1గిగావాట్ సామర్థ్యం గల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

**ఏజీఐడీసీ, సింగపూర్:** 67,500 కోట్లు -అంతర్జాతీయ గేట్‌వే డేటా సెంటర్‌ను నెలకొల్పడానికి ఈ పెట్టుబడి.

ట్రంప్ మీడియా & టెక్నాలజీ గ్రూప్: 41,000 కోట్లు - భారత్ ఫ్యూచర్ సిటీలో మీడియా టెక్ సెంటర్, స్మార్ట్ సిటీ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం.

**జెసీకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్స్** 9,000 కోట్లు - సమీకృత ఏఐ సిటీ మరియు టౌన్‌షిప్ అభివృద్ధి కోసం.

**అదానీ గ్రూప్:** 2,500 కోట్లు - గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు.

**2. గ్రీన్స్ఎనర్జీ & పవర్ సెక్టార్ (?3,24,698 కోట్లు)**

**ఎవ్రెన్స్-యాక్సిస్ ఎనర్జీ:** 31,500 కోట్లు - సోలార్ ,విండ్ హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ.

**ఎంఈఐఎల్ గ్రూప్:** 8,000 కోట్లు - సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ మరియు ఎలక్ట్రిక్ వెహికల్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం.

**ఆర్.సి.టి., జర్మనీ:** 2,500 కోట్లు - బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ కంటైనర్ల తయారీ యూనిట్ స్థాపనకు.

**అతిరత్ హెూల్డింగ్స్:** 4,000 కోట్లు -25 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు.

**3. ఏరోస్పేస్, డిఫెన్స్ %ఒ% లాజిస్టిక్స్**

**జీఎంఆర్ గ్రూప్:** 15,000 కోట్లు - ఎంఆర్ఓ సర్వీసెస్, కార్గో, ఏవియేషన్ తయారీ మరియు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల విస్తరణ కోసం.

**అపోలో మైక్రోసిస్టమ్స్ & సోలార్ ఏరోస్పేస్ అండ్స డిఫెన్స్:** ?1,500 కోట్లు చొప్పున - రక్షణ ఉత్పత్తులు, ఫిరంగుల వ్యవస్థలు మరియు ఇతర డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పెట్టుబడి.

**4. లైఫ్‌సైన్సెస్, ఫార్మా & ఎఫ్ఎంసిజి**

**హెటెరో గ్రూప్:** ?,800 కోట్లు - విస్తరణ మరియు కొత్త ఉత్పత్తుల తయారీ యూనిట్ల ఏర్పాటు.

**బయాలజికల్ ఈ లిమిటెడ్స్** 4,000 కోట్లు - విస్తరణ మరియు 'ఆర్ అండ్ డి' కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి.

**గోద్రేజ్ గ్రూప్:** 150 కోట్లు - డెయిరీ బిజినెస్ విస్తరణ కోసం.

ఆర్సీపీఎల్, కెయిన్స్ టెక్నాలజీ, భారత్ బయోటెక్: ఈ కంపెనీలు కూడా ఫార్మా మరియు ఎఫ్ఎంసిజి రంగాలలో గణనీయమైన పెట్టుబడులను ప్రకటించాయి.

**5. టూరిజం, వినోదం %ఒ% క్రీడలు**

**సల్మాన్స్ ఖాన్స్ వెంచర్స్:** 10,000 కోట్లు - సమీకృత టౌన్‌షిప్ మరియు ఫిల్మ్/టెలివిజన్ స్టూడియో నిర్మాణానికి.

**ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్స బీ హెూల్డింగ్స్:** 3,000 కోట్లు - గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు.

**ఫ్లూయిడ్రా ఇండియా:** ఆర్టిఫిషియల్ బీచ్ మరియు రిసార్ట్ ప్రాజెక్టులు.

రిలయన్స్ వంతారా: భారత్ ఫ్యూచర్ సిటీలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని మరియు నైట్ సఫారీని ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం.

## మద్యం, డబ్బుతో ఓట్లుకొనే నాయకుల్ని తిరస్కరిద్దాం




స్వాతంత్ర్య అనంతరం మన దేశంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా స్థానిక స్వపరిపాలన కొరకు మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగినది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయి. మనదేశంలో గ్రామీణ ప్రజల ఆర్థిక,సామాజిక అభివృద్ధిని ఆకాంక్షిస్తూ భారత ప్రభుత్వం 73 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికనుగుణంగా తెలంగాణ రాష్ట్రం వచ్చాక రెండవసారి పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. సార్వత్రిక వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడికి కల్పించబడింది. ఇది కుల ,జాతి, మత ,లింగ, భాష వంటి భేదం లేకుండా కల్పించిన సార్వత్రిక సమానత్వ హక్కు .ఒక ఓటు ఒక విలువఅనే సూత్రం ద్వారా ప్రజానిధులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం సామాన్యులకే ఇచ్చింది. ఓటనే ఆయుధంతో ప్రజాస్వామ్య విప్లవానికి పునాది వేసిన వ్యక్తి అంబేద్కర్. అణచివేయబడిన వర్గాల గొంతుకకు ప్రాణం పోసి కుల, మత గోడలను బద్దలు గొట్టే ప్రయత్నం చేశాడు. ప్రపంచంలోని చాలా దేశాల్లో ఓటు హక్కు కోసం పోరాటాలు జరిగాయి. భారతదేశంలో మాత్రం అంబేద్కర్ ఒక్కరే పోరాటం చేశాడు. ఈ దేశంలో మనుషులుగానే గుర్తించని బీసీ,ఎస్సీ,ఎస్టీ సమాజాన్ని ఓటుతో విలువ లభించింది. దీన్ని మందు, మాంసం, డబ్బులతో అమ్ముకోవడం అంటే మన జీవితాలను అమ్ముకోవడమే. అందుకే అంబేద్కర్ నేను నా దేశ ప్రజలకు ఓటు హక్కు అనే ఆయుధాన్ని ఇచ్చాను. అది కత్తి కంటే పదునైంది. దాని సాయంతోనే పోరాడి రాజవుతారో ... అమ్ముకుని బానిసలవుతారో తేల్చుకోవాల్సింది వారే. చెప్పాడు. ప్రజలంతా భవిష్యత్ పునర్నిర్మానానికి నిజాయితీగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన సందర్భం ఇది.ప్రలోభ పెట్టే నాయకుల్ని తిరస్కరిద్దాం.ఇటీవల కాలంలో పల్లెల్లో ఓటర్లను అనేక రూపాల్లో ప్రలోభాలకు గురిచేస్తున్నారు. సామాన్యుల నుంచి విద్యావంతుల వరకు ప్రలోభాలకు గురికావడం ఆందోళన కలిగిస్తుంది. దీంతో నిజమైన ప్రజా సేవ చేసే నాయకులు పోటీల నిలబడడం లేదు. ఇటీవల కాలంలో ఎన్నికల్లో వస్తున్న మార్పులను పరిశీలిస్తే ...అభ్యర్థులు గెలిచిన తరువాత అధికారంతో అవినీతికి వైపు వెళ్తే, ఓటర్లు ప్రలోబాలకు పాల్పడి అంధకారంలోకి వెళ్తున్నారు. చివరికి అభివృద్ధి శూన్యం అవుతుంది. ఇప్పటికే డబ్బు ,మద్యం వంటి ప్రలోభాలతో గొప్పగా వర్ధిల్లుతున్న పల్లె సంస్కృతి విధ్వంసం అవుతుంది. స్వార్థ రాజకీయాలతో ఈర్ష, ద్వేషం, పగ, ప్రతికారాలు పెచ్చరిల్లుతున్నాయి. నేటికి గ్రామీణ ప్రజల పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం, నిరక్షరాస్యత ,అనారోగ్యం వంటి సమస్యలకు తీరడం లేదు. మరోవైపు గ్రామాల్లో కులతత్వం, మతతత్వం వంటి సంకుచిత భావజాలు పెల్లుభీకుతున్నాయి. వీటిని మార్చడంలో ఇప్పటివరకు ఎన్నికైన ప్రజా ప్రతినిధుల విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నీతి, నిజాయితీలతో ఓటు వేసే సంస్కృతికి ఓటర్లు దూరంగా ఉండడమే. మరోవైపు ప్రలోభ పెట్టే రాజకీయ నాయకులను తిరస్కరించకపోవడం కూడా. నేడు పంచాయితీ ఎన్నికల క్రీడలో నోటుతో ఓటు పొందడం నిలబడ్డ అభ్యర్థుల సంస్కృతిగా మారితే.. ఓటుతో నోటు పొందడం సామాన్య ప్రజల హక్కుగా మారిపోతుంది. ఓటు ఒక సరుకుగా, ఎన్నికల వ్యవస్థ ఒక మార్కెట్ గా మారి ఒక ధనస్వామ్య వ్యవస్థకు దారి తీయడం జరుగుతుంది. తద్వారా అభివృద్ధి, సంక్షేమం ముసుగులో దోపిడి రాజ్యమేలుతుంది. దీనితో దేశ ,రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. ప్రజల సంక్షేమం, అభివృద్ధి అనేది ప్రజలు ప్రతి వస్తువుపై కట్టే పన్నుల డబ్బుల ద్వారా జరుగుతుంది. ఇది ఏ పార్టీ , ఏ రాజకీయ నాయకులు సొమ్ము కాదు. దీన్ని ఓటర్లు గుర్తేరగాలి. ఎన్నికలు ప్రతీ ఐదేళ్లకోసారి వస్తుంటాయి. ఇకనైనా అంబేద్కర్ మహనీయుని పోరాటాన్ని గుర్తుచేసుకొని పరివర్తన చెందుదాం. మందు, మాంసం, డబ్బుతో ప్రలోభాలకు గురిచేసే నాయకులను తిరస్కరిద్దాం. ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగమై నిజాయితీగా ఓటేసి గ్రామాభివృద్ధికి పాటుపడదాం.

సంపతి రమేష్ మహారాజ్ - 7989579428

## కాలుష్యాన్ని తగ్గించే సహజ వనరులు పర్వతాలు



(11 డిసెంబర్ "అంతర్జాతీయ పర్వతాల దినం" సందర్భంగా) పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సకారాత్మక మార్పులు, పేదరిక నిర్మూలన, జీవవైవిధ్య సంరక్షణ, జీవ వ్యవస్థల నియంత్రణ లాంటి పలు ప్రయోజనాలకు పర్వతాలు ఎంతగానో సహకరిస్తున్నాయి. ప్రకృతి ప్రసాదించిన శాశ్వత, సుందర పర్వతాల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, పర్వతాల పరిరక్షణ కారణాలను వివరించడం, సుస్థిరాభివృద్ధికి తోడ్పడడం లాంటి అంశాలను విస్తృతంగా చర్చించడానికి ప్రతి ఏట 11 డిసెంబర్ రోజున ఐరాస నేతృత్వంలో ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ పర్వతాల దినం (ఇంటర్నేషనల్ మౌంటేయిన్ డే)" పాటించుట జరుగుతున్నది. ఈ వేదికను పర్వత విజ్ఞానశాస్త్ర వినియమయం, ఉత్తమ నియంత్రణ మార్గాల చర్చ, సమైక్యంగా పర్వతాల పరిరక్షణ యజ్ఞాలను కొనసాగించడం లాంటి ప్రధాన అంశాలను తీసుకోవడం కొనసాగుతున్నది. ఐరాస నిర్ణయం ప్రకారం 2002 ఏడాదిని "అంతర్జాతీయ పర్వతాల సంవత్సరం"గా పాటించడం, 2003 నుంచి ప్రతి ఏట 11 డిసెంబర్ రోజును "అంతర్జాతీయ పర్వతాల దినం"గా వేడుకగా జరుపుకోవడం కొనసాగుతున్నది. అంతర్జాతీయ పర్వతాల దినం-2025 ఇతివృత్తం: ఐరాస నిర్ణయం ప్రకారం 2025 ఏడాదిని "హిమనీనదాల పరిరక్షణకు అంతర్జాతీయ సంవత్సరం" అని నిర్ణయించడం జరిగింది. అదే క్రమంలో అంతర్జాతీయ పర్వతాల దినం-2025 ఇతివృత్తంగా "జలం, ఆహారం, జీవనోపాధులకు పర్వత ప్రాంత హిమానీనదాలు" అనబడే అంశాన్ని తీసుకోవడం జరిగింది. ఇన్నొవేషన్‌ను జోడిస్తూ పర్వతాల సంక్లిష్ట సమస్యలకు సమాధానాలు వెదకడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్వతాలను కాపాడుకోవటం, డిజిటల్ వేదికగా పర్వతాలను పర్యవేక్షణ చేయడం, సృజనశీల ఆలోచనలతో సమస్యలను పరిష్కరించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతులను పాటించడం, పర్వతాల పరిరక్షణ నిర్వహణతో పాటు నిధులు ఏర్పాటు చేయడం కొనసాగడం నేటి కనీస అవసరమని భావిస్తున్నాయి ఐరాస సభ్యదేశాలు.పర్వతాల ప్రధాన ప్రయోజనాలు: పర్వతాల పరిరక్షణతో సంబంధం ఉన్న వాతావరణ సానుకూల మార్పులు, లింగ సమానత్వ సాధన, సామాజిన న్యాయం, ఆవిష్కరణలు, సాంస్కృతిక వికాసం, ఔషధాల కొలువులు, శక్తి వనరుల కేంద్రాలు, సమ్మిళిత అభివృద్ధి, పని కల్పన, ఉద్యోగ ఉపాధుల కల్పన, జీవనోపాధికి మార్గాలు, సుజల నిధుల భండాగారాలు, వ్యవసాయ నెలవులు, గిరిజన జాతులకు అమ్మ ఒడి, నేల కోతను అరికట్టడం, హరిత క్షేత్రాలుగా నిలవడం, ఆహార పదార్థాల కేంద్రాలు, ఔత్సాహికులను ప్రోత్సహించడం లాంటి లక్ష్యాలను తీసుకొని ప్రపంచవ్యాప్త యువత సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పర్వత ప్రదేశాలు 15 శాతం ప్రపంచ జనాభాకు ఆవాసాలుగా నీడనిస్తూ, దాదాపు 50 శాతం జీవవైవిధ్య కేంద్రాలుగా మహోన్నత సేవలు చేస్తున్నాయి. మహోన్నత పర్వతాలు 311 మిలియన్ల ప్రపంచవ్యాప్త నిరు పేదల పుట్టినిళ్లు. ప్రకృతి అంటేనే ఎత్తైన పర్వతాలు, జరజరా జారే జీవ నదులు, చల్లగా వచే శీతల పవనాలు, ధోరిణి మాత చుట్టిన అందమైన హరిత చీరలు అని మనకు తెలుసు. నేడు పర్యాటకం అనేక రెట్లు పెరగడంతో పర్వత ప్రాంతాలు తమ సహజత్వాన్ని కోల్పోతూ, కార్బన్ కాలుష్య కూపాలు, హరిత ప్రాంతాల క్షీణత, నేల నాణ్యత పడిపోవడం లాంటి అవాంఛనీయ మార్పులు చోటు చేసుకోవడం విచారకరం. పర్వతాలను కాపాడకపోవడం అంటే మన ఉజ్వల భవిష్యత్తుకు మనమే పునాదులు వేసుకోవడమని తెలుసుకొని సన్మార్గంగా నడుద్దాం, పర్వతాలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్‌రెడ్డి - 9949700037

# బిజినెస్

## మూడో రోజూ నష్టాల్లోనే.. గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ 600 పాయింట్లు పతనం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయం కాసేపు లాభాల్లో కదలాడినా ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల ప్రకటన వేళ మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో సూచీలు వరుసగా మూడోరోజూ నష్టపోయాయి. అమెరికా ఫెడ్ నిర్ణయాలు బుధవారం రాత్రి వెలువడనున్నాయి.

సెన్సెక్స్ ఉదయం 84,607.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,666.28) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లోకి వచ్చినప్పటికీ.. తర్వాత మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 85,020.34 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. గరిష్ఠాల నుంచి దాదాపు 600 పాయింట్ల మేర పతనమైంది. 275 పాయింట్ల నష్టంతో 84,391.27 వద్ద ముగిసింది. నిఫ్టీ 81.65 పాయింట్ల నష్టంతో 25,758 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటా స్టీల్, సన్‌ఫార్మా, ఐటీసీ, ఎన్టీపీసీ, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4194 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## మహీంద్రా ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఓ నూతన యుగ ప్రస్థానం



మహీంద్రా ప్రకటించిన ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఓ, ప్రముఖ ఎక్స్‌యూవీ700 వారసత్వాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రీమియం ఎస్‌యూవీగా రూపుదిద్దుకుంది. ఆధునిక డిజైన్, మెరుగైన సాంకేతికత, సౌకర్యం మరియు శక్తివంతమైన పనితీరుతో రూపొందిన ఈ నూతన మోడల్, భారత ఎస్‌యూవీ విభాగంలో మహీంద్రా ఆధిపత్యాన్ని బలపరిచేందుకు సిద్ధంగా ఉంది. జనవరి 5, 2026న ప్రపంచ ప్రీమియర్‌తో కొత్త తరహా ఎస్‌యూవీల యుగానికి ఇది నాందిగా నిలవనుంది.

## కోటక్ 2026 మార్కెట్ అవలోకనం

**భారత పెట్టుబడి దారులకు నూతన దిశలు**




కోటక్ సెక్యూరిటీస్ విడుదల చేసిన 2026 మార్కెట్ అవలోకనం ప్రకారం, ప్రపంచ ఆర్థిక అస్థిరత మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు బలంగా కొనసాగుతాయని, దేశీయ పెట్టుబడిదారుల మద్దతుతో నిఫ్టీ కొత్త గరిష్ఠాలను అందుకున్నదని నివేదించింది. పెద్ద కంపెనీల షేర్లు ముందంజలో నిలిచి, ఆటోమొబైళ్లు, బ్యాంకింగ్, లోహాలు మెరుగైన పనితీరు చూపగా, ఐటి మరియు ఎఫ్‌ఎంసిజి బలహీనంగా కనిపించాయి. నిఫ్టీ లాభాలు వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తూ, 2026 చివరికి వివిధ పరిస్థితులపై 29,120 నుండి 32,032 వరకు లక్ష్యాలను సూచించింది. పెట్టుబడులకు బీఎఫ్ఎస్ఐ, సాంకేతిక, ఆరోగ్య మరియు అతిథి సేవా రంగాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. సరుకుల విభాగంలో 2025లో తుగ్గరి ధరలు భారీగా పెరిగి దాదాపు 60% చేరుకోగా, వెండి 100% వరకు పెరుగుదల సాధించింది; క్రూడ్ చమురు సరఫరా అధికత కారణంగా తగ్గుదల నమోదు చేసింది. తామ్రం, అల్యూమినియం వంటి లోహాలు సరఫరా కొరతల నేపథ్యంలో స్థిరంగా ఉన్నప్పటికీ అస్థిరత కొనసాగుతుందని నివేదిక వెల్లడించింది.

## స్మార్ట్ రైల్వే వీడియో నిల్వ మార్పులు నిర్ణయించే ఐదు ధోరణులు




భారత రైల్వేలు కోట్లాది ప్రయాణికుల రక్షణ కోసం ఎఐ ఆధారిత స్మార్ట్ వీడియో సాంకేతికతను వేగంగా స్వీకరిస్తుండగా, విచిత్రంగా పెరుగుతున్న డేటా పరిమాణం, నిరంతర పర్యవేక్షణ, అధిక-స్పష్టత కెమెరాల అవసరం, దీర్ఘకాల నిల్వ నిబంధనలు, మరియు విశ్వసనీయ రికార్డింగ్‌పై ఆధారపడే నియంత్రణ వ్యవస్థలు వీడియో నిల్వను అత్యంత కీలకంగా మార్చాయి. ఒక్క 4 కె ఎఐ కెమెరా కూడా నెలల కాలంలో వందల టెరాబైట్ల డేటాను ఉత్పత్తి చేయగలదనే నేపథ్యంలో, పెద్ద సామర్థ్యం కలిగిన ప్రత్యేక హెచ్డిడిల అవసరం మరింత పెరిగింది. 4 కె పర్యవేక్షణ ప్రపంచవ్యాప్తంగా విస్తరించుతుండగా, నిరంతరం పనిచేసే నియంత్రణ గదులకు ఫ్రేమ్ డ్రాప్ లేకుండా వీడియో నిల్వ చేయడం అత్యవసరం. 3090 రోజుల వీడియో నిల్వను తప్పనిసరి చేసే నియమాలు ఉన్నందున, విస్తృత శక్తి ఉన్న నిల్వ వ్యవస్థలు ఖర్చులను నియంత్రిస్తూ భద్రతను పెంచుతున్నాయి. విశ్వసనీయ నిల్వ మౌలిక వసతులు పర్యవేక్షణపై నమ్మకాన్ని పెంచి, ఎఐ విశ్లేషణకు అవసరమైన నిరంతర, స్పష్టమైన వీడియోను అందించి, రైల్వేలు మరియు నగర భద్రతా వ్యవస్థలు మరింత తెలివైనవిగా మారేందుకు పునాది వేస్తున్నాయి.

## రెడ్బస్ కొత్త వ్యక్తిగత కూపన్ సృజన ఫీచర్ ప్రారంభం




రెడ్బస్ విడుదల చేసిన 'కూపన్ క్రియేటర్' ఫీచర్ వినియోగదారులు తమకు నచ్చిన ప్రత్యేక కోడ్‌తో వ్యక్తిగత ప్రయాణ రాయితీ కూపన్లు రూపొందించి స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో పంచుకునే అవకాశం కల్పిస్తోంది. వివాహాలు, పుట్టినరోజులు, కాలేజ్ ఫెస్టులు వంటి సందర్భాలకు అనుగుణంగా థీమ్ ఎంచుకుని కేవలం కొన్ని దశల్లో కూపన్ సృష్టించవచ్చు. కొత్త వినియోగదారులకు 15% (400 వరకు), ఉన్న వారికి 2% (400 వరకు) రాయితీ దక్కే ఈ కూపన్లు నెలకు ఒకసారి మాత్రమే సృష్టించవచ్చు మరియు 30 రోజులు చెల్లుబాటు అవుతాయి. యాప్ బ్యాక్‌ఎండ్ సాంకేతికత సృష్టికర్త, గ్రహీత వివరాలను సురక్షితంగా నిర్వహిస్తూ సరైన రాయితీని ఆటోమేటిక్‌గా వర్తింపజేస్తుంది. అనుభవాలను పంచుకునే విధానాన్ని కొత్తగా నిర్వచిస్తూ, ఈ ఫీచర్ డిజిటల్ ప్రయాణ రంగంలో వ్యక్తిగత అనుభూతిని పెంచి, వినియోగదారులతో బ్రాండ్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

## టాస్క్‌సేల్స్‌ఫోర్స్ ఏఐ భాగస్వామ్యం

**స్టాఫింగ్ రంగాన్ని మార్చుతున్న కొత్త యుగం**




సేల్స్‌ఫోర్స్ ఏజెంట్‌ఫోర్స్‌ను అనుసంధానించడంతో టాస్క్ అవుట్‌సోర్సింగ్ తమ విక్రయ, మార్కెటింగ్, నియామక, డెలివరీ కార్యకలాపాలను ఒకే వేదికపై ఏకీకృతం చేస్తూ సాంప్రదాయ స్టాఫింగ్ విధానాన్ని పూర్తిగా సాంకేతికత ఆధారిత మోడల్‌గా మార్చింది. ఏటీఎస్ మరియు ఈఆర్పి వ్యవస్థలతో అనుసంధానమైన ఈ ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్ రెండు స్వయంచాలిత ఏజెంట్లనులీడ్ సోర్సింగ్ మరియు అవుట్‌రిచ్ ఏజెంట్లనుప్రయోగించి వేలాది కార్యాచరణాత్మక లీడ్లను పొందడమే కాకుండా ప్రతిస్పందన రేట్లను ఆరుగుణాలుగా పెంచింది. టేబ్లో ఆధారిత విశ్లేషణలు వివిధ ప్రాంతాల్లో విక్రయ పనితీరును లోతుగా అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచగా, ఈ భాగస్వామ్యం భారతమధ్యప్రాచ్య స్టాఫింగ్ పరిసరాలను మరింత వేగవంతమైన, అనుసంధానిత, డేటా ఆధారిత విధానానికి నడిపిస్తోంది. ఏఐ ఆధారిత నిర్ణయాలు, ఆటోమేషన్, సమగ్ర వర్క్‌ఫ్లోలతో వేగంగా విస్తరించగల, క్లయింట్లకు అధిక విలువను అందించే భవిష్యత్ సిద్ధ సంస్థగా టాస్క్ స్థిరపడుతోంది.

## బ్రేక్స్ ఇండియా, టీబీకే వాణిజ్య ఒప్పందం



బ్రేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , టీబీకే కో లిమిటెడ్ లు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాయయి. ఈ మేరకు వ్యాపార ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ మూలధనం ఒప్పందంతో టీఎస్ఎఫ్ గ్రూప్‌కి చెందిన కంపెనీ అయిన బ్రేక్స్ ఇండియా, ప్రాథమిక మూలధన పెట్టుబడి ద్వారా టీబీకేలో 10 శాతం షేర్‌హోల్డింగ్‌ను పొందింది. ఈ పెట్టుబడి రెండు సంస్థలకూ ఒక కీలక అభివృద్ధి అని టీబీకే అధ్యక్షుడు సీఈఓ కయోరు ఒగాటా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది వాణిజ్య వాహనాల బ్రేకింగ్ రంగంలో రెండు సంస్థల తమ అభివృద్ధిని ఉపయోగించుకునే మార్గాన్ని సుగమం చేస్తూ, వినియోగదారులు భాగస్వాముల కోసం అధిక విలువ సృష్టించేందుకు దోహదపడుతుందని తెలిపారు. టీబీకే, ఎం అండ్ హెచ్ సీవీ విభాగంలో ప్రముఖ గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీదారుగా, ఇంజిన్ సంబంధిత బ్రేకులు, పంపుల భాగాల తయారీలో నిపుణత కలిగి ఉంది. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు ఇరువురి ఆలోచనలతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందని అన్నారు. క్స్ ఇండియా యొక్క ప్రస్తుత హైడ్రాలిక్ ప్న్యుమాటిక్ ఉత్పత్తులను నూతన ఎగుమతి మార్కెట్లలో పరిచయం చేయవచ్చు. అంతేకాకుండా, టిబికే జి చెందిన పరిపూరక ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను భారతీయ దేశీయ మార్కెట్లో విస్తరించే అవకాశం ఉందన్నారు.

## జియోహాట్‌స్టార్ దక్షిణ భారత సృజనాత్మక భవిష్యత్తు ప్రణాళిక



జియోహాట్‌స్టార్ దక్షిణ భారత సృజనాత్మక రంగానికి మద్దతుగా మొత్తం నాలుగు వేల కోటి రూపాయల పెట్టుబడిని ప్రకటించింది. తమిళనాడు ప్రభుత్వం తో లేఖా ఒప్పందం సంతకం చేసి రాష్ట్ర సృజనాత్మక ప్రతిభ మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో గణ్యమైన సినీ ఐకాన్స్ ముఖ్యమంత్రి ఉపాధ్యక్షులు, ప్రముఖ సినీ నటులు, దర్శకులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడి ద్వారా దక్షిణ భారతీయ కథలను ప్రోత్సహిస్తూ కొత్త అవకాశాలు సృష్టించబడతాయి.

జియోహాట్‌స్టార్ సరికొత్త 25 శీర్షికల కంటెంట్‌ను ప్రకటించింది, ఇందులో ఒరిజినల్స్, బ్లాక్‌బస్టర్ సినిమాలు మరియు పెద్ద ఆకర్షణ కలిగిన సిరీస్‌లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కమల్ హాసన్, మోహన్‌లాల్, నాగార్జున, విజయ్ సేతుపతి వంటి ప్రముఖులు పాల్గొన్నారు. రాయిటింగ్ ల్యాబ్‌లు, మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నైపుణ్య అభివృద్ధి వర్క్‌షాప్‌లు వంటి సృజనాత్మక కార్యక్రమాలు కొత్త దర్శకులు, రచయితలు, ఎడిటర్స్ మరియు డిజిటల్ కథానాయకులను అభివృద్ధి చేస్తాయి.

ఈ కార్యక్రమం ద్వారా దక్షిణ భారతీయ కథలు అంతర్జాతీయంగా చేరతాయి, ప్రాంతీయ కంటెంట్‌కు కొత్త నేషనల్ మరియు ఇంటర్నేషనల్ గుర్తింపు లభిస్తుంది. తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడలలో బిగ్ బాస్ సాధించిన అసమాన ప్రేక్షకాదరణతో.. జియోహాట్‌స్టార్ మరిన్ని రియాల్టీ షోలను అందించబోతుంది. కామెడీ కుక్స్, మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్, సెకండ్ లవ్ వంటి సాంస్కృతిక, ఆధునిక ధోరణులతో వినూత్నమైన ఫార్మాట్‌లతో రియాలిటీ పోర్ట్‌ఫోలియోను విస్తరించడం ద్వారా దక్షిణాది ప్రేక్షకులతో మరింత భిన్నమైన అనుభూతిని అందిస్తోంది. ఇక ల్యాండ్ మార్క్ ప్రసారంగా, తెలుగులో 'రోడీస్' షోను పరిచయం చేస్తున్నారు. భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ అడ్వెంచర్ ఫార్మాట్‌లలో ఒకటైన ఈ షో నాన్-ఫిక్షన్ విభాగంలో దక్షిణాది ప్రేక్షకులని విశేషంగా అలరిస్తుందని జియోహాట్‌స్టార్ బలంగా విశ్వసిస్తోంది.

దక్షిణాది ప్రఖ్యాత సినీ తారలు రాకతో ఈ కార్యక్రమం మరింత శోభను సంతరించుకుంది. కమల్ హాసన్, మోహన్‌లాల్, నందమూరి బాలకృష్ణ, నాగార్జున, ధనుష్, విజయ్ సేతుపతి, శివకార్తికేయన్, నివిన్ పౌలీ, ఐశ్వర్య రాజేష్, కాజల్ అగర్వాల్, మీనా, ప్రియమణి, కాజల్ అగర్వాల్, నయనతార, సమంత, నిత్యా మీనన్, అజు వర్గీస్, లాల్, నీనా గుప్తా, వర్ధమాన కళాకారులు దీపా బాలు, అనుమోల్, చారుకేష్, కవిన్, అర్జున్ రాధాకృష్ణన్, గురు లక్ష్మణ్, స్నేహ మణిమేగలై, దర్శకులు జీతు జోసెఫ్, అహమ్మద్ ఖబీర్ తదితరులతో పాటు బనిజయ్ గ్రూప్, వికటన్, ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, ఆర్కా మీడియా, నావీ ప్రొడక్షన్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతదేశంలో కియా కొత్త సెల్టాస్ ఎస్‌యూవీ పరిచయం




కియా భారతదేశంలో తన అత్యాధునిక ఎస్‌యూవీ, కొత్త సెల్టాస్‌ను ప్రవేశపెట్టింది. ఇది కొత్త డిజైన్, పెద్ద కొలతలు, అధిక సౌకర్యాలు, మరియు శ్రేణి ముందడుగు సాంకేతికతతో మరింత బలమైన, స్మార్ట్ ఎస్‌యూవీగా రూపుదిద్దుకుంది. కొత్త మోడల్‌లో 4,460 మిమీ పొడవు, 1,830 మిమీ వెడల్పు, 2,690 మిమీ వీల్‌బేస్ ఉన్నాయి, ఇది ఆర్ధికత, ఆపద నియంత్రణ మరియు ప్రయాణ సౌకర్యాన్ని పెంచుతుంది. కారు లోపలి భాగం అత్యంత సౌకర్యవంతమైన, ఆధునిక డిజైన్‌తో రూపొందించబడింది.

30 అంగుళాల ట్రినిటీ ప్యానోరామిక్ డిస్‌ప్లే, బోస్ 8 స్పీకర్ ఆడియో, వెంటిలేటెడ్ సీట్లు, ఇన్‌టిగ్రేటెడ్ మెమరీ డ్రైవర్ సీట్స్ వంటి సౌకర్యాలు అందించబడ్డాయి. అలాగే వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే మరియు కియా కనెక్ట్ 2.0 ద్వారా స్మార్ట్ కనెక్టివిటీని అనుభవించవచ్చు.

కారు భద్రత మరియు పనితీరులో కూడా శ్రేష్ఠత కలిగినది. కొత్త కె3 ప్లాట్‌ఫారమ్ ఆధారంగా నిర్మించబడిన ఎస్‌యూవీలో 24 సెక్యూరిటీ ఫీచర్స్, 21 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ ఫీచర్స్ ఉన్నాయి. 115పి.ఎస్ మరియు 160పి.ఎస్ పెట్రోల్ ఇంజిన్లు, 116పి.ఎస్ డీజిల్ ఇంజిన్ మరియు వివిధ ట్రాన్స్‌మిషన్ ఎంపికలు డ్రైవింగ్ అనుభవాన్ని పెంచుతాయి.

కియా కొత్త సెల్టాస్ ప్రతి ఎస్‌యూవీ ప్రేమికుడి కోసం ప్రీమియం, సురక్షిత మరియు ఆధునిక ఎస్‌యూవీ అనుభవాన్ని అందిస్తుంది.

కియా కొత్త సెల్టాస్‌లో డిజైన్ మరియు స్టైల్ అంశాలు మరింత బలంగా రూపొందించబడ్డాయి. "ఆపోజిట్స్ యూనిటెడ్" డిజైన్ తత్వం ప్రకారం, డిజిటల్ టైగర్ ఫేస్, ఐస్ క్యూబ్ ఎల్ఈడీ హెడ్లాంప్స్, స్టార్ మ్యాప్ ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఆటోమాటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్స్ వంటి ఫీచర్స్ ఈ ఎస్‌యూవీని ప్రత్యేకంగా నిలబెట్టాయి. 10 రకాల మోనో-టోన్ రంగులలో లభించే ఈ కార్, వినియోగదారుల వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది. పవర్ ట్రైన్, ట్రిమ్ ఎంపికలు మరియు అదనపు ప్యాకేజీలు వినియోగదారులకు పూర్తిస్థాయి అనుకూలతను ఇస్తాయి.

నాలుగు ప్రాథమిక ట్రిమ్‌లు హెచ్‌టిఇ, హెచ్‌టికె, హెచ్‌టిఎక్స్, జిటిఎక్స్, మరియు నాలుగు ఆప్షన్ ప్యాకేజీలు కన్వీనియెన్స్, ప్రీమియం, అదాస్, ఎక్స్-లైన్ స్టైల్‌లో అందుబాటులో ఉన్నాయి. 2026 జనవరి 2న ధరల ప్రకటనతో, వినియోగదారులు తమ ఇష్టానికి తగిన ఎస్‌యూవీను సులభంగా రిజర్వ్ చేసుకోవచ్చు. కియా కొత్త సెల్టాస్, భారత ఎస్‌యూవీ మార్కెట్లో తమ స్థానాన్ని మరింత దృఢంగా చేయడానికి సిద్ధంగా ఉంది.

## ఎఎస్సిఐ విద్యార్థుల కోసం ప్రకటన జ్ఞాన కార్యక్రమం ప్రారంభం




భారత ప్రకటన ప్రమాణాల కౌన్సిల్ (ఎఎస్సిఐ) కొత్త విద్యా కార్యక్రమం, అడ్వైజ్, ప్రారంభించింది. ఇది 3 నుండి 8 వరకు ఉన్న విద్యార్థులలో ప్రకటనపై అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా రూపొందించబడింది. 2026 చివరి వరకు 2,000 పాఠశాలలలో 1 మిలియన్ విద్యార్థులను చేరడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నడుస్తోంది.

ప్రస్తుతం ఈ కార్యక్రమం ఏడు రాష్ట్రాలలో 240 పాఠశాలలలో 1,14,000 పైగా విద్యార్థులను చేరింది. విద్యార్థులు ప్రకటనలను గుర్తించడానికి, విశ్లేషించడానికి, మరియు వాటి ప్రభావాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాలను పెంచే విధంగా క్లాస్‌రూమ్ సెషన్‌ల ద్వారా శిక్షణ అందించబడుతోంది. ఎఎస్సిఐ అకాడమీ ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రకటన జ్ఞానాన్ని పరీక్షిస్తూ, వారి అవగాహన, ఫీడ్‌బ్యాక్ మరియు సైద్ధాంతిక సామర్థ్యాలను అంచనా వేస్తుంది. తరగతులు 3-5 లో 59%-86%, తరగతులు 6-8 లో 57%-95% విద్యార్థులు సరిగ్గా ప్రశ్నలకు సమాధానమిచ్చే స్థాయి పెరిగిందని ఫలితాలు చూపిస్తున్నాయి.

ఈ కార్యక్రమం "స్మార్ట్ పిల్లలు, స్మార్ట్ నిర్ణయాలు" అనే మంత్రం క్రింద, పిల్లలపై ప్రకటనల ప్రభావం మరియు డిజిటల్ మీడియా అవగాహనలో గల గ్యాప్‌ను భర్తీ చేస్తుంది. పిల్లలు డిజిటల్ వేదికలపై ఎక్కువగా ప్రచారాలను ఎదుర్కొంటున్నా, వాటిని విశ్లేషించడానికి సరైన సామర్థ్యం చాలలేదని ఎఎస్సిఐ గుర్తించింది.

ప్రధానంగా ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, పూణే, నాగ్‌పూర్, లక్నో, వారణాసి, ఇండోర్, భోపాల్, పాట్నా, జైపూర్, జోధ్‌పూర్, కోల్‌కతా లో మొదటి దశ ప్రారంభమై, తదుపరి దశలో తమిళనాడు, తెలంగాణ, పంజాబ్, అస్సాం, కర్ణాటకలో విస్తరిస్తుంది. తరగతులు 3-5 మరియు 6-8 కోసం వయసుకు అనుగుణమైన, ఆటల రూపంలో పాఠ్యసామగ్రి, వీడియోలు, మార్గదర్శక పుస్తకాలు, ఇంట్లో తల్లిదండ్రులు ఉపయోగించే చిట్కాలు అందించబడుతున్నాయి, తద్వారా పిల్లలు ప్రకటనలను గుర్తించడంలో మరియు అవగాహనలో మెరుగుదల సాధిస్తారు.

## ఎక్స్‌కాన్ 2025లో సుస్థిర, వినూత్న వాహన పరిష్కారాలు




ఎక్స్‌కాన్ 2025లో, టాటా మోటార్స్ భారతీయ నిర్మాణ మరియు మైనింగ్ రంగాలను మద్దతు ఇచ్చే అధునాతన వాహనాలను మరియు పరిష్కారాలను ప్రదర్శించింది. 'ప్రొడక్టివిటీ అన్‌లీష్డ్' అనే థీమ్‌తో, భవిష్యత్తుకి సిద్ధమైన హెవీ-డ్యూటీ వాహనాలు, అధిక సామర్థ్యం కలిగిన టిప్పర్లు, ఆల్-ఎలక్ట్రిక్ వాహనాలు మరియు సస్టైనబుల్ పరిష్కారాలను అందించింది. ముఖ్యంగా ప్రైమా 3540.కె ఆటో షిఫ్ట్, ప్రైమా ఇ.28కె, సిగ్నా 2820.టికె సిఎన్‌జి వంటి వాహనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రైమా 3540.కె ఆటోషిఫ్ట్, 375 హెచ్‌పి శక్తి మరియు 1800 ఎన్ఎమ్ టార్క్ కలిగిన కమ్మిన్స్ 8.5లీ ఇంజిన్‌తో లోతైన మైనింగ్ కార్యకలాపాలకు రూపొందించబడింది. ప్రైమా 3540.కె , 28-టన్నుల బ్యాటరీ-ఎలక్ట్రిక్ టిప్పర్, జీరో-ఉద్గార సామర్థ్యంతో శాలో మైనింగ్ మరియు బల్క్ కార్గో కోసం అనుకూలంగా ఉంటుంది. సిగ్నా 2820.టిసిఎన్జి, 28-టన్నుల విభాగంలో భారతదేశంలో మొదటి ఫ్యాక్టరీ-ఫిటెడ్ సిఎన్జీ టిప్పర్, తక్కువ మొత్తం యాజమాన్య వ్యయంతో అధిక లాభదాయకతను అందిస్తుంది. టాటా మోటార్స్ అగ్రిగేట్స్, ఇంజిన్లు, యాక్సిల్స్ మరియు జెన్‌సెట్‌ల సమగ్ర పరిధిని కూడా ప్రదర్శించింది. 15 కెవిఎ, 35 కెవిఎ మరియు 125 కెవిఎ జెన్‌సెట్‌లు,సిఇవి బిఎస్ వి ఇండస్ట్రియల్ ఇంజిన్లు, లైవ్ యాక్సిల్స్, ట్రైలర్ యాక్సిల్స్ వంటి భాగాలు విశ్వసనీయ, దీర్ఘకాలిక మరియు అధిక పనితీరు కలిగిన పరిష్కారాలను అందిస్తాయి. ఇవి నిర్మాణ మరియు మౌలిక సదుపాయాల కార్యకలాపాల్లో అత్యధిక సామర్థ్యం, స్థిరత్వం, మరియు లాభదాయకతను పెంచుతాయి.

సంపూర్ణ సేవ 2.0 చొరవ కింద, టాటా మోటార్స్ కస్టమర్లకు జీవితచక్ర నిర్వహణ, స్మార్ట్ ఫ్లీట్ మేనేజ్‌మెంట్, 24/7 సహాయం, తక్కువ మొత్తం వ్యయంతో అధిక అప్‌టైమ్ ను అందిస్తుంది. ఫ్లీట్ ఎడ్జ్ డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా వాహనాల నిర్వహణ మరింత సులభం, సమర్థవంతం అవుతుంది. ఎక్స్‌కాన్ 2025లో టాటా మోటార్స్ ప్రదర్శించిన పరిష్కారాలు, సుస్థిరత, నమ్మకంగా ఉన్నత సామర్థ్యం, మరియు భవిష్యత్తుకి సిద్ధమైన పరిష్కారాల ద్వారా భారతీయ నిర్మాణ రంగంలో కీలక పాత్రను నిర్ధారిస్తున్నాయి.

## తెలంగాణా భవిష్యత్తు కోసం యువత, స్త్రీల, సుస్థిరత ప్రాధాన్యత



తెలంగాణా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో, శ్రీ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ రాష్ట్రం ఒక కీలక మలుపులో ఉందని చెప్పారు. తెలంగాణా తన భవిష్యత్తు కోసం సాహసోపేతమైన, ప్రజలకెందుకున్న దృక్పథాన్ని ప్రవేశపెట్టింది. ఈ విజన్ సాధారణ అభిప్రాయాలతో కాకుండా, విస్తృత సలహాల ద్వారా సృష్టించబడింది, రాష్ట్ర ప్రజల అవసరాలు, ఆశలు, కలల ప్రతిబింబంగా ఉంటుంది.

ఈ విజన్ యొక్క ముఖ్య అంశాలు యువత కేంద్రబిందువుగా ఉండటం, స్త్రీలు ఆర్థిక నాయకత్వంలో ఉండటం, మరియు సుస్థిరతను తప్పనిసరి మూలస్తంభంగా నిర్ధారించడం. మహీంద్రా గ్రూప్ తెలంగాణా విజయ ప్రయాణంలో భాగస్వామ్యంగా ఉంది. జహీరాబాద్‌లో మహిళల ఆధ్వర్యంలోని బ్యాటరీ తయారీ కేంద్రం ద్వారా వారు రాష్ట్ర భవిష్యత్తుపై విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆనంద్ మహీంద్రా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో ఛైర్మన్‌గా ఉన్నారు. డిజిటల్ టున్నామీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో, మానవ స్పర్శ మరియు వాస్తవ నైపుణ్యాలు మరింత విలువైనవిగా మారుతాయని ఆయన భావిస్తున్నారు. చేతి నైపుణ్యం, శిల్పి దృష్టి, సహానుభూతి, సాంకేతిక సమస్య పరిష్కార సామర్థ్యం వంటి నైపుణ్యాలు ఏఐ కంటే ముఖ్యమని గుర్తుచేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బ్లూ కలర్ న్యూ గోల్డ్ కలర్ అనే మాంత్రిక ప్రకటనతో ఒక స్థిరమైన నైపుణ్యవంత వర్క్‌ఫోర్స్ ను తయారు చేయడానికి కృషి చేస్తుంది. మహింద్రా గ్రూప్ తెలంగాణా ప్రజలతో నిలిచి, వారి ఆశలను సుసంపన్నతలోకి మార్చే విధంగా మద్దతు ఇచ్చేలా హామీ ఇచ్చింది. మహింద్రా మాట్లాడుతూ, తెలంగాణా విజన్ మాత్రమే రాష్ట్రాన్ని మార్చడం కాదు, అది దేశంలోని యువతకు కూడా ఒక ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి, మహిళల ఆర్థిక సత్తా పెంపు, మరియు సుస్థిరమైన వృద్ధికి సంబంధించిన పథకాలు, రాష్ట్రంలో ఉద్యోగావకాశాలను సృష్టిస్తాయి. టెక్నాలజీ ఆధారిత ప్రపంచంలో, ఇలాంటి మానవ కేంద్రిత నైపుణ్యాల ప్రాధాన్యం మరింత పెరుగుతుందని ఆయన విశ్లేషించారు. ఈ దృక్పథం రాష్ట్రంలో సమగ్ర వృద్ధి, సామాజిక న్యాయం మరియు ఆర్థిక స్వావలంబనను ప్రేరేపిస్తుందని ఆయన తెలిపారు.

## వింగ్లిట్స్ విస్తరణకు వోల3డి ఇండియా నూతన సేల్స్ నేత నియామకం



వోల3డి ఇండియా తన ఫ్లాగ్‌షిప్ టాయ్ బ్రాండ్ వింగ్లిట్స్ ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు, 25 ఏళ్ల అనుభవం కలిగిన సేల్స్ నిపుణుడు సంజయ్ గొండానేని నేషనల్ సేల్స్ లీడర్‌గా నియమించింది. హాస్‌బ్రో, క్రయోలా, ఫన్స్‌కూల్, రిలయన్స్ వంటి బ్రాండ్లలో వృద్ధిని నడిపిన ఆయన నైపుణ్యంతో వోల3డి భారతీయ టాయ్ మార్కెట్లో ప్రాబల్యం పెంచడం, పంపిణీ నెట్వర్క్‌లను బలోపేతం చేయడం, రిటైల్ మరియు ఈ-కామర్స్ విస్తరణను వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం నుండి ప్రపంచస్థాయి గృహోపయోగ టాయ్ బ్రాండ్‌ను తీర్చిదిద్దాలనే దిశగా ఈ నియామకం కంపెనీ వ్యూహాత్మక కట్టుబాటును మరింత బలపరుస్తోంది.

## సామ్‌సంగ్-ఇన్‌స్టామార్ట్ భాగస్వామ్యం గెలాక్సీ పరికరాల వేగ డెలివరీ




సామ్‌సంగ్ భారత నగరాల్లో గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లు, వేర్‌బుల్స్ మరియు యాక్సెసరీస్‌ను ఇన్‌స్టామార్ట్ ద్వారా కేవలం పదినిమిషాల్లో డెలివరీ చేసే కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ కలిసి పని వినియోగదారులకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన యాక్సెస్‌ను అందించడమే కాకుండా సామ్‌సంగ్ యొక్క ఓమ్నిచానల్ వ్యూహాన్ని బలపరుస్తుంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా అత్యుత్తమ టెక్నాలజీని తక్షణంగా అందుబాటులోకి తెచ్చే ఈ నిర్ణయం, రెండు బ్రాండ్లు వినియోగదారుల అవసరాలను కేంద్రంగా పెట్టుకుని పనిచేస్తున్నాయని సూచిస్తుంది.

## సెబీకేర్ రేటింగ్స్ నడిగిన పార్శ్వ ప్రారంభం



సెబీకేర్ రేటింగ్స్ మరియు ఎన్ఎస్ఇ కలిసి రూపొందించిన పార్శ్వ పైలట్ ప్రారంభం జరిగింది. ఈ ఫ్రేమ్‌వర్క్ పెట్టుబడి సలహాదారులు, రీసెర్చ్ అనలిస్టులు మరియు ట్రేడింగ్ సభ్యుల ప్రతిఫలాలను స్వతంత్రంగా ధృవీకరించడం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. పార్శ్వ ద్వారా 50కంటే ఎక్కువ రిస్క్-రిటర్న్ మ్యాట్రిక్స్‌లు స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు క్లియరింగ్ కార్పొరేషన్స్ నుంచి సేకరించిన డేటా ఆధారంగా తయారవుతాయి, ఇవి పెట్టుబడిదారులకు క్యూఆర్ కోడ్ లేదా లింక్ ద్వారా అందుబాటులో ఉంటాయి. ఈ ఉద్యోగము పర్ఫార్మెన్స్ లోపాలను నిరోధించి, మార్కెట్ లో పారదర్శకత, నాణ్యత మరియు విశ్వాసాన్ని పెంచుతుంది.

## ఈటీవీ విన్ డాల్బీ విజన్, అట్మాస్ అందిస్తుంది




తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్, డాల్బీ విజన్ మరియు డాల్బీ అట్మాస్ అనుభవాలను అన్ని స్క్రీన్‌లపై అందుబాటులోకి తీసుకొచ్చింది. లిటిల్ హార్ట్స్, కానిస్టేబుల్ కనకం, రాజు వెడ్స్ రాంబాయి, "క" వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలు ఇప్పుడు థియేట్రిక్ క్వాలిటీ వీడియో మరియు సౌండ్‌తో ప్రేక్షకులకు లభిస్తాయి. ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రైబర్‌లు ఈ ప్రత్యేక ఆడియో-విజువల్ అనుభవాన్ని ఆస్వాదించవచ్చు. 15 ఒరిజినల్ సినిమాలు, సిరీస్‌లు, 500+ క్లాసిక్ తెలుగు సినిమాలతో ఈటీవీ విన్, స్థానిక మరియు అంతర్జాతీయంగా తెలుగు కంటెంట్‌కి కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తోంది.

## మిల్లీ బాబీ బ్రౌన్ యాస్ ఐలాండ్ లో చిత్రీకరణ అనుభవం



స్ట్రేంజర్ థింగ్స్ సిరీస్ ఫైనల్ సీజన్ తరువాత, మిల్లీ బాబీ బ్రౌన్ విశ్రాంతి కోసం యాస్ ఐలాండ్, అబూ ధాబిని ఎంచుకున్నారు. వీడియోలో ఆమె పూల్ ఇన్ఫ్లేటబుల్ పై కదులుతూ "ఒకసారి మళ్లీ అప్‌సైడ్ డౌన్" అని హాస్యంగా చెప్పారు. అక్కడ 80ల సైకిల్ ఈస్టర్ ఎగ్ కూడా కనిపిస్తుంది, ఫ్యాన్స్ గుర్తించే విధంగా. విశ్రాంతి ప్రారంభం సులభంగా సాగుతుంటే, మిల్లీ అడ్రినలిన్-భరితమైన రోమాంచక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఫెరారీ వరల్డ్, యాస్ మారినా సర్క్యూట్, అబూ ధాబీ యాస్ ఐలాండ్, యాస్ బీచ్ వంటి ప్రసిద్ధ ఆకర్షణలలో ఆమె అనుభవాలు చూపబడ్డాయి. అయితే, ఆకస్మికంగా వాకీ-టాకీ ద్వారా "కోడ్ రెడ్" హెచ్చరిక వచ్చి, కథలో కొత్త మిస్టరీకి సూచన ఇచ్చింది. మిల్లీ బాబీ బ్రౌన్ చెప్పారు, "యాస్ ఐలాండ్ లో చిత్రీకరణ చాలా అద్భుతమైన అనుభవం. థీమ్ పార్క్ నుండి ప్రత్యేక ఆకర్షణల వరకు చూడటానికి, చేయటానికి ఎంతో ఉంది. ఇక్కడ సర్‌యాంజర్ థింగ్స్ ను జీవంతంగా చూపించడానికి అద్భుతమైన సెటింగ్ ఉంది. అబూ ధాబీ మరియు ప్రాంతీయ ఫ్యాన్స్ ఉత్సాహం మరియు హాకిన్స్ మిస్టరీని ఆనందిస్తారు. ఇక్కడ ఉండటం, అన్ని సరదాలను భాగస్వామ్యం చేసుకోవడం చాలా ప్రత్యేకం."

## వివో ఎక్స్300 సిరీస్ మరియు నేషనల్ జియోగ్రఫీ భాగస్వామ్యం




వివో ఎక్స్300 సిరీస్ మరియు నేషనల్ జియోగ్రఫీ క్రియేటివ్ వర్క్స్ కొత్త "గో ఇంటు ది వైల్డ్" కార్యక్రమంలో భాగస్వామ్యం ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భారత్‌లోని అడవి, కొండ, మరువైపు మరియు తీర ప్రాంతాల అప్రాసిద్ధ ప్రకృతి సుందరాలను ఫోటోగ్రఫీ మరియు కథనం ద్వారా చూపిస్తున్నారు. ఎక్స్300 సిరీస్ యొక్క ప్రొఫెషనల్-గ్రేడ్ జీస్ కెమెరాలు,ఏఐ సామర్థ్యాలు మరియు ఆరిజిన్‌ఓఎస్ 6 ఉపయోగించి సృష్టికర్తలు అత్యంత స్పష్టమైన చిత్రాలు మరియు సినిమాటిక్ వీడియోలను పొందుతున్నారు. ఎక్స్300 మరియు ఎక్స్ 300 ప్రో మోడల్స్ 200ఎంపీ జీస్ కెమెరాలతో, ప్రత్యేక ఫీచర్లతో, పశువుల చిత్రాలు, విస్తృత ల్యాండ్స్కేప్‌లు మరియు పోర్ట్రెయిట్ ఫోటోలు అధిక నాణ్యతతో పొందగలవు. ఎక్స్ 300 ప్రో ప్రత్యేకంగా 8.5ఎక్స్ ఆప్టికల్ జూమ్, టెలిఫోటో బర్డ్ షూట్స్ ఫీచర్ వంటి అత్యాధునిక ఫోటోగ్రఫీ సామర్థ్యాలను అందిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఫోటోగ్రాఫర్లు మరియు క్రియేటర్స్ ప్రకృతిని అసలు పరిస్థితుల్లో, పూర్తి స్పష్టతతో రికార్డ్ చేస్తున్నారు. నేషనల్ జియోగ్రఫీ మరియు వివో కాంక్ష "ఫోటోగ్రఫీ ద్వారా కథ చెప్పడం"లో ఉంది. ఈ ప్రచారం ద్వారా షార్ట్ ఫిల్మ్‌లు, సోషల్ మీడియా కంటెంట్, ఓమ్ డిస్ప్లేలు మరియు ప్రత్యేక విజువల్ షోకేస్‌లు రూపొందించబడతాయి. వీటివల్ల ప్రేక్షకులను సాధారణ పరిధిని దాటించి, ప్రకృతిని సరికొత్త దృష్టితో అన్వేషించడానికి ప్రేరేపిస్తారు.

## హైదరాబాద్‌లో జెఎల్ఎల్ 1,600 ఉద్యోగ అవకాశాలు

జెఎల్ఎల్ బిజినెస్ సర్వీసెస్ హైదరాబాద్‌లో 1,20,000 చదరపు అడుగుల కొత్త ఆఫీస్ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ఈ కేంద్రం 1,600 మందికి పైగా నైపుణ్యమైన ఉద్యోగాలను సృష్టించనుంది. ప్రెస్టేజ్ స్కై టెక్ బిల్డింగ్‌లో స్థాపించబోయే ఈ రెండు అంతస్తుల ఆఫీస్, జెఎల్ఎల్ గ్లోబల్ కాపెబిలిటీ సెంటర్ భారతదేశంలోని రెండవ ముఖ్య కేంద్రంగా ఉండనుంది. ఈ కేంద్రం అంతర్జాతీయ స్థాయిలో రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్, ఆపరేషన్లు, ఆర్థిక, హెచ్‌ఆర్, ప్రాజెక్ట్ & డెవలప్మెంట్ సేవలలో వ్యూహాత్మక సహకారం అందిస్తుంది. హైదరాబాద్‌లో స్థాపించబోయే ఈ కేంద్రం జెఎల్ఎల్ యొక్క గ్లోబల్ ఆపరేషన్లను మద్దతు ఇచ్చే అత్యాధునిక డిజిటల్ సొల్యూషన్స్, డేటా అనలిటిక్స్, ఆర్థిక మోడలింగ్ మరియు వ్యూహాత్మక సలహా సేవలను అందిస్తుంది. భారతీయ నైపుణ్య శక్తిని ఉపయోగించి అంతర్జాతీయ మార్కెట్లలో రియల్ ఎస్టేట్ నిర్ణయాలను ప్రభావితం చేసే విధంగా నిపుణులు పనిచేయగలుగుతారు. జెఎల్ఎల్ ఈ విస్తరణ ద్వారా భారత్‌ను ఒక ప్రధాన గ్లోబల్ ఇన్నోవేషన్ భాగస్వామిగా మన్నిస్తుంది. ఈ కేంద్రం ఆధునిక వర్క్‌ప్లేస్ డిజైన్, కలబరేటివ్ స్థలాలు, హైబ్రిడ్ వర్క్‌కు అనుకూలమైన సౌకర్యాలు, లీడ్ సర్టిఫైడ్ సుసంవిధానాలు, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే సౌకర్యాలు, మరియు వ్యక్తిగత మరియు బృంద కృషికి అనువైన వేదికలతో రూపొందించబడింది. హైదరాబాద్‌లోని ఆర్థిక జిల్లాలో స్థాపన, అత్యాధునిక మౌలిక సౌకర్యాలు, నైపుణ్యవంతులైన వర్క్‌ఫోర్స్, వ్యాపార అనుకూల విధానాలు, మరియు అంతర్జాతీయ సంస్థల సమీపంలో ఉండటం జెఎల్ఎల్ వ్యూహాత్మక విస్తరణకు ప్రధానంగా సహకరిస్తాయి.




# ప్రధానితో సత్య నాదెళ్ల భేటీ



● భారత్‌లో మైక్రోసాఫ్ట్ రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ● కృత్రిమ మేథస్సు రంగంలో భారత్ నడక వేగవంతం ●దేశవ్యాప్తంగా నూతన డాటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతుల విస్తరణ, ● ఏఐ ప్రథమ తరానికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణం,

న్యూఢిల్లీః సత్య నాదెళ్ల ఈ భేటీలో భారత్లో 17.5 బిలియన్ అమెరికన్ డాలర్లు, అంటే సుమారు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఆసియా ఖండంలో మైక్రోసాఫ్ట్ పెట్టబోయే పెట్టుబడులలో ఇది ఇప్పటివరకు నమోదైన అత్యంత పెద్ద పెట్టుబడి కావడం విశేషం. భారత ప్రభుత్వం ప్రాధా న్యతనిస్తున్న ఏఐ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పెట్టుబడి నేరుగా సంబంధించినదని నాదెళ్ల తెలిపారు. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోందని, ఇక్కడి యువతలో అపారమైన ప్రతిభ ఉందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. కృత్రిమ మేథస్సు రంగంలో భారత్ నడక వేగవంతం అవుతోందని, ఈ దిశలో మైక్రోసాఫ్ట్ కూడా కీలకంగా పనిచేస్తుందని ఆయన చెప్పారు. భారతదేశం ఏఐ రంగంలో చేస్తున్న ప్రయాణం అభినందనీయం. దేశ ఆశయాలకు మద్దతుగా మైక్రోసాఫ్ట్ 17.5 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడుతోంది. ఏఐ ప్రథమ తరానికి అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యాల పెంపు కోసం ఈ పెట్టుబడి వినియోగించబడుతుంది అని సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ పెట్టుబడితో దేశవ్యాప్తంగా నూతన డాటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతుల విస్తరణ, ఏఐ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు, స్టార్టప్లకు మద్దతు, ఇన్నోవేషన్ హబ్బులు వంటి పలు కార్యక్రమాలు ముందుకు సాగనున్నాయి. సత్య నాదెళ్లతో జరిగిన భేటీ ఎంతో ఫలప్రదమైందని, భారత యువతకు మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అవకాశాలు అభినందనీయం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారతదేశం %ూ×% రంగంలో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందని, రాబోయే సంవత్సరాల్లో ఇది భారత్కు భారీ అవకాశాల ద్వారాలు తీసుకువస్తుందని మోదీ అన్నారు. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుంది" అని మోదీ ఎక్స్లో వ్యాఖ్యానించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచంలో ముందంజలో నిలవాలన్న భారత్ సంకల్పానికి.. మైక్రోసాఫ్ట్ ఇప్పటివరకు ఆసియాలో అతిపెద్ద పెట్టుబడిని భారతదేశంలో చేయబోతోందని చూడటం సంతోషాన్నిస్తుందని తెలిపారు. "భారతీయ యువత నూతన ఏఐ ఆవిష్కరణలతో ప్రపంచాన్ని మెప్పిస్తారని నమ్ముతున్నాను. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుంది" అని మోదీ ఎక్స్లో వ్యాఖ్యానించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచంలో ముందంజలో నిలవాలన్న భారత్ సంకల్పానికి.. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి మరింత బలం చేకూరుస్తుందని చెప్పాలి. విద్య, వైద్యం, వ్యవసాయం, రవాణా, తయారీ రంగాల్లోనూ ఏఐ ఆధారిత పెద్ద మార్పులు చోటు చేసుకోనున్నాయి. దేశ భారత ఆర్థిక వ్యవస్థకు ఒక శు భ సూచికంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

# బహుళ-వార్షిక ప్రపంచ స్థాయి భాగస్వామ్యం



● ఐఫాతో తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన ● తెలంగాణ ప్రభుత్వంతో చారిత్రాత్మక బహుళ-వార్షిక భాగస్వామ్యాన్ని ప్రకటించిన ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ వీకెండ్ అవార్డ్స్ ● తెలంగాణ మరియు ఐఫాల విప్లవాత్మక సాంస్కృతిక మరియు సృజనాత్మక ఆర్థిక కూటమి ఆవిష్కరణ ● 'తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడం' మరియు 'ప్రపంచాన్ని తెలంగాణకు రప్పించడం' అనే చారిత్రాత్మక ద్వంద్వ ప్రపంచ వ్యూహం ● తెలంగాణ: ఐఫా వీకెండ్ అవార్డ్స్, 2026లో అధికారిక భాగస్వామ్య రాష్ట్రం-హైదరాబాద్‌లో ఐఫా ఉత్సవం (2026-2028) ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ

హైదరాబాద్, డిసెంబర్ 2025: భారతదేశ సాంస్కృతిక దౌత్యం మరియు సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ఒక చారిత్రాత్మక ముందడుగుగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ వీకెండ్ ? అవార్డ్స్ మరియు ఐఫా ఉత్సవం తో ఒక కీలక బహుళ-వార్షిక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ప్రథమ ప్రయత్నం భారతీయ సినిమాను ప్రపంచ వేదికపై ఏకం చేయడమే కాకుండా, తెలంగాణను భారతదేశపు సాంస్కృతిక మరియు సృజనాత్మక రాజధానిగా నిలబెడుతుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో కుదిరిన ఈ ఒప్పందం, శక్తివంతమైన ద్వంద్వ ప్రపంచ వ్యూహాన్ని పరిచయం చేస్తుంది: 'ఐఫా 26వ ఎడిషన్ 2026లో తెలంగాణను ప్రపంచానికి చాటిచెప్పడం' మరియు 'ఐఫా ఉత్సవం, హైదరాబాద్ 2026-2028 ద్వారా ప్రపంచాన్ని తెలంగాణకు రప్పించడం'. 'ఐఫా 2026లో తెలంగాణను ప్రపంచానికి చాటిచెప్పడం': ఐఫా 2026లో తెలంగాణ 'అధికారిక భాగస్వామ్య రాష్ట్రం'గా వ్యవహరిస్తుంది. ఇది 120కి పైగా దేశాల్లో ఐఫా ప్రసారాల ద్వారా మరియు 2.5 బిలియన్ల ప్రపంచ వీక్షకులకు తెలంగాణ గురించి తెలియజేసే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ కీలక భాగస్వామ్యం తెలంగాణ ప్రపంచ స్థాయి గుర్తింపును గణనీయంగా బలపరచడమే కాకుండా, పర్యాటకాన్ని పెంచడం మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసులతో సంబంధాలను మరింతగా పెంచుతుంది. 'ఐఫా ఉత్సవం హైదరాబాద్ 2026 నుండి 2028 వరకు ప్రపంచాన్ని తెలంగాణకు రప్పించడం': తెలుగు, తమిళ, కన్నడ మరియు మలయాళ సినిమా వేడుకలకు హైదరాబాద్ వరుసగా మూడు సంవత్సరాల పాటు ఆతిథ్యం ఇవ్వనుంది. ఐఫా ఉత్సవం ఏటా వేలాది మంది సందర్శకులను ఆకర్షిస్తుందని, తెలంగాణను దక్షిణ భారతదేశ సాంస్కృతిక రాజధానిగా, సినిమా ఆధారిత పర్యాటకానికి కేంద్రంగా మరియు ప్రపంచ సృజనాత్మక పరిశ్రమలకు అధిక-విలువైన గమ్యస్థానంగా నిలుపుతుందని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలోని ఆతిథ్య, ఈవెంట్స్, రిటైల్, డిజిటల్ మీడియా మరియు సినిమా నిర్మాణ రంగాలను మరింత ప్రోత్సహిస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మా ఆహ్వానం మేరకు ప్రపంచం మాతో కలిసి పనిచేయడానికి, ఆవిష్కరణలు చేయడానికి మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రాష్ట్రాన్ని నిర్మించడానికి దోహదపడే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 తర్వాత, భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన సాంస్కృతిక సంస్థలలో ఒకటైన ఐఫా తో ఈ విప్లవాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించడం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ భారతదేశపు అతి పిన్న వయసు గల రాష్ట్రం మరియు అసాధారణ అవకాశాలతో నిండిన రాష్ట్రం. ఈ ప్రయాణంలో గ్లోబల్ పార్ట్‌నర్స్ మరియు వాటాదారులు మాతో చేరడం మాకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోంది. ప్రపంచ భాగస్వాములు, చలనచిత్ర నిర్మాతలు, సృష్టికర్తలు మరియు పెట్టుబడిదారులు మా సంస్కృతిని, మా ఆత్మవిశ్వాసాన్ని మరియు మా ఆశయ స్ఫూర్తిని అనుభవించడానికి తెలంగాణ స్వాగతం పలుకుతోంది. ఐఫా 2026 ద్వారా, మేము తెలంగాణ కథను ప్రపంచానికి వినిపిస్తాము, మరియు 2026 నుండి 2028 వరకు హైదరాబాద్‌లో జరిగే ఐఫా ఉత్సవం ద్వారా ప్రపంచాన్ని తిరిగి మా రాష్ట్రానికి రప్పిస్తాము. వరుసగా మూడేళ్లపాటు ఐఫా ఉత్సవం నిర్వహించడం ద్వారా, దక్షిణ భారతదేశ సాంస్కృతిక రాజధానిగా మరియు సినిమా ఆధారిత పర్యాటకం, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ కేంద్రంగా మా స్థానాన్ని సుస్థిరం చేసుకోవడమే మా లక్ష్యం. ఈ భాగస్వామ్యం భారతదేశ సాంస్కృతిక దౌత్యంలో ఒక నిర్ణయాత్మక మైలురాయి. ఇక్కడ సినిమా అనేది తెలంగాణకు మరియు ప్రపంచానికి మధ్య వారధిగా మారుతుంది. అలాగే, సృజనాత్మకత, ఆవిష్కరణలు మరియు సాఫ్ట్-పవర్ లీడర్‌షిప్‌లో హైదరాబాద్ ఒక ప్రపంచ కేంద్రంగా అవతరిస్తుంది. తెలంగాణ రైజింగ్ ఆగిపోని ప్రవాహం. రండి, ఈ ప్రగతిలో మాతో చేరండి." తెలంగాణ మరియు భారతదేశం రెండింటికీ ఇది ఒక నిర్ణయాత్మక క్షణం. ఈ భాగస్వామ్యం ఒక భారతీయ రాష్ట్రం చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక సాంస్కృతిక, సృజనాత్మక మరియు ఆర్థిక సహకారాలలో ఒకటిగా నిలుస్తుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రదర్శించిన విజన్ నుండి ప్రేరణ పొంది, తెలంగాణను 'అన్‌స్టాపబుల్'గా ప్రకటించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని మరియు 2047 నాటికి భారతదేశ జీడీపీలో 10% అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు; ఆ బృహత్తర మిషన్‌లో ఈ కూటమి ఐఫాను ఒక ఉత్ప్రేరకంగా నిలబెడుతుంది. తెలంగాణ సాంస్కృతిక స్వరాన్ని వినిపించడానికి, హైదరాబాద్‌ను భారతదేశపు సృజనాత్మక మరియు ఆవిష్కరణల కేంద్రంగా నిలబెట్టడానికి, మరియు పర్యాటకం, పెట్టుబడి, సృజనాత్మక-ఆర్థిక విస్తరణ లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన ఈ భాగస్వామ్యం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తెలంగాణ కోసం సమ్మిట్ రూపొందించిన రోడ్‌మ్యాప్‌తో ప్రత్యక్షంగా అనుసంధానించబడి ఉంది. దేశంలోనే అత్యంత సినిమా-స్నేహపూర్వక ఇనిషియేటివ్‌గా 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ'ను ప్రోత్సహించడానికి, టాస్క్ తో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడానికి, ఐఫా థింక్ ట్యాంక్ మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఐఫా ద్వారా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను విస్తరించడానికి, అంతర్జాతీయ సాంస్కృతిక దౌత్యాన్ని బలోపేతం చేయడానికి మరియు అంతర్జాతీయ నాయకత్వానికి సిద్ధంగా ఉన్న ఆధునిక, ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ ప్రపంచ స్థాయి గుర్తింపును పెంచడానికి ఐఫా, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, ముఖ్యమంత్రి కార్యాలయ స్పెషల్ ప్రాజెక్ట్స్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ సెల్, అలాగే పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడా శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఐఫాతో ఈ భాగస్వామ్యం తెలంగాణ పర్యాటక విధానం 2025-2030కి పూర్తిగా అనుగుణంగా ఉంది. సంస్కృతి, సృజనాత్మకత మరియు గ్లోబల్ ఎంగేజ్‌మెంట్‌లో మా రాష్ట్రాన్ని భారతదేశపు అత్యంత ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మార్చాలన్నది మా ఆశయం. ఐఫా ద్వారా ఈ విజన్ సాకారం అవుతుంది. మా వారసత్వాన్ని సినిమాటిక్ స్టోరీటెల్లింగ్ మరియు ఆవిష్కరణలతో మిళితం చేసి తెలంగాణను ప్రపంచానికి చూపించడానికి ఇది దోహదపడుతుంది. ఐఫా ఉత్సవానికి వరుసగా మూడు సంవత్సరాలు ఆతిథ్యం ఇవ్వడం హైదరాబాద్‌ను దక్షిణ భారతదేశ సాంస్కృతిక మరియు చలనచిత్ర రాజధానిగా పునర్నిర్వచిస్తుంది. ఇది ముఖ్యమంత్రి 'విజన్ 2034' ప్రకారం మా దీర్ఘకాలిక లక్ష్యాలను బలపరుస్తుంది. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను విస్తరించడం, టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధితో యువతను శక్తివంతం చేయడం, 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ'ను జాతీయ బెంచ్‌మార్క్‌గా అభివృద్ధి చేయడం మరియు అంతర్జాతీయ సాంస్కృతిక దౌత్యాన్ని మరింతగా పెంచడం ఇందులో ఉన్నాయి. సినిమా, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ మరియు సాఫ్ట్ పవర్ అన్నీ కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ తరుణం, తెలంగాణకు మరియు భారతదేశానికి ఒక పరివర్తనాత్మక అవకాశం." గత 25 సంవత్సరాలుగా గ్లోబల్ కల్చరల్ సూపర్ బ్రాండ్‌గా వెలుగొందుతున్న ఐఫా, లండన్, న్యూయార్క్, ఆమ్‌స్టర్‌డామ్, సింగపూర్, అబుదాబి మరియు మాడ్రిడ్ వంటి ప్రపంచ రాజధానులలో ఒక ఐకానిక్ లెగసీని నిర్మించి, భారతదేశపు అత్యంత ప్రభావవంతమైన సాంస్కృతిక ఎగుమతుల్లో ఒకటిగా నిలిచింది. భారీ ప్రపంచవ్యాప్త వీక్షకులు, బహుళ-బిలియన్-రూపాయల మీడియా విలువ, గమ్యస్థానాల బ్రాండింగ్‌పై గణనీయమైన ప్రభావం మరియు సినిమా ద్వారా విశేషమైన సాఫ్ట్-పవర్ ప్రభావంతో, ఐఫా ఒక సాటిలేని అంతర్జాతీయ వేదికగా నిలుస్తోంది. ఐఫాతో జతకట్టడం ద్వారా, తెలంగాణ ఇప్పుడు తమ అంతర్జాతీయ ఉనికిని విస్తరించడానికి సాంస్కృతిక కథనాలను ఉపయోగించుకున్న ప్రపంచ స్థాయి గమ్యస్థానాల ఎలైట్ సర్కిల్‌లో చేరడానికి సిద్ధంగా ఉంది.. ఐఫా కో-ఫౌండర్ ఆండ్రీ టిమ్మిన్స్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి దార్శనిక నాయకత్వంలో, ఈ భాగస్వామ్యం కేవలం ఐఫాకే కాదు, భారతీయ సినిమా ప్రపంచ ప్రస్థానంలోనే ఒక చారిత్రాత్మక మైలురాయి. మేము కలిసి, భారతదేశ సృజనాత్మక పరిశ్రమలను ఏకం చేసే, తెలంగాణ ప్రపంచ గుర్తింపును పెంచే మరియు దేశంలోని సాంస్కృతిక, ఆవిష్కరణల రాజధానిగా రాష్ట్రాన్ని ప్రదర్శించే ఒక వినూత్న వేదికను సృష్టిస్తున్నాము. తెలంగాణ దీర్ఘకాలిక విజన్‌కు సేవ చేయడం, దాని సాంస్కృతిక స్వరాన్ని ప్రపంచానికి వినిపించడం, హైదరాబాద్‌ను గ్లోబల్ క్రియేటివ్ హబ్‌గా నిలబెట్టడం, పర్యాటకం మరియు పెట్టుబడులను బలోపేతం చేయడం, 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' ఇనిషియేటివ్‌ను గెలిపించడం మరియు యువత, సృష్టికర్తల కోసం శాశ్వతమైన లెగసీ ప్రోగ్రామ్‌లను రూపొందించడం మా నిబద్ధత. 2026లో జరగబోయే మా 26వ ఎడిషన్ ఐఫా వీకెండ్ ? అవార్డ్స్‌లో, తెలంగాణ శక్తివంతమైన అంతర్జాతీయ ఉనికిని చాటుకుంటుంది. మరియు 2026 నుండి 2028 వరకు హైదరాబాద్‌లో జరిగే ఐఫా ఉత్సవం ద్వారా, సినిమా అనే సార్వత్రిక భాషను ఉపయోగించి తెలంగాణ చైతన్యం, ప్రతిభ మరియు భవిష్యత్తు ఆశయాలను జరుపుకోవడానికి మేము ప్రపంచాన్ని తెలంగాణకు రప్పిస్తాము. ఇది ముఖ్యమంత్రి 'విజన్ 2034' ప్రకారం మా దీర్ఘకాలిక లక్ష్యాలను బలపరుస్తుంది. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను విస్తరించడం, టాస్క్ ద్వారా ఇది కేవలం ఒక భాగస్వామ్యం మాత్రమే కాదు, తరతరాలకు నిలిచిపోయే వారసత్వాన్ని నిర్మించే ఒక ఉమ్మడి లక్ష్యం."

# సాధారణ స్థితికి ఇండిగో సేవలు



న్యూఢిల్లీ : గత కొన్ని రోజులు తీవ్ర ఆందోళనకు గురిచేసిన ఇండిగో సంక్షోభం క్రమంగా తగ్గుముఖం పట్టింది. వ్యవస్థలో ఏర్పడిన లోపాల కారణంగా అనేక ఫ్లైట్లు రద్దుకావడం, ప్రయాణికులు గంటల తరబడి విమానాశ్రయాల్లో చిక్కుకోవడం, సామానుల నిర్వహణలో ఏర్పడిన గందరగోళం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురైన నేపథ్యంలో, సంస్థ చేపట్టిన పునరుద్ధరణ చర్యలు ఫలితమిస్తున్నాయని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ వెల్లడించారు. డిసెంబర్ 9 నుండి సంస్థ కార్యకలాపాలు తిరిగి స్థిరపడ్డాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వ్యవస్థపై భారీ ఒత్తిడి వచ్చినా, వేగంగా చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం ఇండిగో నెట్వర్క్లోని 138 గమ్యస్థానాలకు మళ్లీ పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వచ్చాయి. టైమ్ మేనేజ్మెంట్లో కీలకమైన ఆన్ టైం పర్ఫార్మెన్స్

## సంక్షోభం నుంచి బయటపడేనా?

కూడా సాధారణ స్థాయికి చేరిందని ఆయన తెలిపారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాల్లో ఒకటైన బ్యాగేజీ సమస్యను సంస్థ ప్రాధాన్యంగా తీసుకుంది. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన వేలాది బ్యాగులు ఇప్పటికే సంబంధిత ప్రయాణికులకు పంపిణీ చేశామని, మిగతా సామానులు కూడా త్వరితగతిన చేరేలా ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని ఎల్బర్స్ వివరించారు.

అలాగే రద్దైన ఫ్లైట్లకు సంబంధించి ఎటువంటి ప్రశ్నలు లేకుండా, తక్షణ రిఫండ్ ఇవ్వడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు లక్షల్లో ప్రయాణికులు పూర్తి రిఫండ్ పొందారని ఆయన ధృవీకరించారు. రద్దు, ఆలస్యాలు వంటి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ఇబ్బందులు పడకుండా వ్యవస్థను మెరుగుపర్చామని తెలిపారు. ఈ సమస్య ఎలా వచ్చిందో, ఎక్కడ లోపాలు జరిగాయో లోతుగా విశ్లేషిస్తున్నట్లు ఎల్బర్స్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు పునరావృతం కాకుండా మరింత బలమైన, రోబస్ట్ వ్యవస్థను తయారు చేయడమే ఇండిగో లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుగుతున్నాయని, మద్దతుతో ముందుకు సాగుతున్నామని సీఈవో వెల్లడించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ప్రయాణికులు తమపై చూపుతున్న నమ్మకాన్ని ఎల్బర్స్ అభినందించారు. మళ్లీ ఇండిగో ఫ్లైట్ల బుకింగ్స్ పెరగడం సంస్థకు కొత్త ఉత్సాహాన్ని కలిగించిందని ఆయన అన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో డీజీసీఏ జోక్యం చేసుకుంది. దేశ విమానయాన రంగం మొత్తం ప్రభావితం కాకుండా ఉండేందుకు సంస్థ సేవలను తాత్కాలికంగా 10 శాతం తగ్గించాలని ఆదేశించింది. రోజుకు సుమారు 2200 దేశీయ, అంతర్జాతీయ సర్వీసులు నడిపే ఇండిగో, డీజీసీఏ ఉత్తర్వుల ప్రకారం ప్రతిరోజూ 220 ఫ్లైట్లు తగ్గించనుంది. సవరించిన షెడ్యూల్ను బుధవారం సాయంత్రం వరకు సమర్పించాలని.. ఇండిగోకు డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికులకు అసౌకర్యం తలెత్తకుండా ఈ మార్పులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు.



# ఓట్ చోరీ అంశంలో నా ప్రెస్ మీట్‌పై చర్చకు రెడీ

● అమిత్ షాకు రాహుల్ సవాల్ ● లోక్ సభలో ఎన్నికల సంస్కరణలపై వాడి వెడిజి చర్చ

న్యూఢిల్లీ : తాను ఓటు చోరీ అంశంపై ఇచ్చిన మూడు ప్రెస్ కాన్ఫరెన్స్లపై అమిత్ షా చర్చించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ఈ రోజు (బుధవారం) లోక్సభలో అమిత్ షా ఇచ్చింది పూర్తిగా రక్షణాత్మక, భయానక ప్రతిస్పందన అని ఆరోపించారు. ఈ మేరకు లోక్సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా చేసిన ప్రసంగంపై రాహుల్ విమర్శలు గుప్పించారు.

"అమిత్ షా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. ఇది పూర్తిగా రక్షణాత్మక ప్రతిస్పందన. పారదర్శక ఓటర్ల జాబితా ఇవ్వాలని నేను కోరాను. ఈవీఎంల ఆర్కిటెక్చర్ను అందరికీ అందించాలని నేను చెప్పాను. హరియాణా, బిహార్లో బీజేపీ నాయకులు ఓటు వేస్తున్నారని వెల్లడించాను. దాని గురించి సమాధానం లేదు. షా ప్రసంగంలో సీజేఐ ప్రస్తావన లేదు. మేము ప్రస్తావించిన ఏ అంశానికి షా సమాధానం ఇవ్వలేదు. ఆయన ఎన్నికల కమిషనర్కు పూర్తి రక్షణను కల్పించారు. అయినా మాకేం భయం లేదు" అని పార్లమెంట్ బయట రాహుల్ విలేకరులతో వ్యాఖ్యానించారు.

అమిత్ షాపై రాహుల్ ఫైర్ : లోక్సభలో అమిత్ షా చేసిన ప్రసంగంపై విపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు కేంద్రం, ఈసీ, అమిత్ షా లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. "నిన్న ఎన్నికల కమిషనర్లకు పూర్తి రక్షణ ఎందుకు ఇచ్చారని నేను కేంద్రాన్ని నిలదీశాను. అమిత్ షా హరియాణా గురించి మాట్లాడారు. ఒక ఉదాహరణను ఉదహరించారు. ఇంకా చాలా ఉదాహరణలు ఉన్నాయి. అక్కడ 19 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. వాస్తవానికి, నా ప్రెస్ కాన్ఫరెన్స్పై చర్చ జరపనివ్వండి. అమిత్ షా జీ, నా మూడు ప్రెస్ కాన్ఫరెన్స్లపై చర్చ జరపమని నేను మిమ్మల్ని సవాలు చేస్తున్నాను" అని రాహుల్ పేర్కొన్నారు.

ధీటుగా బదులిచ్చిన షా : అయితే లోక్సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ ఓట్ చోరీ ఆరోపణలపై అమిత్ ధీటుగా బదులిచ్చారు. రాహుల్ గాంధీ మూడు ప్రెస్ కాన్ఫరెన్స్ లతో సహా వారి అన్ని ఆరోపణలకు తన వద్ద సమాధానాలు ఉన్నాయని షా పేర్కొన్నారు. "ఎస్ఐఆర్ అంటే ఏమిటి? ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసే విధానం. ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే వారిపై మాత్రమే ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది. 2014 తర్వాత బీజేపీ చాలా అరుదుగా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చింది. మీరు గెలిచినప్పుడు ఈసీ గొప్పది. మీరు ఓడిపోయినప్పుడు ఈసీ పనికిరానిది. ప్రజాస్వామ్యంలో ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు" అని అమిత్ షా కౌంటరిచ్చారు. అయితే షా ప్రసంగానికి రాహుల్ అడ్డుతగలడంతో సభలో తీవ్ర వాగ్వాదం జరిగింది.

ఎస్ఐఆర్ అనేది బ్యాక్ డోర్ : అసదుద్దీన్ మరోవైపు, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎస్ఐఆర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ అనేది బ్యాక్ డోర్ ఎన్ఆర్సీ అని అన్నారు. మతం ఆధారంగా ప్రజలను ఎంపిక చేసి ఓటు హక్కును తొలగించడానికే ఎస్ఐఆర్ అని మండిపడ్డారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా ఒవైసీ కేంద్రం, ఈసీపై విమర్శలు గుప్పించారు. ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా చేయాలని కూడా పిలుపునిచ్చారు. "ఎస్ఐఆర్ పార్లమెంటరీ చట్టాన్ని ఉల్లంఘిస్తుందని నేను మొదట్లోనే చెప్పాను. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం. మతం ఆధారంగా ఎంపిక చేసి ఓటు హక్కును తొలగించడం అనేది అధికారాన్ని దుర్వినియోగం చేయడమే. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) సుప్రీంకోర్టు, పార్లమెంటు కంటే ఉత్తమమైనది కాకూడదు. ఎస్ఐఆర్ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం చేస్తున్నది తప్పు. పార్లమెంట్ ఆమోదించిన చట్టం పవిత్రతను ఈసీ దెబ్బతీస్తోంది" పౌరసత్వ సవరణ చట్టం పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించినప్పుడు, ప్రభుత్వం విదేశీయులకు మినహాయింపు ఉత్తర్వు జారీ చేసింది.

ఎందుకంటే ఈ 3.66 లక్షల మందిలో ముస్లిమేతరులు కూడా ఉండవచ్చని ప్రభుత్వం గ్రహించింది. అందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను బ్యాక్ డోర్ ఎస్ఆర్ సీ అని నేను చెబుతున్నాను" అని ఒవైసీ వ్యాఖ్యానించారు.

# కేంద్రం కోసంఈసీ పనిచేయదు

● విపక్షాలు ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నాయి
● ఎస్ఐఆర్‌పై లోక్ సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రసంగం



న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఎస్ఐఆర్పై ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని కేంద్ర హెూంమంత్రి అమిత్షా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కోసం ఎన్నికల సంఘం పనిచేయదని తెలిపారు. ఈసీని కేంద్ర ప్రభుత్వం వాడుకుంటుందనేది అవాస్తవమని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల సిబ్బంది జవాబుదారీదారులని చెప్పారు. "ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ. ఎన్నికల నిర్వహణ బాధ్యత ఎన్నికల సంఘానిది. ఓటర్ల జాబితా సవరణ బాధ్యత ఎన్నికల సంఘానిది. ఎస్ఐఆర్ ఇప్పుడే ఎందుకు చేపడుతున్నారని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో పలుమార్లు ఓటర్ల సవరణ జరిగింది. పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా చాలా కీలకం" అని అమిత్ షా తెలిపారు. ఒకే ఓటరు ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదై ఉండాలా? అంటూ ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండకూడదని తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి అక్రమార్కులను తొలగించాలని అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం ఎస్ఐఆర్ లక్ష్యమని చెప్పారు. ఓటర్ల జాబితాలో చొరబాటుదారులు ఉండకూడదనేది ఎస్ఐఆర్ ఉద్దేశమని స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తును చొరబాటుదారులు నిర్ణయించలేరని చెప్పారు.

# వలసలపై కఠినంగా ట్రంప్ సర్కార్

● ఏకంగా 85,000 వీసాల రద్దు ● డిపార్టమెంట్ ఆఫ్ స్టేట్ ట్వీట్




వాషింగ్టన్ : వలసలు, దేశీయ భద్రతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది కాలంగా వలస నియంత్రణను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 85,000 వీసాలను రద్దు చేసినట్లు అమెరికా స్టేట్ డిపార్ట్మెంట్ ప్రకటించింది. ఈమేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ ఎక్స్లో పోస్ట్ చేసింది. 'జనవరి నుంచి 85,000 వీసాలు రద్దు అయ్యాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెక్రటరీ రూబియో ఒకే లక్ష్యంతో ముందుకు పోతున్నారు. అది ఇప్పట్లో ఆగదు. కొనసాగుతూనే ఉంటుంది' అని స్టేట్ డిపార్ట్మెంట్ పేర్కొంది. ఈ చర్య వలసదారులపై అమెరికా పర్యవేక్షణ ఎంత పెరిగిందో స్పష్టం చేస్తోంది. అలాగే, అమెరికా స్టేట్ డిపార్ట్మెంట్ తన ట్వీట్కు 'మేక్ అమెరికా సేఫ్ ఎగైన్' అనే నినాదంతో కూడిన ట్రంప్ ఫొటోను పోస్ట్ చేసింది. జాతీయ భద్రతా ప్రయత్నాల్లో భాగంగానే కఠినమైన వీసా నిబంధనల అమలు చేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం స్పష్టం చేసింది.

8,000 మంది విద్యార్థుల రద్దు : అమెరికా రద్దు చేసిన వీసాల్లో 8000 వరకు విద్యార్థులకు సంబంధించినవే ఉన్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా, గతేడాది రద్దు చేసిన వీసాలలో సుమారు సగం నేరాలకు సంబంధించినవే ఉన్నట్లు వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, చోరీ, దాడుల వంటి నేరాలకు పాల్పడిన వారు ఉన్నారు. వీసా గడువు ముగియడం, అలాగే ఉగ్రవాదానికి మద్దతు తెలపడం వంటి కారణాలు కూడా గతంలో వీసా రద్దుకు దారితీశాయి. ఇక ఈ ఏడాది విషయానికి వస్తే అక్టోబర్లో కన్సర్వేటివ్ కార్యకర్త డొనాల్డ్ ట్రంప్కు అత్యంత సన్నిహితుడు చార్లీ కిర్క్ హత్యను సెలబ్రేట్ చేసుకున్నారని ఆరోపణలు రావడంతో కొంతమంది విదేశీయుల వీసాలను రద్దు చేశారు. గాజా సంఘటనలపై నిరసనల్లో పాల్గొన్న అంతర్జాతీయ విద్యార్థులు వీసాలు రద్దైన జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది

నిరంతరం నిఘా : వలసదారులపై ట్రంప్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో వలసదారులపై పర్యవేక్షణను మరింత విస్తృతం చేస్తోంది. ఇందుకోసం ఆగస్టులో ఒక ప్రత్యేక ప్రణాళికను ప్రకటించింది. ఈ నేపథ్యంలో వలసదారులపై నిఘా కోసం 'నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ'ను యూఎస్ అమలు చేస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా చెల్లుబాటు అయ్యే స్టేట్ డిపార్ట్మెంట్ అమలు చేస్తోంది. యూఎస్ వీసాలు కలిగి ఉన్న 55 మిలియన్ల కంటే ఎక్కువ మంది విదేశీయులందరినీ వారు అమెరికాలో ఉన్నంత కాలం నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇదిలా ఉండగా, %ఎ-1దీ% వీసాల నిబంధనలను కూడా ట్రంప్ ప్రభుత్వం కఠినతరం చేసింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వీసా దరఖాస్తుల స్క్రీనింగ్ను విస్తరించారు. ముఖ్యంగా ప్రత్యేక నైపుణ్యాలతో అమెరికాకు %ఎ-1దీ% వీసాలపై వచ్చే వారిపై వెట్టింగ్ను మరింత పెంచారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న చర్యలు వలసలపై ఆయన వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. నిన్నటి వరకు ఏళ్ల తరబడి ప్రపంచ ప్రతిభను ఆకర్షించిన అమెరికా ఇప్పుడు భద్రత పేరుతో ఆ ద్వారాలను మూసివేసే ప్రయత్నం చేస్తోంది.

# టికెట్ ధర రూ.40వేలా..?

కేంద్రానికి హైకోర్టు ప్రశ్న



న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభంపై ఢిల్లీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. అసలు ఈ సంక్షోభం ఎందుకు తలెత్తిందని కేంద్రాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇలాంటి సమయంలో విమాన టికెట్ ధరలు అమాంతం ఎందుకు పెరిగాయని అడిగింది. "ఒకవైపు సంక్షోభం కొనసాగుతుంటే.. దాని నుంచి ప్రయోజనం పొందేందుకు ఇతర విమానయాన సంస్థలకు అనుమతి ఎలా లభించింది. టికెట్ ధర రూ. 40వేల వరకు ఎలా వెళ్లింది..? ఇదంతా ఎలా జరిగింది" అని కోర్టు ప్రశ్నించింది ఇండిగో వందల సంఖ్యలో సర్వీసుల్ని రద్దు చేయడంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఆ ఎఫెక్ట్తో ఇతర విమానయాన సంస్థల్లో టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణ రోజులతో పోలిస్తే టికెట్ ధరలు దాదాపు రెండు, మూడు రెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన ముంబయి-ఢిల్లీ మధ్య విమాన సర్వీసుల టికెట్ ధరలు అమాంతం పెరిగాయి. ఒక ఎకానమీ టికెట్కు రూ. 35వేలు వసూలు చేసినట్లు ప్రయాణికులు వెల్లడించారు. సాధారణంగా ఆ మార్గంలో ప్రయాణించేందుకు చివరి నిమిషంలో బుక్ చేసినా.. విమానంలో వెళ్లిరావడానికి రూ. 20వేలు ఖర్చవుతాయని పేర్కొన్నారు. ఈ ధరల పెరుగుదలపై కేంద్రం పరిమితులు విధించింది. అయితే ఈ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైందని హైకోర్టు పేర్కొంది.

ఇండిగో సంక్షోభం.. ఢిల్లీలో రూ. 1,000 కోట్లు నష్టం "ఇండిగో సంక్షోభాన్ని ( పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలను అభినందిస్తున్నాం. అయితే ఇక్కడ మా ప్రశ్న ఏంటంటే.. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. దీనికి ఎవరు కారణం..? ఇక్కడ ప్రయాణికులు చిక్కుకుపోవడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు నష్టం జరిగింది. చిక్కుకుపోయిన ప్రయాణికుల కోసం ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఏంటి..?" అని న్యాయస్థానం ప్రశ్నించింది. దాంతో ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి అడిషనల్ సొలిసిటర్ జనరల్ కోర్టుకు వెల్లడించారు. ఆ సమాధానంతో న్యాయస్థానం సంతృప్తి చెందలేదు. "సంక్షోభం వచ్చాక మీరు ఆ చర్యలు తీసుకున్నారు. మా ప్రశ్న అదికాదు. అసలు ఆ సమస్య ఎందుకు వచ్చింది..? అప్పటివరకు మీరు ఏం చేస్తున్నారు..? అలాగే పైలట్లు ఎందుకు ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తుంది.

# పరకామణి కేసు “చిన్న దొంగతనమా?

● దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమి చేస్తాడో అనేదానికి ఆ కేసే నిదర్శనం ● ఇది హిందూ భావాలను అవమానించేలా జగన్ వ్యాఖ్యలు అభ్యంతరం ● టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమి జరుగుతుందో పరకామణి కేసే నిదర్శనమని టీటీడీ బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాజాగా వైఎస్ఆర్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పరకామణి కేసును “చిన్న దొంగతనం”గా అభివర్ణించిన వ్యాఖ్యలపై నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, “పరకామణి వ్యవహారం భక్తుల విశ్వాసానికి సంబంధించిన అత్యంత పవిత్రమైన విషయం కాగా, దానిపై జగన్ చేసిన వ్యాఖ్యలు హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. టీటీడీలో డబ్బులు లెక్కించేందుకు వెళ్లిన వ్యక్తులు వందల కోట్లు దోచుకున్నప్పుడు, దాన్ని చిన్న దొంగతనం అని చెప్పడం జగన్ హిందూ మతంపై ఉన్న ద్వేషాన్ని బయటపెడుతోంది” అని వ్యాఖ్యానించారు. తాను నమ్మే మతంలో ఇలాంటి సంఘటన జరిగితే జగన్ ఇదే వ్యాఖ్యలు చేసేవారా? అని ప్రశ్నించారు. జగన్ అవినీతి కేసుల్లో 11 సంవత్సరాలుగా విచారణ నుంచి తప్పించుకునే యత్నం చేస్తున్న వ్యక్తి, పరకామణి కేసుపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. “వారిపై వచ్చిన ఆరోపణలను నిజాయితీగా ఎదుర్కోలేకపోవడం వల్లే జగన్ కాలయాపన చేస్తున్నారు. పరకామణి కేసులో జగన్తో పాటు సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరుల పాత్ర కూడా ఉన్నట్లు స్పష్టం అవుతోంది. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి, పరిటాల రవిలకు సంబంధించిన కేసుల్లో సాక్షులను మార్చడం, వ్యవహారాలను మరుగున పడేయడం జరిగింది. తాజాగా ఈ కేసులో ఫిర్యాదు దారుడైన సునీల్ కుమార్ హత్య కావడం కూడా అనుమానాలు రేకెత్తిస్తోంది. ఫిర్యాదుదారుడిని హతమార్చడం, బోర్డు సభ్యులు, బీజేపీ నేతలను బెదిరించడం వంటి పరిస్థితులు బయటపడుతున్నాయి. నిజాలు చెప్పే వారిని వేధించడం, బెదిరించడం వైసీపీకి పరిపాటిగా మారింది” అని ఆరోపించారు. ఇలాంటి నికృష్ట కార్యక్రమాలు చేసే వారు ప్రజాసేవకులుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. హిందూ సంప్రదాయాలపై జగన్కు విశ్వాసం లేదని ఆరోపిస్తూ, సీఎంగా ఉన్న సమయంలో కూడా తిరుమలకు ఉత్సవాలకు ఒంటరిగా వెళ్లడం దానికి ఉదాహరణ అని నెహ్రూ పేర్కొన్నారు. పరకామణి కేసులో జరిగిన రాజీ కూడా పెద్ద కుట్రలో భాగమేనని, దొంగతనంలో పాలుపంచుకున్నవారిని రక్షించేందుకే ఈ నాటకం జరిగిందని విమర్శించారు. రూ.16 వేల జీతం పొందే ఉద్యోగి వందల కోట్లు ఎలా సంపాదించాడన్న దానిపై గత ప్రభుత్వ పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దేవుడికి రూ.14 కోట్లను ఒక్కసారిగా దానం చేయాలని ఒత్తిడి తెచ్చి, విషయాన్ని మసకబార్చేందుకు ప్రయత్నించారని నెహ్రూ ఆరోపించారు. కేసులో నిందితుడు రవి ఇచ్చిన ప్రకటన కూడా అనుమానాస్పదమని, అతనిపై ఒత్తిడి తీసుకువచ్చి మరొకరిని రక్షించేందుకు అలా మాట్లాడించారా అన్న సందేహం కలుగుతోందని నెహ్రూ తెలిపారు. పరకామణి విషయంలో జగన్ తప్పకుండా హిందువులకు క్షమాపణ చెప్పాలని, ఈ కేసులో అసలు నిజాలు వెలుగు చూడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. “దొంగలు దొంగతనం చేసి పంచుకున్న పెద్ద కుట్ర ఇది. వెంకటేశ్వర స్వామి దీనిని చూస్తున్నాడు. ఆలస్యమైనా శిక్ష తప్పదు” అని హెచ్చరించారు.

# రిన్యూవబుల్ హబ్గా వెలిగిపోతున్న రాయలసీమ

● కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు వరద ● దేశ విదేశాల్లో పర్యటించి దిగ్గజ పరిశ్రమలను రప్పించేలా యువనేత కృషి ● 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగావకాశాలు ● జగన్ అసమర్థ పాలన వలన 24కి పెరిగిన నిరుద్యోగిత శాతం ● నేడు పారిశ్రామికాభివృద్ధి 8.2 శాతానికి తగ్గించిన ప్రభుత్వం ● టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారులకు రాష్ట్రంపై నమ్మకం పెరిగిందని, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు అందుతున్నాయని, రాయలసీమ పారిశ్రామికవేత్తలతో బిజీగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పెట్టుబడులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు పెట్టటానికి ముందుకొస్తున్నాయి. దీన్ని బట్టి ఈ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవం గల వ్యక్తి. ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతుడు. చంద్రబాబు, లోకేష్ ల చొరవతో రాష్ట్రం స్వర్గధామంగా మారబోతోంది. వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెట్టుబడులు దోహదపడతాయి. ఈ ఏడాదిన్నర కాలంలో దాదాపు 25 లక్షల కోట్ల రూపాయల కు అంగీకారం కుదుర్చుకోవడం, ఎంఓయూలు చేసుకోవడం జరిగింది. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభించడం జరిగింది. ఈ 25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల వల్ల 26 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని అన్నారు.

**పెట్టుబడులు రాబట్టడంలో యువనేత కీలకపాత్ర**

“ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ప్రజలకు, ముఖ్యంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఒక స్పష్టమైన హామీ ఇచ్చారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పాం. అందులో భాగంగానే యువనాయకుడు నారా లోకేష్ తను ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖను సమర్థవంతంగా నడుపుతున్నారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పుతున్నారు. ఈ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి అనేక దేశాలు తిరుగుతూ ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలను కలుస్తున్నారు. వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే రాష్ట్ర భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతోందో వివరిస్తూ ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు” అని అన్నారు. విశాఖ సమ్మిట్లో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్లు పెట్టుబడులు గ్రౌండ్ అవుతున్నాయి. దేశ విదేశాల్లో పర్యటించి దిగ్గజ పరిశ్రమలను రాబట్టేందుకు యువనేత లోకేష్ కృషి చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని కల్పించి వారిలో భరోసా కల్పించడంలో యువనేత సఫలీకృతులయ్యారు. వాటి ఫలితంగా 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయి. జగన్ అసమర్థ పాలన వలన నిరుద్యోగ శాతం 24కు పెరిగింది. ఇది కేవలం పారిశ్రామికాభివృద్ధి వలనే సాధ్యం అయింది.

**రిన్యూవబుల్ హబ్గా వెలిగిపోతున్న రాయలసీమ**

“ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ రాలేదు. నేడు రెన్యూ, చింతా వంటి పరిశ్రమల రాకతో రెన్యూవబుల్ హబ్గా రాయలసీమ వెలిగిపోతుంది. పెట్టుబడులు రావడం ఇష్టం లేకే వైసీపీ నాయకులు కంపెనీలకు రాయితీలు, భూ కేటాయింపులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో రాజధాని లేదు, ఆదాయం లేదు, 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉండింది. ఎక్కడ నుంచి పరిపాలన చేయాలి? ఎలా చేయాలనే అయోమయంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నీ తానై, రాష్ట్రానికి అసలైన పెట్టుబడి తానే నని నిరూపించుకున్నాడు. మొదట హైదరాబాద్ లో ఆ తరువాత విజయవాడలో పరిపాలన మొదలుపెట్టడం జరిగింది. విజయవాడ నుంచి కార్యకలాపాలు విస్తరింపజేశారు. ఆ ఐదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారు. దాదాపు 5 లక్షల 60 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు” అని తెలిపారు.

**మెరుగుపడిన ఆర్థిక వ్యవస్థ**

“2019లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పారిశ్రామికవేత్తలను బెదిరించి వెళ్లగొట్టారు. 2014-19 మధ్య కాలంలో అత్యంత వెనుకబడిన, అనావృష్టికి ఆలవాలమైన అనంతపురం జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ కార్ల ఉత్పత్తి పరిశ్రమను 12 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి అక్కడ ఏర్పాటు చేయిస్తే.. అనుబంధ సంస్థల్ని తరిమేసిన నీచ చరిత్ర వైసీపీ నాయకులది. ఆ ఐదేళు చంద్రబాబే సీఎంగా కొనసాగివుండివుంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిఉండేది. వైసీపీ నాయకులు ఓట్ల కోసం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక తుస్ మన్నారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే అవకాశమే లేకుండా చేశారు. నిరుద్యోగ శాతం 23 శాతానికి పెరిగింది. జగన్ పాలనలో ఉద్యోగాలు రాక, ఉపాధి అవకాశాలు లేక దాదాపు 4 వేల మంది యువతీ యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు సీఎం అయ్యారు. పెట్టుబడులను ఆకర్షించారు. రాష్ట్రానికి దిగ్గజ సంస్థలను తీసుకొచ్చారు. పారిశ్రామికవేత్తల్లో భరోసాని నింపారు. చంద్రబాబు ప్రభుత్వం 25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆహ్వానించింది. ఐదేళ్ల జగన్ రెడ్డి పరిపాలనలో రాయలసీమలో ఎలాంటి పరిశ్రమలు రాలేదు. సాగునీటి ప్రాజెక్టుల పనులు చతికిలబడిపోయాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. చంద్రబాబు నేడు రాయలసీమను ఉజ్వల భవిష్యత్తు వైపు తీసుకెళ్తున్నారు. కడప, కర్నూలు జిల్లాల్లో ఒకవైపు కొప్పర్తి ఇండస్ట్రియల్ పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు ఓర్వకల్లు పారిశ్రామికవాడ పనులు ప్రారంభమయ్యాయి. 4,900 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెండు పారిశ్రామికవాడల్లో ఖర్చుచేస్తున్నారు. ఆయా పారిశ్రామికవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. అందుకే పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి, పెట్టుబడులు పెట్టటానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. జగన్ అండ్ కో అరాచక పాలనకు, విధ్వంస విధానాలకు ప్రజలు విసిగిపోయారు. చంద్రబాబు పాలనా సామర్థ్యానికి, పవన్ కళ్యాణ్ గారి నిబద్ధతకు మోడీ గారి ఆశిస్సులకు ప్రజలు ఆకర్షితులయ్యారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. రెండు వాతలు పెట్టినట్లు వైసీపీకి పదకొండు స్థానాలు దక్కాయి. ఇప్పటికైనా వైసీపీ పశ్చాత్తపపడాలి. ప్రాయశ్చితం వైపు అడుగులు వేయాలి. అలా కాకుండా పాత పద్ధతిలోనే విష ప్రచారానికి సత్యదూరమైన ప్రచారానికి పాల్పడుతుంటే జగన్ ను, జగన్ పార్టీని రాష్ట్రంలో అడ్రస్ లేకుండా చేస్తారు. వాస్తవాలను గ్రహించి పెట్టుబడులపై విషం చిమ్మే పద్ధతిని వైసీపీ మార్చుకోవాలి. కుట్రలు మినుకోవాలి. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలు పన్నినా, ఎన్ని రకాలుగా విష ప్రచారాలు సాగించినా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పవన్ కళ్యాణ్ సహకారంతో నరేంద్ర మోదీ ఆశిస్సులతో యువనేత నారా లోకేష్ ప్రయత్నాలన్నీ ఫలిస్తున్నాయి. పెట్టుబడులు అధికంగా వస్తున్నాయి. రాష్ట్రం పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తుంది. దీన్ని ఎవరూ ఆపలేరు” అని ధీమా వ్యక్తం చేశారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఉచిత సివిల్స్ కోచింగ్కు 100 మంది ఎంపిక

● స్క్రీనింగ్ పరీక్షకు హాజరైన 723 మందిలో మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ● 12వ తేదీన గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన ● 14వ తేదీ నుండి హైద్రాబాదుకు చెందిన లా-ఎక్సలెన్సు ఐఎఎస్ ఇన్స్టిట్యూట్ వారిచే కోచింగ్ ప్రారంభం ● బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం ● బీసీ హాస్టళ్ల మరమత్తులు, పునర్నిర్మాణ పనులకు రూ. 141 కోట్లు మంజూరు ● ప్రతి బీసీ హాస్టల్లో ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు ● రాష్ట్ర బీసీ, ఈ.బీ.సీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత సివిల్స్ కోచింగ్ కు 100 మంది ఎంపిక అయినట్లు రాష్ట్ర బీసి, ఇ.బి.సి. సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షకు హాజయ్యేందుకు 864 మంది ధరఖాస్తు చేసుకోగా, 723 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, వారిలో మెరిట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన 100 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ నెల 12 వ తేదీన గొల్లపూడి లోని బీసీ స్టడీ సర్కిల్ లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించడం జరుగుతుందని, 14 వ తేదీ నుండి హైద్రాబాదుకు చెందిన లా-ఎక్సలెన్సు ఐఎఎస్ ఇన్స్టిట్యూట్ వారిచే శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని ఆమె తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. 2025-26 ఏడాదికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఈ నెల 7న రాష్ట్రంలోని ఏడు జిల్లా కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరైన 723 మంది అభ్యర్థులలో మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన వంద మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. అదే విధంగా మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కూడా కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో బీసీల సంక్షేమాన్ని అటకెక్కించారని, వారి ఊసే పట్టించుకోలేదని మంత్రి సవిత ఆరోపించారు. కూటమి అధికారంలోకి రాగానే బీసీ ల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి 83 మందికి సివిల్స్ శిక్షణ ఇచ్చామన్నారు. అలాగే బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా 6500 మందికి మెగా డిఎస్సీ ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ అందించగా 250 మంది బీసీ అభ్యర్థులు టీచర్లుగా ఎంపికయ్యారని వారికి అభినందనలు తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్స్ కు ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ హస్టల్స్, గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. హాస్టళ్ల మరమత్తులకు రూ. 141 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే హస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హస్టల్స్ లో 843 టాయిలెట్లు నిర్మిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనం అందించాన్న లక్ష్యంతో సన్న బియ్యం అందించడంతో పాటు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హస్టల్స్ లో కౌన్సిలింగ్ సెంటర్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఆదరణ 3 పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని, బీసీలకు ఆపన్న హస్తం అందించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి సవిత తెలిపారు. విశాఖ జిల్లాలోని సింహాచలం లో బాలురకు, శ్రీ సత్యసాయి జిల్లా టేకులోడు ఎం.జె.పి. స్కూల్ లలో బాలికలకు ఐఐటి, నీట్ పోటీ పరీక్షలకు ఇంటర్ విద్యార్థులకు శిక్షణ నివ్వనున్నట్లు ఆమె తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ ఎంపికైన అభ్యర్థుల్లో ప్రతిభ చూపి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు : పురుష అభ్యర్థుల్లో డి.శ్రీనాథ్ (బీసీ -డీ, నెల్లూరు ) 94 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. ఎ.వెంకటదుర్గ గణేష్(బీసీ-డి, కృష్ణా) 91 మార్కులతో రెండో ర్యాంకు,90 మార్కులు సాధించిన ఎం.ఏడుకొండలు(బీసీ-డీ, ప్రకాశం), ఎస్.తాతయ్య(బీసీ-ఏ, పశ్చిమ గోదావరి), వై.వేణుగోపాల్(బీసీ-ఏ, కర్నూలు), జి.కోటేశ్వరరావు(బీసీ-ఏ, ప్రకాశం) మూడో ర్యాంకు సాధించారు. మహిళా అభ్యర్థుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన 89 మార్కులతో కేజీ శాంతమ్మ(బీసీ-ఏ) మొదటి ర్యాంకు, 85 మార్కులతో తుర్పుగోదావరికి చెందిన కే.జ్యోతిశ్రీ(బీసీ-) రెండో ర్యాంకు, 84 మార్కులు సాధించిన కీర్తిసాయి(బీసీ-ఏ, సత్యసాయి జిల్లా), అనంతపురం జిల్లాకు చెందిన లలితజ్యోతి(బీసీ-బీ), జి.పూజ(బీసీ-డీ, ప్రకాశం) మూడో ర్యాంకు సాధించారు. రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సంచాలకు చంద్రశేఖర్ రాజు, జాయింట్ డైరెక్టర్ తనూజారాణి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## లోకేష్ అమెరికా పర్యటనతో ఏపీలో వేల కోట్ల పెట్టుబడును రాక

● రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ వెల్లడి ● పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ● పెట్టుబడులు పెట్టే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న లోకేష్ ● భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్కు మహర్దశ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనే దార్శనిక లక్ష్యంతో ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ బుధవారం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి లోకేష్ గారు అవిశ్రాంతంగా కృషి చేశారు. అమెరికాలో జెట్ లాగ్ ను సైతం లెక్కచేయకుండా లోకేష్ ఉదయం నుంచి రాత్రి దాకా దిగ్గజ కంపెనీల సీఈవోలతో బ్యాక్ బ్యాక్ వరుస మీటింగ్లు జరిపి ఆంధ్రప్రదేశ్ కి పెట్టుబడులు రప్పించేందుకు లోకేష్ పడిన శ్రమ అభినందనీయమని మోహన కృష్ణ అన్నారు. అత్యున్నత స్థాయి కలిగిన గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ లాంటి వారిని కలిసి మన రాష్ట్రంలో ఏఐ.డేటా సెంటర్ల గురించి, టెక్నాలజీ విస్తరణ గురించి లోకేష్ చర్చించారు. లోకేష్ చర్చించారని చెప్పారు. దూరదృష్టితో క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు, డీప్ టెక్ వంటి అత్యంత కీలకమైన, భవిష్యత్తును మార్చే రంగాలలో పెట్టుబడులు తీసుకురావడానికి లోకేష్ కష్టపడ్డారన్నారు. . వెంచర్ క్యాపిటల్ వంటి సంస్థలను ఒప్పించి, మన యువతకు రేపటి టెక్నాలజీని అందించడానికి పునాది వేశారు. గూగుల్ ఇంటెమ్ జూమ్,, ఓపెన్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరిపి ఆంధ్రప్రదేశ్ లో కంపెనీలు స్థాపించాలని లోకేష్ కోరారు. లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఆంధ్రప్రదేశ్ లో యువతకి 20 లక్షల ఉద్యోగాలు అందించేలా నిరంతరం కష్టపడుతున్నారని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు. మంత్రి అమెరికా పర్యాటనలో పాల్గొనటం, పర్యటన దిగ్విజయంగా జరగటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# రిజర్వేషన్ల సాధనకై పార్లమెంట్ ముట్టడి

**15న ఢిల్లీ వేదికగా మహాధర్నా...దేశవ్యాప్తంగా ఓబీసీలు పాల్గొనాలని కేశన శంకర్రావు పిలుపు**



తిరుమల : చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టం తేవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్లమెంటు ముట్టడికి సంబంధించి హలోబిసి-చలో ఢిల్లీ” గోడపత్రికను రాష్ట్ర, జిల్లా బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు, చట్టసభల్లో ఓబీసీలకు జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఆమోదించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 15, 16 తేదీలలో ఢిల్లీ వేదికగా జరిగే మహా ధర్నా-పార్లమెంట్లో ముట్టడి పోరాటానికి ఓబిసి సంఘాల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి అసంధర్భమని, దాన్ని అధిగమించేందుకు పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేపట్టాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అగ్రవర్ణ పేదల కంటూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించేందుకు 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ, 48 గంటల్లోనే పార్లమెంటు చట్టం చేసేసిందన్నారు. అలాంటప్పుడు అనేక దశాబ్దాలుగా పోరాడుతున్న ఓబిసి రిజర్వేషన్లను కూడా అవసరం మేరకు రాజ్యాంగ సవరణలు చేసి, జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలన్నారు. అనాదిగా విధాల రంగాలలో వెనుకబడిన ఓబీసీల రిజర్వేషన్ల సాధనకు పోరాట మార్గమే శరణ్యమైందన్నారు.

15న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు-పార్లమెంటు ముట్టడి, 16న ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రాజకీయ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్ చట్టసవరణ చేసి ఓబీసీ మహిళలకు సబ్-కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతోపాటు పార్లమెంటు కలసి వినతి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్కే యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోకయ్య, జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు మధు ఆచారి, ఆర్గనైసింగ్ సెక్రటరీ నాగేంద్ర, రాయలసీమ అధ్యక్షులు వాసు కుమార్ గౌడ్, జిల్లా విద్యార్థి అధ్యక్షులు తిరుమలేష్, మహేష్, శ్రీనివాసులు, కడప అధ్యక్షులు లింగమూర్తి బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోఎన్నో విజయాలు

● రహదారులు నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు
● రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పార్థసారథి



ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో సి,సి,రోడ్లు, యాదవులు కమ్యూనిటీ, హాల్ , గుల్లపూడి గ్రామంలో సి,సి,రోడ్లకు శంకుస్థాపన చేసి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విస్తృతంగా పర్యటించారు. సుమారు.43.లక్షలతో సి, సి రోడ్లు శంకుస్థాపన, యాదవుల కమ్యూనిటీ హాల్ రూ.20 లక్షల తో శంకుస్థాపన, గుల్లపాడు గ్రామములో జలజీవన్ మిషన్ లిరూ.59లక్షలలి సుమారు,,రూ.32లక్షల.సి,సి,రోడ్లు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శ్రీకారం చుట్టారు. గ్రామంలో అనంతరం ప్రజలతో మంత్రి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం లో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం అమలు చేసి, కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15వేల రూపాయలు చొప్పున అందిస్తున్నామని అన్నారు. డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను నియమించామని అన్నారు. అన్నదాత సుఖీభవ రూ.20 వేలు,రైతన్నా మీకోసం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలుకువలు తెలియజేయడం. పింఛన్లు రూ.4 వేలు పెంపు. మహిళలకు ఉచిత బసు.వికలాంగులకు రూ .6 వేలు, బెడ్ రెస్ట్ పేసేంట్లకు రూ.15వేలు, డయాలసిస్ పేసెంట్లకు రూ.10 వేలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. బహుళ జాతి సంస్థల రాకతో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తద్వారా సుమారు. నిరుద్యోగ యువతకు సుమారు.7 లక్షల ఉద్యోగ కల్పన దేశంలోనే నెంబర్ 1 నిలిసిన కూటమి ప్రభుత్వం అన్నారు.3లక్షల ఇళ్ల నిర్మాణం. ఉచిత దీపం పథకం. ఇలా పలు అభివృద్ధి సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రగతి సాదించిదన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రఘు, దేలారం, గణేష్, ప్రసాద్, కూటమి నాయకులు,డివిజనల్ అధికారులు తహశీల్దారు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు.

## క్యాన్సర్తో పోరాడుతున్న బాలుడికి మంత్రి లోకేష్ అండ

**సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12 లక్షల ఆర్థికసాయం అందజేత**

అమరావతి: చదువుకోవాల్సిన వయసులో బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్న 12 ఏళ్ల బాలుడికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. క్యాన్సర్ వైద్య చికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.12 లక్షల ఆర్థికసాయం అందజేశారు. అనంతపురం పట్టణం వేణుగోపాల్ నగర్ కు చెందిన 12 ఏళ్ల కె.చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. దీంతో బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమోథెరపీ కోసం సాయం అందించి బాలుడి ప్రాణం నిలపాలంటూ గత నెల అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి నారా లోకేష్ ను కలిసి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బాలుడి వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12 లక్షల ఎల్ వోసీ అందజేశారు. మంత్రి లోకేష్ సాయం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇప్పటికే 800కు పైగా సేవలు అందుబాటులోకి

● అన్నిసేవలూ ఆన్లైన్, వాట్సాప్లోనే అందించాలన్నది లక్ష్యం
● ధృవపత్రాల పరిశీలనకు ప్రత్యేకంగా డిజీ వెరిఫై
● డేటా లేక్, లెన్స్ ద్వారా శాఖల పనితీరు మరింత సులభతరం
● ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మనమిత్ర వాట్సాప్ గవర్నెన్సును ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా విప్లవాత్మక ఫలితాలు పొందవచ్చని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతుల సమావేశంలో ఆయన డేటా డ్రివన్ గవర్నెన్సైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలనేది ప్రభుత్వ ఆశయమని, ఇప్పటికే ఆ దిశగా చర్యలు తీసకున్నామన్నారు. ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 800కుపైగా సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఇప్పటికీ 380 రకాల సేవలను వివిధ శాఖలు ఆన్లైన్లో అందించకుండా మ్యాన్యువల్గా అందిస్తున్నాయన్నారు. ఈ సేవలన్నీ కూడా వెంటనే ఆన్లైన్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వ శాఖాధిపతులను కోరారు. జనవరి 15వ తేదీ తర్వాత అన్ని సేవలు ఆన్లైన్, వాట్సాప్గవర్నెన్స్ ద్వారా అందించాలనే లక్ష్యానికి అనుగుణంగా ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సేవలు కూడా ఆన్లైన్లోకి వస్తే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దాదాపు 1200 రకాల సేవలు పౌరులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు రానవసరం లేకుండా కేవలం తమ ఇంటి నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందే వీలు కలుగుతుందని చెప్పారు. మనమిత్ర కేవలం పౌరులకే కాకుండా, ప్రభుత్వంలోని ఆయా శాఖలు కూడా తమ పనితీరును మరింత సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పుడు ప్రభుత్వంలో అతి పెద్ద కమ్యూనికేషన్ ప్లాట్ఫాంగా ఏర్పాటు చేశామని, ప్రభుత్వ శాఖలు తాము ప్రజలకు చేరవేయదలచుకున్న సమాచారాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా రియల్ టైమ్లో ఎంతమందికైనా చేరవేయొచ్చని తెలిపారు.

**డిజీ వెరిఫికేషన్ :** ధృవ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియను కూడా ఇప్పుడు టెక్నాలజీ సాయంతో సులభతరం చేశామని చెప్పారు. ఇందుకోసం ఆర్టీజీఎస్ ప్రత్యేకంగా డిజీ వెరిఫై సదుపాయాన్ని అందజేస్తోందన్నారు. ఆయా శాఖలు విద్యార్థులు, ప్రజలు ఎవరైనా వారు సమర్పించే సర్టిఫికెట్లను డిజీ వెరిఫై ద్వారా అవి అసలైనవో, కావో ఇట్టే క్షణాల్లో తెలుసుకోవచ్చన్నారు. ఏపీపీఎస్సీ లాంటి సంస్థలకైతే ఉద్యోగాల నియామక ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించే సర్టిఫికెట్లను ఫిజికల్గా తనిఖీ చేయడానికే చాలా సమయం పడుతోందన్నారు. ఇప్పుడు డిజీ వెరిఫై ద్వారా ఇట్టే క్షణాల్లో సర్టిఫికెట్లు అసలైనవా నకిలీవా అనేది తెలుసుకోవచ్చని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఈ సదుపాయాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు.

**డేటా లేక్తో ఊహించని ఉపయోగాలు :** ఆర్టీజీఎస్ లో డేటా లేక్ ఏర్పాటు పూర్తైందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోని డేటా అంతటినీ ఇందులో అనుసంధానించామన్నారు. దీని ద్వారా ప్రభుత్వ శాఖలకు మనం ఊహించలేనంత ఉపయోగాలు కలుగుతాయన్నారు. ఇప్పటికే కొన్ని శాఖలు వాటి కార్యకలాపాలు మరింత సులభంగా నిర్వహించడానికి వీలుగా ఈ డేటాను ఉపయోగించి యూస్కేసెస్ రూపొందిస్తున్నామన్నారు. అలాంటి 98 యూస్కేసెస్ గుర్తించామని మూడు, నాలుగు నెలల్లో ఇవి ఆయా శాఖలకు అందుబాటులోకి తెస్తామన్నారు. మిగిలిన శాఖలు కూడా వారి రోజువారీ కార్యకలాపాల్లో ఎలాంటి ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటిని వేగవంతంగా నిర్వహించడానికి వీలుగా ఎలాంటి యూస్ కేసెస్ కావాలని కోరుకుంటున్నారో ఆర్టీజీఎస్కు తెలిపితే తమ శాఖ ఆ యూస్ కేసెస్ అభివృద్ధి చేసి అందించడానికి కృషి చేస్తుందని చెప్పారు. డేటా లెన్స్ కూడా ప్రభుత్వ శాఖలకు ఎంతో ఉపయోగపడే సదుపాయమని చెప్పారు. ఇందులో ఉన్న డేటా ఆధారంగా పలు రకాల విశ్లేషణలతో కూడిన నివేదికలు, పీపీటీలను ఆయా ప్రభుత్వ శాఖాధిపతులు రియల్ టైమ్లో పొందే వీలుంటుందని చెప్పి ప్రయోగాత్మకంగా ఈ సమావేశంలో ప్రదర్శించి చూపారు.

**అందుబాటులోకి ఉపగ్రహ డేటా :** ఆర్టీజీఎస్లోని అవేర్ విభాగాన్ని కూడా ప్రభుత్వ శాఖలు సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల నుంచి ఉపగ్రహ చిత్రాల ద్వారా సమగ్ర డేటాను కూడా పొందుతున్నామన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ శాఖలు వాటి అవసరాలకు తగ్గట్టు ఈ శాటిలైట్ డేటా డేటా అందిస్తుందని, దీని ద్వారా ఆయా ప్రభుత్వ శాఖలు ఎన్నోప్రయోజనాలు పొందవచ్చన్నారు. పట్టణాల్లో అక్రమ కట్టడాలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్ రిపోర్టు, తదితర ఎన్నో రకాల ఉపయోగాలను అవేర్ ద్వారా పొందవచ్చు అని భాస్కర్ కాటంనేని తెలిపారు. అవేర్ లో కూడా ఇప్పటికే 42 యూస్ కేసెస్ సిద్ధం చేశామని, ఇందులో ఎన్ని రకాల యూస్ కేసెస్ అయినా అభివృద్ధి చేయొచ్చు అని తెలిపారు.





## ఇంతింతై వటుడంతైన

# రేవంత్ రెడ్డి

**అభివృద్ధి పథంలో ఆదర్శప్రాయంగా మారిన తెలంగాణ**

**కాంగ్రెస్ సీనియర్లను సైతం మెప్పించేలా సాగుతున్న పాలన**

**బుడ్డోడు.. బుడ్డోడు అంటే గుడ్డలూడదీసి కొడతా అనే డైలాగ్ గుర్తుంది కదా..!. ఇదే డైలాగ్ రియల్ లైఫ్‌లో తెలంగాణ రాజకీయ నేతల నోట ఎన్నిసార్లు వచ్చిందో లెక్కే ఉండదు. రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఒకటా రెండా ఎన్నో పేర్లు.. రవ్వంత రెడ్డి.. రేటెంత రెడ్డి.. హైటెంత రెడ్డి ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు పిలిచారు. ఎక్కడపడితే అక్కడే అరెస్టులు.. ఆఖరికి బెడ్రూమ్ బద్ధలు కొట్టి మరీ పోలీసులు తీసుకెళ్లిన పరిస్థితి. సీన్ కట్ చేస్తే తెలంగాణ కాంగ్రెస్ ఆయన చేతుల్లోకి రావడం.. అహర్నిశలు కష్టపడి అంతా తానై పార్టీని ఒంటి చేత్తో గెలిపించి.. ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు. హస్తం పార్టీ అంటేనే హస్తవ్యస్థం అనే పరిస్థితి నుంచి.. సరైనోడు చేతికి పగ్గాలొస్తే ఇలాగే ఉటుందని ఒకే ఒక్కడు రేవంత్ నిరూపించి చూపించారు.ఈ క్రమంలోనే తెలంగాణ ఎన్నికలలో రెండేళ్ల క్రితం అన్నీ తానై నడిపించి ఎవరెన్ని విమర్శలు చేసినా తలొగ్గక పార్టీని అధికారంలోకి తీసుకువచ్చాడాయన. ఆపై తన కష్టానికి ప్రతిఫలంగా ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి తనదైన మార్కు పాలన సాగిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి తో పాటు జన సంక్షేమం తన లక్ష్యంగా ప్రజాభిమానం పొందుతున్న ఆయన ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబెల్ సమ్మిట్ అందరి ప్రశంసలూ పొందుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ప్రజాపాలన వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో తెలంగాణ రాష్ట్రానికి రూ.5.75 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఉత్తమ పౌర సమాజం ఆశించే ప్రతి నాయకుడు వాటి మూలాలను సరిచూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మెరుగైన సమాజా నికి మూలస్థంభాలు విద్య, వైద్యం, ఆరోగ్యం, పర్యావరణం, ఉపాధి, సంక్షేమం, రవాణా కళలు మహిళా సాధికారత అంశాల పైన ఆధారపడి ఉంటుంది.

### పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాలు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, సీఎం గా రేవంత్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా ప్రజా పాలన పై ప్రజల వద్దకు వెళ్లాలని సీఎం రేవం త్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహించారు.

### తెలంగాణ రైసింగ్ 2047

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు హైదరాబాద్ లో తెలంగాణ రైసింగ్ 2047 పేరుతో భారీగా పెట్టుబడుల జాతర చేపట్టారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరే రీతిగా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశారు. సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్లాన్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవం పేరుతో నిర్వహించిన కార్యక్రమాలు ఫలప్రదం అయింది.

### ప్రజల్లోకి సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాలు

రెండేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ సఫలమ య్యారు. గత దశాబ్ద కాలంగా ఛిద్రమైన జీవనం, ఉపాధి లేకుండా చేసిన ప్రభుత్వాన్ని గద్దె దింపారు. వచ్చిన ఏడాదిలో యాభై ఐదు వేల పైగా ఉద్యోగాలు ఇచ్చారు. రెండు వందల యూనిట్ల లోపు ఉన్న వారికి విద్యుత్ ఉచితం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత రవాణా, రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, సన్నాలకు ఐదు వందలు ఎక్కువ ఇచ్చి రైతు పండుగ జరిపారు. సమగ్ర కుల గణన చేపట్టి దేశంలోనే తెలంగాణ ఆదర్శప్రాయంగా మారింది.

### కసీఆర్ నిర్లక్ష్య పాలన

కేసీఆర్ పాలన అంతా మూఢవిశ్వాసాలు, అస్తవ్యస్త పాలన, విద్య వైద్యం వ్యవసాయం సంక్షేమం మహిళా సాధికారత సామాజిక సమగ్రత పూర్తిగా నిర్లక్ష్యం కాబడింది. వచ్చిన సంవత్సరం పెద్ద ఎత్తున చండీ యాగాలు ఎర్రవల్లి ఫార్మ్ హౌస్ లో నిర్వహించారు, ప్రజల సంక్షేమానికి ఎందుకూ పనికిరాని శత్రు సంహార యాగం క్రతువులు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. తనకున్న మూఢ నమ్మకాలతో సెక్రటేరి యట్ కూలదోసి కొత్త సెక్రటేరియట్ కట్టించారు. తన కుమారుడు తానేమి తక్కువకాదు అని ఇరుకు రోడ్లలో ఫార్ములా కార్ రేస్ నిర్వహించి ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరచారు. కుమార్తె కోట్ల రూపాయల మద్యం కేసులో ఇరుక్కున్నారు. కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. ప్రతిపక్ష నాయకులు, వ్యాపారస్తులు, ఉద్యమకారులు, ప్రజాతంత్ర వాదుల ఫోన్ల ట్యాపింగ్ చేసి నీచ సంస్కృతి తెరతీశారు. మరోవైపు మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి వంటి అనేక అంశాలలో ప్రభుత్వం చేసిన కృషిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఇవి ప్రజలకు తెలిసేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

### ✓ ప్రజా పాలన విజయోత్సవం

ఇకలో భాగంగా ఇంద్రవెల్లి, హుస్నాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని తాము చేసిన అభివృద్ధిని వివరించారు. రెండేళ్లుగా ప్రజలు స్వేచ్ఛ గా ఊపిరి పీల్చుకుంటున్నారని, కేసీఆర్ నియంతపాలన ముగియడం తో అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకున్నా మని వెల్లడించారు. రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు భారీగా పెట్టుబడులు వచ్చాయి. వివిధ కంపెనీల నుంచి రికార్డు స్థాయిలో ఒప్పందాలు కుదిరాయి. రెండ్రోజులకు కలిపి ఏకంగా రూ.5.75 లక్షల కోట్ల వరకు పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. డిసెంబర్ 8, 9 న రెండురోజుల్లో కలిపి ఏకంగా రూ.5.75 లక్షల కోట్ల వరకు పెట్టుబడుల ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మంగళ వారం 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యు మెంట్ను ఆవిష్కరించారు.

సీయం రేవంత్ మాట్లా డుతూ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకామ నీగా ఎదగాలనే టార్గెట్ పెట్టుకున్నామన్నారు. యువత, రైతులు, పేదలు, వ్యాపా రులు అభివృద్ధి చెందేలా 2047 డాక్యుమెంట్ రూపొందిం చామని తెలిపారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన త్వం సాధించేలా ఈ విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు పేర్కొన్నారు.



### 30 ట్రిలియన్‌డాలర్ల ఎకానమీ

30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకెళ్తున్నారని.. కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే తెలంగాణ కూడా లక్ష్యాలు నిర్దేశించుకుందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ముఖ్యమని తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ భావించారని తెలిపారు. అందుకే ఆయన పాలనలో దేశంలో యూనివర్సిటీలు, సాగునీటి ప్రాజెక్టులు ఎక్కువగా నిర్మించారని తెలిపారు. నెహ్రూ చూపిన మార్గం చిరకాలం అనుసరణీయమైనదని అన్నారు. ఫ్యూచర్ సిటీలో భారీగా ఉద్యోగాలు వచ్చేలా మారుస్తామని చెప్పారు. అలాగే నెట్ జీరో కార్బన్ సీటాగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్కు నాలుగో న్యూక్లియస్గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.



### గ్రీన్సిటీగా అభివృద్ధి

13,500 ఎకరాల్లో గ్రీన్సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో లింక్ చేస్తామని.. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబ డులకు అనుగుణంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. జోన్ల వారీగా విభజి స్తామని అన్నారు. అందులో ఏఐ సిటీ, హెల్త్సిటీ, ఎంటర్టైన్మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎకో టూరిజం, ఎడ్యుకేషన్ జోన్ ఉంటాయని చెప్పారు. పెరుగుతున్న కాలుష్యం వలన ఎన్సీఆర్, ఢిల్లీ నుంచి అలాగే బెంగు ళూరు ట్రాఫిక్ సమస్యల వల్ల పరిశ్రమలు హైదరాబాద్ కు చేరువయ్యే అవకాశం ఉందని వక్తలు తెలిపారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి కి మంచి భవిష్యత్తు ఉందని ప్రజా పాలన వేదిక ద్వారా స్పష్టమయింది.

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు,**
**9989988912**





# కీర్తనకు మూడు స్వర్ణాలు



చెన్నై: ఉత్తర చెన్నైలోని పుదువన్నార్పేటైకి చెందిన కీర్తన తన రాష్ట్రాన్ని దేశ క్రీడా పటంలో ఉంచుతోంది. 7వ క్యారమ్ ప్రపంచ కప్లో మూడు విభాగాల్లో బంగారు పతకం సాధించడం ద్వారా ఆమె రికార్డు సృష్టించింది. మహిళల సింగిల్స్, డబుల్స్ మరియు మహిళల జట్టు పోటీలలో ఆమె స్వర్ణం గెలుచుకుంది. అలాగే, ఆమె ప్రపంచ క్యారమ్ ఛాంపియన్స్ టైటిల్ను గెలుచుకుంది.7వ క్యారమ్ ప్రపంచ కప్ డిసెంబర్ 2 నుండి 6 వరకు మాల్దీవుల మాలేలో జరిగింది. 17 దేశాల నుండి 150 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. ఇందులో తమిళనాడు నుండి 5 మంది – కీర్తన, కాషిమా, మిత్రా, ఇలావలాగి మరియు అబ్దుల్ ఆసిక్ – భారత మహిళల జట్టులో చేర్చబడ్డారు."నాలాగే అంచులలో క్యారమ్ ఆడే వారు ప్రపంచ స్థాయిలో విజయం సాధించాలని నేను కోరుకుంటున్నాను" అని ప్రపంచ క్యారమ్ ఛాంపియన్ టైటిల్ గెలుచుకున్న కీర్తన అన్నారు.

ఎల్ కీర్తన ఎవరు?కీర్తన పుదువన్నార్పేట్టైలోని సెరియన్ నగర్కు చెందినది. ఆమె 6 సంవత్సరాల వయస్సు నుండి క్యారమ్ ఆడుతున్నారు. కీర్తన తండ్రి లోగనాథన్, క్యారమ్ ఆటపై ఆసక్తి కలిగి, తన కుమార్తెను ఈ క్రీడకు పరిచయం చేశాడు. 12 సంవత్సరాల వయస్సులో తండ్రిని కోల్పోయిన కీర్తన, కుటుంబ పరిస్థితులు మరియు పేదరికం కారణంగా చదువు కొనసాగించలేకపోయింది, కాబట్టి ఆమె 10వ తరగతి నుండి చదువు మానేసి లాత్ వర్క్షాప్లో చేరింది.లాత్ వర్క్షాప్లో పనిచేయడం నుండి క్యారమ్ ఛాంపియన్గా మారడం వరకు కొంతకాలంగా లాత్ వర్క్షాప్లో పనిచేస్తున్న కీర్తన, అప్పుడప్పుడు చిన్న క్యారమ్ టోర్నమెంట్లలో పాల్గొనే అవకాశాన్ని ఉపయోగించుకుని గెలిచింది, తనకు వచ్చిన ఆదాయంతో తన కుటుంబానికి సహాయం చేసింది. తరువాత, కీర్తన ప్రతిభను గుర్తించిన ఉత్తర చెన్నైకి చెందిన క్యారమ్ కోచ్లు ఆమెకు ఒక క్లబ్లో ఆడే అవకాశం కల్పించారు.తరువాత, వివిధ క్లబ్లతో ఆడిన కీర్తనకు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఆడే అవకాశాలు లభించాయి. నిరంతర విజయాలు మరియు కృషితో, డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 6 వరకు మాల్దీవులలో జరిగిన ప్రపంచ క్యారమ్ ఛాంపియన్షిప్లో కీర్తనకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది. ఆమె మూడు బంగారు పతకాలు మరియు ప్రపంచ క్యారమ్ ఛాంపియన్షిప్ టైటిల్ను గెలుచుకుంది, సాధించడానికి కృషి చేసే అణగారిన ప్రజలకు ఒక ఉదాహరణగా నిలిచింది.పేదరికంలో ఉన్నప్పటికీ కీర్తన సాధించింది కీర్తన విజయం గురించి ఆమె తల్లి ఇంద్రాణి మాట్లాడుతూ, "కీర్తన చిన్నప్పటి నుండి క్యారమ్ టోర్నమెంట్లు ఆడుతూ, గెలుస్తోంది, మరియు దాని ద్వారా ఆమెకు వచ్చే కొద్దిపాటి ఆదాయంతో మేము కుటుంబాన్ని నడుపుతున్నాము. కీర్తన ఆట పట్ల మక్కువను మేము అడ్డుకోకూడదని, కాబట్టి పేదరికం ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో పాల్గొనడానికి ఆమెను అనుమతించాము" అని అన్నారు."ఎప్పుడు కూలిపోతుందో తెలియని ఇంట్లో నివసించే మాకు, కీర్తన ప్రపంచ కప్ టైటిల్ గెలిస్తేనే, ముఖ్యాంశాలు మారుతాయని మేము భావించాము. మా కల ఇప్పుడు నిజమైంది. నా కుమార్తె గెలిచి భారతదేశాన్ని గర్వపడేలా చేసింది. ఈ ప్రాంత ప్రజలు మాత్రమే కాకుండా భారతదేశం కూడా నా కుమార్తె విజయాన్ని జరుపుకోవడం గర్వకారణం."ఇతర క్రీడాకారులకు మద్దతు ప్రపంచ క్యారమ్ ఛాంపియన్షిప్ గెలిచిన కీర్తన మాట్లాడుతూ, "క్యారమ్ వరల్డ్ ఛాంపియన్షిప్ టైటిల్ను గెలుచుకోవడం ద్వారా నా తండ్రి కలను నెరవేర్చుకున్నాను. క్యారమ్ టోర్నమెంట్ ద్వారా నా స్వస్థలానికి, దేశానికి కీర్తి తీసుకురావాలనేది నా చిరకాల కల. ఆ కల ఇప్పుడు నిజమైంది. నాలాంటి క్యారమ్ ఆటగాళ్ళు, వెనుకబడిన వారు కూడా ప్రపంచ స్థాయిలో రాణించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ, "భవిష్యత్తులో, నా తోటి క్యారమ్ ఆటగాళ్ళు ప్రపంచ ఛాంపియన్షిప్ టైటిళ్లు గెలవడానికి నేను మద్దతు ఇస్తాను. తమిళనాడు ప్రభుత్వం ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో క్యారమ్ ఆటకు ప్రాముఖ్యత ఇస్తోంది. తమిళనాడు ప్రభుత్వం తమిళనాడుకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. తమిళనాడు ప్రభుత్వం ఏక్కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, అలాగే నేను గెలిచిన ట్రోఫీలను ఉంచడానికి స్థలం లేని ఇంట్లో నివసిస్తున్న మాకు ప్రభుత్వం తరపున ఒక ఇల్లు కూడా కేటాయించాలి."కోచ్ అభ్యర్థన కీర్తన కోచ్ నిత్యరాజన్ మాట్లాడుతూ, "ఒకప్పుడు లాత్ వర్క్షాప్లో పనిచేసే కీర్తన ఇప్పుడు దేశానికి గర్వకారణం తెచ్చిపెట్టింది. కీర్తన కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఆమె ఆడిన క్లబ్లో క్యారమ్ చదువుతున్న 35 మందికి పైగా కీర్తన శిక్షణ కూడా అందిస్తోంది" అని అన్నారు.తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "ఉత్తర చెన్నైలోనే పెద్ద సంఖ్యలో క్యారమ్ క్రీడాకారులు అభివృద్ధి చెందుతున్నారు. పేదరికం కారణంగా, ఉత్తర చెన్నై ప్రజలు క్రికెట్ మరియు టెన్నిస్ వంటి పెద్ద స్థాయి క్రీడలను ఆడే అవకాశం పొందలేకపోతున్నారు. ఉత్తర చెన్నైలో కష్టపడి పనిచేసే క్రీడాకారులు ఉన్నారు. వారిని పైకి లేపడానికి మాకు ఒక చేయి మాత్రమే అవసరం" అని అన్నారు.

# ప్రగతి పవర్లిఫ్ట్ గర్జన



టాలీవుడ్ నటి ప్రగతి ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సహా 4 మెడల్స్ గెలుచుకుని సత్తా చాటారు. ఈ నేపథ్యంలో, ప్రగతిపై అన్ని వైపుల నుంచి అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ప్రగతి విజయగాథపై జనసేన పార్టీ వీరమహిళ విభాగం కూడా స్పందించింది. కళల నుంచి అంతర్జాతీయ క్రీడల వరకు బహుముఖ రంగాల్లో రాణిస్తున్న ప్రగతి వంటి మహిళలు ఎందరికో ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ వీరమహిళ విభాగం కొనియాడింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది."ప్రగతి లాంటి మహిళలు శక్తి, పట్టుదల, స్ఫూర్తికి సజీవ నిదర్శనాలు. వారు అడ్డంకులను అధిగమిస్తూ, గొప్ప విజయాలు సాధిస్తూ ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది. వారి అంకితభావం, ధైర్యం అసంఖ్యాకమైన ఇతరులను తమ కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తాయని తెలిపింది.అభిరుచి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ప్రగతి నిరూపిస్తున్నారని ప్రశంసించింది. ప్రగతి వంటి మహిళలను గౌరవించడం కేవలం వ్యక్తిగత విజయాలను గుర్తించడం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశంలో మహిళలు ప్రదర్శించే శక్తి, సామర్థ్యం, నాయకత్వ పటిమను గుర్తించడమేనని వీరమహిళ విభాగం స్పష్టం చేసింది.

# ఉరుగ్వేపై 3-1తో గెలుపు





మంగళవారం శాంటియాగోలోని ఎస్టాడియో నేషనల్లోని సెంట్రో డిపోర్టివో డి హాకీ కాస్పెడ్లో జరిగిన హాకీ జూనియర్ ఉమెన్స్ వరల్డ్ కప్ 2025లో జరిగిన 9/12 అర్హత మ్యాచ్లో భారత జూనియర్ ఉమెన్స్ హాకీ జట్టు ఉరుగ్వేను షూటౌట్లో 3-1 తేడాతో ఓడించింది. భారతదేశం తరపున మనీషా (19') గోల్స్ స్కోరర్గా నిలవగా, ఉరుగ్వే తరపున జస్టినా అర్రేగుయ్ (60') గోల్స్ ఈక్వలైజర్ను సాధించింది.మొదటి క్వార్టర్లో భారతదేశం ఆటను స్వాధీనం చేసుకుని, గోల్పై అనేక అవకాశాలను సృష్టించింది. అయితే, 5వ నిమిషంలో మొదటి పెనాల్టీ కార్నర్ను ఉరుగ్వే గెలుచుకుంది, కానీ వారు గోల్పై షాట్ తీసుకోవడానికి వెనుకాడారు మరియు అవకాశాన్ని వృథా చేసుకున్నారు. 18వ నిమిషంలో, భారతదేశం కూడా పెనాల్టీ కార్నర్ను గెలుచుకుంది మరియు ఆసక్తికరమైన వైవిధ్యాన్ని ప్రదర్శించింది, సమీప పోస్ట్కు ఉన్న సాక్షి రాణాకు బంతిని పాస్ చేసింది, కానీ ఆమె షాట్ను ప్రత్యర్థి గోల్ కీపర్ అడ్డుకున్నాడు. కొన్ని క్షణాల తర్వాత, మనీషా (19') దూరం నుండి కొట్టిన శక్తివంతమైన షాట్ ద్వారా భారతదేశం ఆటను ఛేదించింది, ఆమె బంతిని నెట్లోకి లాక్కొని భారతదేశం ఆధిక్యాన్ని సాధించింది. మొదటి అర్ధభాగంలోనే, భారతదేశం పదకొండు సర్కిల్ పెనెట్రేషన్లను కలిగి ఉంది, వారు ఆటపై ఆధిపత్యం చెలాయించారు, అయితే ఉరుగ్వే అత్యంత రక్షణాత్మక హాకీ బ్రాండ్ను ఆడుతోంది.భారతదేశం అధిక లైన్ను ఉంచడంతో మూడవ క్వార్టర్లో ట్రెండ్ అనుసరించింది, ఉరుగ్వేను వారి స్వంత హాఫ్ నుండి ఆడవలసి వచ్చింది, అయితే, అన్ని పొజిషన్ మరియు సర్కిల్ ఎంట్రీలు ఉన్నప్పటికీ, భారతదేశం మరో గోల్ను కనుగొనలేకపోయింది. మూడవ క్వార్టర్ మధ్యలో వారు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్లను గెలుచుకున్నారు, కానీ వారి ప్రయోజనాన్ని పెంచుకోలేకపోయారు. చివరి క్వార్టర్లో ఉరుగ్వే చాలా స్వేచ్ఛగా ఆడుతున్నందున చాలా ఎండ్-టు-ఎండ్ యాక్షన్తో ఆట ప్రారంభమైంది. వారు 49వ నిమిషంలో వారి రెండవ పెనాల్టీ కార్నర్ను కూడా గెలుచుకున్నారు, కానీ భారత గోల్ కీపర్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి అద్భుతమైన సేవ్ చేశాడు. గడియారంలో రెండు నిమిషాలు మిగిలి ఉండగా, ఉరుగ్వే వారి గోల్ కీపర్ను అవుట్ఫీల్డ్ ఆటగాడి కోసం మార్చింది మరియు అది ఖచ్చితంగా ఫలించింది. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మిగిలి ఉండగా, ఉరుగ్వే తమ చివరి ఆటలో పెనాల్టీ స్ట్రోక్ను గెలుచుకుంది. జస్టినా అర్రేగుయ్ (60') ముందుకు వచ్చి ఆ స్ట్రోక్ను గోల్గా మలిచి ఆటను షూటౌట్కు తీసుకెళ్లింది.పూర్ణిమ యాదవ్, ఇషిక మరియు కనికా సివాచ్ తమ ప్రయత్నాల నుండి గోల్స్ చేయడంతో మరియు గోల్ కీపర్ నిధి ఉరుగ్వేను మూడుసార్లు గోల్ చేయకుండా నిరోధించడంతో భారతదేశం షూటౌట్లో 3-1తో విజయం సాధించింది.భారతదేశం తదుపరి డిసెంబర్ 11న 9వ/10వ స్థానం మ్యాచ్లో స్పెయిన్తో తలపడనుంది.

# మూడో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు

ఇంగ్లండ్తో యాషెస్ సిరీస్ మూడో టెస్టుకు క్రికెట్ ఆస్ట్రేలియా తమ జట్టును బుధవారం ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఈ మ్యాచ్తో తిరిగి ఆసీస్ టీమ్తో చేరినట్లు వెల్లడించింది. పదిహేను మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో ఈ ఒక్క మార్పు (కమిన్స్ చేరిక) జరిగినట్లు తెలిపింది.

2-0తో ఆధిక్యంలో ఆసీస్ : కాగా సొంతగడ్డపై ఆస్ట్రేలియా ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ ( 2025-26)లో దుమ్ములేపుతోంది. పెర్త్ వేదికగా తొలి టెస్టులో ఇంగ్లండ్ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించిన కంగారూలు.. రెండో టెస్టులోనూ విజయం సాధించారు. బ్రిస్బేన్ వేదికగా పింక్ బాల్తో (డే- నైట్ మ్యాచ్) జరిగిన ఈ మ్యాచ్లోనూ ఎనిమిది వికెట్ల తేడాతో ఇంగ్లండ్ను చిత్తు చేశారు.

అదరగొట్టారు ఇంగ్లండ్తో తొలి టెస్టులో మొత్తంగా పది వికెట్లతో సత్తా చాటి మిచెల్ స్టార్క్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలవగా.. నాలుగో ఇన్నింగ్స్లో ఫాస్టెస్ట్ సెంచరీ (83 బంతుల్లో 123)తో ఓపెనర్గా వచ్చిన ట్రవిస్ హెడ్ ఇరగదీశాడు. ఇక రెండో టెస్టులోనూ స్టార్క్ మొత్తంగా ఎనిమిది వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

ఆ ఇద్దరూ దూరం : ఇదిలా ఉంటే.. ఆసీస్ పేసర్ జోష్ హాజల్వుడ్ ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ 'యాషెస్' సిరీస్ మొత్తానికి దూరమయ్యారు. కండరాల గాయంతో ఇప్పటికే జరిగిన రెండు టెస్టులకు దూరమైన హాజల్వుడ్ మిగిలిన మూడు మ్యాచ్లకు సైతం అందుబాటులో ఉండబోడని ఆస్ట్రేలియా హెడ్ కోచ్ మెక్డొనాల్డ్ మంగళవారం వెల్లడించాడు.వచ్చే ఏడాది ఆరంభంలో జరగనున్న టీ20 ప్రపంచకప్ వరకు అతడు ఫిట్నెస్ సాధించే అవకాశాలున్నాయని పేర్కొన్నాడు. 'ఈ సిరీస్కు హాజల్వుడ్ దూరమయ్యాడు. ఇక ఇప్పుడు అతడి దృష్టి అంతా టీ20 వరల్డ్కప్ పైనే' అని మెక్డొనాల్డ్ అన్నాడు.

డిసెంబరు 17 నుంచి అడిలైడ్ వేదికగా మరోవైపు.. గాయంతో తొలి రెండు మ్యాచ్లు ఆడని రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్... డిసెంబరు 17 నుంచి అడిలైడ్ వేదికగా జరగనున్న మూడో టెస్టు మ్యాచ్లో బరిలోకి దిగనున్నాడు. కమిన్స్ గైర్హాజరీలో స్టీవ్ స్మిత్ రెండు మ్యాచ్లో ఆసీస్కు సారథిగా వ్యవహరించగా... కమిన్స్ రాకతో అతడు కేవలం బ్యాటర్గా బరిలోకి దిగనున్నాడు.గత రెండు టెస్టుల్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన మిచెల్ స్టార్క్ దెబ్బకు ఇంగ్లండ్ బ్యాటర్లు చేతులెత్తేయగా... ఇప్పుడు కమిన్స్ రాకతో కంగారూల పేస్ బలం మరింత పేరగనుంది. ఇక ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. తొలి మ్యాచ్ అనంతరం గాయంతో జట్టుకు దూరమైన వుడ్... మిగిలిన మూడు మ్యాచ్లకు అందుబాటులో ఉండడం లేదని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.



ఇంగ్లండ్తో మూడో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన : ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, బ్రెండన్ డాగెట్, కామెరాన్ గ్రీన్, ట్రవిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియాన్, మైఖేల్ నేజర్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్స్టర్.

# ట్రంప్కు అవార్డు ఫిఫా ఇబ్బంది



జియాని ఇన్ఫాంటినో ఎప్పుడూ వివాదాలకు కొత్తవాడు కాదు, కానీ ఇది భిన్నంగా ఉంది. వాషింగ్టన్ డి.సి.లోని కెన్నెడీ సెంటర్లో మెరిసే వేదికపైకి అడుగుపెట్టి, డోనాల్డ్ ట్రంప్కు ప్రారంభ ఫిఫా శాంతి బహుమతిని అందజేసిన వారం రోజులకే, ఫిఫా అధ్యక్షుడు ఇప్పుడు సంస్థ యొక్క అతిపెద్ద నియమానికి సరిగ్గా సరిపోయే అధికారిక నీతి ఫిర్యాదును చూస్తున్నాడు: రాజకీయాలకు దూరంగా ఉండండి. ఈ ఫిర్యాదు ప్రసిద్ధ మానవ హక్కుల న్యాయవాద సమూహం అయిన ఫెయిర్స్క్వేర్ నుండి వచ్చింది, ఇది ఇన్ఫాంటినో ఫిఫా యొక్క తటస్థ నియమావళిని "నాలుగు స్పష్టమైన ఉల్లంఘనలు" చేశాడని ఆరోపించింది. వారి ఉద్దేశ్యం సూటిగా ఉంది: సిట్టింగ్, ధ్రువణ రాజకీయ నాయకుడికి శాంతి బహుమతి ఇవ్వడం – అతను కూడా చురుకుగా ప్రచారం చేస్తున్నాడు – ఫిఫా చాలా కాలంగా పోలీసులకు దావా వేసిన రేఖను దాటుతుంది.ఫిర్యాదు: ఇన్ఫాంటినో అథారిటీపై ప్రత్యక్ష దాడి ఎథిక్స్ కమిటీకి ఫెయిర్స్క్వేర్ ఎనిమిది పేజీల సమర్పణ సూక్ష్మమైనది కాదు. సరైన ఆమోదం లేకుండా అవార్డు సృష్టించబడిందని, ఇన్ఫాంటినోకు దానిని అందజేసే అధికారం లేదని మరియు అలా చేయడం "అధికార దుర్వినియోగానికి" సమానమని ఆరోపించింది.ఇంకా దారుణంగా అనిపించేది ఇన్ఫాంటినో మాటలే. వేదికపై, ట్రంప్ పక్కనే ఉండగా, "మిస్టర్ ప్రెసిడెంట్, మీరు ఎల్లప్పుడూ నా మద్దతును నమ్మవచ్చు" మరియు "ఒక నాయకుడి నుండి మేము కోరుకునేది ఇదే" అని అన్నారు.విమర్శకుల విషయానికొస్తే, అది దౌత్యం కాదు – ఇది ఆమోదం. ఫెయిర్స్క్వేర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ నికోలస్ మెక్గీహాన్ నిర్మొహమాటంగా ఇలా అన్నారు ఫిఫా యొక్క అసంబద్ధ పాలనా నిర్మాణం జియాని ఇన్ఫాంటినో సంస్థ నియమాలను బహిరంగంగా ఉల్లంఘించడానికి మరియు ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడకు ప్రమాదకరమైన విధంగా వ్యవహరించడానికి ఎలా అనుమతించిందో ఇది వివరిస్తుంది."ఇది ఎందుకు ముఖ్యమైనది – మరియు ఇది ఫిఫా కి ఎందుకు చెడుగా కనిపిస్తుంది తటస్థత ఐచ్ఛికం కాదు రాజకీయాలు ఫుట్బాల్కు దూరంగా ఉండాలని ఆటగాళ్ళు మరియు సభ్య సమాఖ్యలకు గుర్తు చేయడానికి ఫిఫా ఇష్టపడుతుంది. ఆటగాళ్లకు చొక్కా సందేశాలకు జరిమానా విధించబడింది. జట్లకు హావభావాల కోసం హెచ్చరించారు. వైఖరి ఎల్లప్పుడూ కఠినంగా ఉంటుంది. అధ్వాన్నంగా ఉండకూడని సమయం ట్రంప్ పరిపాలన కరేబియన్లో ఘోరమైన వైమానిక దాడిని ప్రారంభించిన 24 గంటలలోపు ఈ అవార్డు వచ్చింది. విమర్శకులు వెంటనే ఈ ఘర్షణను ఎత్తి చూపారు: సైనిక చర్య తర్వాత ఫిఫా "శాంతిని" ఎలా జరుపుకుంటుంది ఇది ఎక్కడి నుంచో రాలేదు ఇన్ఫాంటినో గతంలో ట్రంప్ను బహిరంగంగా ప్రశంసించారు. ట్రంప్ "ఖచ్చితంగా నోబెల్ శాంతి బహుమతికి అర్హుడు" అని ఆయన ఇన్స్టాగ్రామ్లో అన్నారు. "ట్రంప్ చేస్తున్న దానికి మనమందరం మద్దతు ఇవ్వాలి" అని ఆయన ఒక వ్యాపార వేదికలో మాట్లాడారు. ట్రంప్ ప్రారంభోత్సవం తర్వాత ఆయన ఒక వీడియోను కూడా పోస్ట్ చేశారు, ఇది రాజకీయ మద్దతును సూచిస్తుందని ఫెయిర్స్క్వేర్ చెబుతుంది.ప్రపంచ కప్కు తటస్థ నాయకత్వం అవసరం 2026 ప్రపంచ కప్ను , కెనడా మరియు మెక్సికో అంతటా నిర్వహిస్తారు. చాలా మంది వాటాదారులు – ప్రభుత్వాలు, సమాఖ్యలు, స్పాన్సర్లు – ఫిఫా నాయకత్వం రాజకీయ ప్రవాహాలకు అతీతంగా ఉంటుందని భావిస్తున్నారు.తరువాత ఏమి జరుగుతుందిఇప్పుడు బంతి ఫిఫా యొక్క ఎథిక్స్ కమిటీకి వెళుతుంది. ఫిఫా యొక్క అంతర్గత దర్యాప్తులు చాలా అరుదుగా వేగంగా మరియు మరింత అరుదుగా నాటకీయంగా ఉంటాయి. కానీ ఇందులో నిజమైన ట్రాక్షన్-గ్లోబల్ కవరేజ్, ప్రధాన న్యాయవాద సమూహాలు పాల్గొన్నాయి మరియు ఇన్ఫాంటినో నిజంగా ఎంత శక్తిని ఉపయోగిస్తుందో ప్రశ్నించే పెరుగుతున్న బృందగానం ఉంది. ఇన్ఫాంటినో, ఊహించినట్లుగానే, వెనక్కి తగ్గలేదు. కానీ ఈసారి ఎదురుదెబ్బ అతను సంవత్సరాలలో ఎదుర్కొన్న దానికంటే పదునైనదిగా, మరింత స్థిరంగా మరియు ఫిఫా విశ్వసనీయతకు మరింత బెదిరింపుగా అనిపిస్తుంది.

# టిక్నర్కు గాయం



వెస్టిండీస్ మరియు న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండవ టెస్ట్ ప్రారంభ రోజున వారి పేసర్ బ్లెయిర్ టిక్నర్ భుజం గాయంతో బాధపడటంతో న్యూజిలాండ్ జట్టు గాయం మరింత తీవ్రమైంది. భుజం తొలగుట గాయం తర్వాత న్యూజిలాండ్ పేసర్ను బేసిన్ రిజర్వ్ నుండి స్ట్రెచర్ ద్వారా తొలగించడంతో టిక్నర్ టెస్ట్ క్రికెట్లోకి తిరిగి రావడం బాధాకరంగా మారింది.టిక్నర్ తన చివరి టెస్ట్ను మార్చి 2023లో ఆడాడు మరియు జాతీయ జట్టులోకి తిరిగి వస్తున్నాడు. అతను 4/32 అద్భుతమైన గణాంకాలతో ప్రత్యర్థి బ్యాటింగ్ యూనిట్ను ఛిన్నాభిన్నం చేశాడు. అయితే, అతనికి సానుకూలంగా మారుతున్నది 67వ ఓవర్లో ఫైన్ లెగ్లో బౌండరీని కాపాడటానికి డైవ్ చేసిన వెంటనే విషాదకరమైన క్షణంగా మారింది. అతను వెంటనే సహాయం కోసం సంకేతమిచ్చాడు, ఆటగాడిని మైదానం నుండి తొలగించే ముందు తన సహచరులు మరియు వైద్య సిబ్బందిని సహాయం కోసం కోరాడు, స్వదేశీ ప్రేక్షకుల నుండి చప్పట్లు కొట్టబడ్డాయి.ఈ ఎదురుదెబ్బ న్యూజిలాండ్ పేస్ విభాగంలో పెరుగుతున్న గాయం ఆందోళనలను మరింత పెంచుతుంది, ఎందుకంటే వారి వద్ద ఇప్పటికే గాయాలు అయిన బౌలర్ల జాబితా ఉంది. క్రైస్ట్చర్చ్లో మాట్ హెన్రీ మరియు నాథన్ స్మిత్ అవుట్ అయిన తర్వాత టిక్నర్ను జట్టులోకి చేర్చారు. ఇప్పుడు, అతని గాయం కారణంగా టెస్ట్ సిరీస్లో పక్కన పెట్టబడిన మూడవ పేసర్గా అతను మారవచ్చు.టిక్నర్ బంతిని స్టార్గా చేసి, బ్రాండన్ కింగ్ మరియు కవేమ్ హాడ్జ్ను ఎల్బిడబ్ల్యుగా చేశాడు. ఆ తర్వాత అతను షాయ్ హోప్ను బౌన్స్ చేసి, రోస్టన్ చేజ్ లెగ్ స్టంప్ను తొలగించాడు. అతని గైర్హాజరీ అంటే జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్ మరియు అరంగేట్ర ఆటగాడు మైఖేల్ రే అనే త్రయం సీమ్ పనిభారాన్ని మోయాల్సి వస్తుంది. పార్ట్-టైమర్లు గ్లెన్ ఫిలిప్స్ (31 టెస్ట్ వికెట్లు) మరియు కేన్ విలియమ్సన్ (30) ఈ మ్యాచ్లో జట్టుకు అత్యధిక వికెట్లు తీసిన .

# డిసెంబర్ 12న అఖండ 2 తాండవం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీనుల మోస్ట్ ఎవైటెడ్ మాస్, డివైన్ ఎంటర్టైనర్ అఖండ 2: ది తాండవం అన్ని సమస్యలను పరిష్కరించు కుంది. ఈ చిత్రం ఇప్పుడు డిసెంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది,. డిసెంబర్ 11 న గ్రాండ్ ప్రీమియర్స్ ఉండను న్నాయి .14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఎం తేజ స్విని నందమూరి సమ ర్పణలో వస్తున్న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులకు గొప్ప థియేటర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.



బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబో సింహా, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను అందించింది. వారి నాల్గవ కొలాబరేషన్ వస్తున్న సినిమా కావడం, ముఖ్యంగా బాలకృష్ణ వరుసగా నాలుగు హిట్లను సాధించడంతో అఖండ2 పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ మరింత బజ్ పెంచింది. సనాతన హైందవ ధర్మం బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ చిత్రం మాస్, యాక్షన్, డివైన్ ఎలిమెంట్స్ తో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబో తుంది. హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలతో పాటు, ఈ చిత్రంలో అద్భుతమైన ఎమోషన్స్ ఉండబో తున్నాయి, ముఖ్యంగా కథనాన్ని నడిపించే మన సుని హత్తుకునే మదర్ సెంటిమెంట్ ప్రేక్షకులకు మంచి ఎమోషన్ అందించబోతుంది. ప్రేక్షకులు బాలకృష్ణను మూడు విభిన్న గెటప్‌లలో చూడబో తున్నారు, ఇది మరింత ఉత్సాహాన్ని జోడిస్తోంది. ఎస్ థమన్ సంగీతం మరో మెయిన్ హైలైట్, ఇది సినిమా ఎనర్జీ, గ్రాండియర్‌ని పెంచు తుంది. సంయుక్త కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## "అన్నగారు వస్తారు"

### ఒక ఛాలెంజింగ్ మూవీ

స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ - కార్తి గారికి నేను పెద్ద అభిమానిని. ఈ విషయం ఆయనకు కూడా తెలుసు. నేను స్టూడెంట్ గా ఉన్నప్పుడు, అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేస్తున్నప్పుడు, డైరెక్టర్ అయ్యాక...ప్రతి టైమ్ లో ఆయన సినిమాలు చూస్తూనే ఉన్నాను, ఇన్స్ పైర్ అవుతూనే ఉన్నాను. కార్తిని మనమంతా మన హీరోగానే భావిస్తాం. ఆయన సినిమాలు చూస్తున్నప్పుడు ఎప్పుడూ డబ్బింగ్ మూవీలా అనిపించదు. తెలుగు హీరో చేసినట్లు ఆడియెన్స్ ఆదరిస్తారు. నలన్ కుమారస్వామి దర్శకుడిగా మా అందరినీ ఇన్స్ పైర్ చేశారు. అన్నగారు వస్తారు ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. అన్నారు. డైరెక్టర్ దేవ కట్టా మాట్లాడుతూ - నేను చెన్నైలో పెరిగాను. బాలచందర్, భారతీరాజా గారి సినిమాల ప్రభావం నాపై ఉండేది. కొన్ని సినిమాలు చూసినప్పుడు మనకు జ్వరం తెప్పిస్తాయి. నన్ను అలా కదిలించిన సినిమా కార్తి గారి పరుత్తి వీరన్. ఆయన తొలి సినిమాతోనే సిక్సర్ కొట్టారు. యుగానికి ఒక్కడు సినిమాకు తెలుగులో మాస్ ఆడియెన్స్ నుంచి వచ్చిన స్పందన అనూహ్యం. కార్తి గారితో వర్క్ చేయాలని అనిపించేది. తెలుగు మీద కార్తి గారికి చాలా అభిమానం అందుకే ఆయన తన తొలి చిత్రం నుంచి తెలుగులోనే సొంతంగా డబ్బింగ్ చెబుతున్నారు. ఆయన డబ్బింగ్ కోసం తమిళంతో పాటు తెలుగు వెర్షన్ చూస్తుంటా. తెలుగులో ప్రతి హీరో అభిమాని కార్తి గారికి అభిమాని. అలాంటి ప్రేమను కార్తి సంపాదించుకున్నారు అన్నారు.



## వండర్‌ఫుల్ కదా అనే డైలాగ్‌తో 'నయనం' ట్రైలర్

తర్వాత వరుణ్ సందేశ్ పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తారు. తను కంటికి సంబంధించిన ప్రయోగాలేవో చేస్తుంటాడు. అనుకోకుండా అతనిపై ఎవరో దాడి చేస్తారు. ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆసక్తి హద్దులు దాటితే ఏమవుతుందనే ఓ లైన్‌ను మనకు చూపిస్తారు. మరొకరి జీవితాల్లోకి రహస్యంగా తొంగి చూస్తే అది నీ జీవితానికి ప్రమాదంగా మారుతుంది. అనే లైన్‌తో హీరో ఇతరుల జీవితాల్లోకి చూసే స్వభావాన్ని కలిగి ఉంటాడనే విషయం అర్థమవుతుంది. ఆ తర్వాత హీరోయిన్ ప్రియాంక జైన్ పాత్రను పరిచయం చేస్తారు. ఆమె చీరకట్టులో సంప్రదాయబద్ధంగా అందంగా ఉంది. కానీ ట్విస్ట్ మాత్రం జల్దోస్తది అంటూ మరో పాత్ర పరిచయం అవుతుంది. ఆయన మా ఆయనండి.. ఓ లేడీ వాయిస్ వినిపిస్తుంది. వరుణ్ సందేశ్ పాత్ర దేనికో టెన్షన పడుతుంటుంది. .. ఆ వెంటనే ఇంకొక మర్డర్‌కి ప్లాన్ చేసుకున్నారా? అనే ప్రశ్న వినగానే వరుణ్ సందేశ్ షాకవుతాడు. మా అబ్బాయి కనపడటం లేదు సర్.. అనే ముదుసలి వ్యక్తి చెప్పగానే పోలీసులు దేని కోసమే అన్వేషించే సన్నివేశాలను చూపిస్తారు. అదే సమయంలో పోలీస్ ఆఫీసర్ అలీ రెజా పాత్రను మనకు పరిచయం చేస్తారు. తనొక మర్డర్ ఇన్వెస్టిగేట్ చేస్తుంటాడు. కళ్ల డాక్టర్ దగ్గర కళ్లకు కనిపించని సీక్రెట్స్ చాలా ఉన్నాయని అలీ రెజా చెప్పే డైలాగ్ మరింత ఆసక్తిని పెంచుతుంది. ఇంతకీ ఏంటా సీక్రెట్స్ అనేది తెలుసుకోవాలంటే డిసెంబర్ 19న జీ5లో స్ట్రీమింగ్ కానున్న నయనం సిరీస్ చూడాల్సిందే.




## జనవరి 14న 'నారి నారి నడుమ మురారి'

చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్-గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటరఖటైనర్‌గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్ కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఏకె ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు రిలీజ్ గురించి మేకర్స్ ఎక్సయిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదల కానుంది. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారు జామున షోలతో ప్రారంభమవుతాయి, కానీ మొదటిసారిగా,ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంటోంది. ముహూర్తం ఇంత త్వరగా ఖరారు కావడం టీమ్ ఖచ్చితమైన ప్లానింగ్‌ని తెలియజేస్తోంది. శర్వా గత సంక్రాంతి బ్లాక్ బస్టర్‌లు శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా కూడా జనవరి 14న విడుదలయ్యాయి. సెలవుల సీజన్‌లో తీవ్రమైన పోటీ ఉన్నందున ఈ పండుగ సందర్భంగా రిలీజ్ కాస్త ఆలస్యంగా రావడం సినిమాకు బెనిఫిట్ కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో శర్వా స్టైలిష్‌గా కనిపిస్తూ, కన్ఫ్యూజ్డ్ ఎక్స్‌ప్రెషన్‌తో, మెడలో పూల హారంతో నిల్చున్నారు. సంయుక్త ఆవేదనతో నిండిన లుక్‌లో కనిపిస్తే, సాక్షి వైద్య స్వచ్ఛమైన చిరునవ్వుతో ఫ్రేమ్‌కి ఫ్రెష్‌నెస్ తీసుకొచ్చింది. బ్యాక్‌డ్రాప్‌లో పూలతో అలంకరించిన సంప్రదాయ సెటప్, పచ్చని చెట్ల ఆభరణం మొత్తం పోస్టర్‌కి పండుగ వాతావరణం, అదే సమయంలో ఒక హ్యూమరస్ టచ్ ఇచ్చాయి.



## డిసెంబర్ 12న "నా తెలుగోడు"

శ్రీమ్ టీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హరనాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వం, నిర్మాణంలో తయారైన 'నా తెలుగోడు' సినిమా డిసెంబర్ 12వ తేదీన విడుదల కానుంది. హరనాథ్ పోలిచర్ల హీరోగా, దర్శక నిర్మాతగా రానున్న ఈ చిత్రంలో తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నైరా పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషించారు. మల్లి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, శివ సంగీతం సమకూర్చారు. రమణ ఎడిటింగ్ చేయగా, చంద్ర బోస్, గడ్డం వీరు పాటలు రచించారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... దర్శకుడు స్వరూప్ మాట్లాడుతూ... "హరనాథ్ గారు అమెరికాలో ఉంటూ సినిమాల పట్ల ఉన్న అభిమానంతో ఎంతో కష్టపడి ఎంత దూరం వచ్చి సినిమాలు చేయడం అనేది ప్రశంసించదగ్గ విషయం. "నా తెలుగోడు" సినిమా టైటిల్ చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది. చిత్ర టైలర్ చూస్తుంటే సినిమా సమాజం పట్ల ఎంతో బాధ్యతతో డ్రగ్స్ పట్ల పోరాడుతూ తీసిన సినిమాల తెలుస్తుంది. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు అంతా థియేటర్లో చూసి ఆశీర్వదించవలసిన కోరుకుంటున్నాను. చిత్ర బంధానికి కంగ్రాట్స్" అన్నారు.



## "ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" చిత్రీకరణ ప్రారంభం



తెలుగు చిత్ర పరిశ్రమలో తమదైన ముద్ర వేసిన విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో రానున్న చిత్రం కోసం సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కుటుంబ కథా చిత్రాల కథానాయకుడిగా వెంకటేష్ కి ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే, చక్కిలి గింతలు పెట్టే హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల మేళవింపుతో కుటుంబ బంధాలను, విలువలను తెలియజేసే చిత్రాలను తెరకెక్కించడంలో త్రివిక్రమ్ దిట్ట. అందుకే వీరి కలయిక, ప్రకటనతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. వెంకటేష్ సినీ ప్రయాణంలో 77వ చిత్రంగా రూపొందుతోన్న ఈ సినిమాకి "ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ లోగోని గమనిస్తే.. వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రంలో ఉత్కంఠ రేకెత్తించే అంశాలు కూడా ఉంటాయని అర్థమవుతోంది."ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47" ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. వెంకటేష్ ఫ్యామిలీ మ్యాన్ లుక్‌లో క్లాస్ గా కనిపిస్తున్నారు. హృదయాన్ని తాకే భావోద్వేగాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రాబోతోందనే సంకేతాన్ని ఫస్ట్ లుక్ ఇస్తోంది.



## ఈషా తో అందరినీ కచ్చితంగా భయపెడతాం

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రరేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా ఈషా పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ&cస్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రగా లిఈ చిత్రాన్ని డిసెంబరు 25న థియేట్ర్ రిలీజ్ చేస్తున్నారులి. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, బఅసవటఱఅవసథ్వీరాజ్ ఇతర ముఖ్cపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్నెచ్ వీఆర్ ఫ్రెషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో. ఈషా మూవీ ట్ర్ సక్సెస్ మీట్‌ను బుధవారం నాడు నిర్వహించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కారcక్రమంలో.. బన్నీ వాస్ మాట్లాడుతూ .. ఃనాకు, వంశీకి సినిమాలంటే చాలా ప్c. అందుకే ఈ ఈషా బాధcతల్ని దాము గారు మాపై పెట్టారు. డిసెంబర్ 12 అన్నప్పుడు ప్రమోషన్స్‌కి టైం లేదు కదా? అని భయపడ్డాను. కానీ ఇప్పుడు మా ఃఈషాఃని డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతోన్నాం. మేం భయపెట్టడం లేట్ అవ్వొచ్చేమో కానీ.. భయపెట్టడం మాత్రం కన్ఫామ్. సినిమా చూసి రాత్రూట ఆంజనేయ దండకం చదువుతారు. త్రిగుణ్ అద్భైన యాక్టర్. హెబ్బా చక్కగా నటించారు. ట్ర్‌కు అద్భైన స్పందన వస్తోంది. ఃఈషాః పెద్ద హిట్ అవ్వోరుకుంటున్నాను అని అన్నారు.

## మిస్టీరియస్ ప్రీ రిలీజ్ ఈవెంట్

ఈ సందర్భంగా దర్శకుడు మహి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా.. నిర్మాత గారు చాలా పట్టుదలతో తీశారు. సినిమా చేస్తున్న టైంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లేశాడు. అందుకే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చింది. ఒక కొత్త స్క్రీన్ ప్లో పూర్తిగా సస్పెన్స్‌తో వున్న ఈ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకుడిని ఆదంతం ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుందని



చెప్పారు. ఇక నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ.. మా డైరెక్టర్ మహితో కలిసి మూవీ చేస్తి అనుకోలేదు. కానీ, మిస్టీరియస్ అది జరిగింది. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. అందుకే కష్టపడి చేశాం. మా ఈవెంట్‌కు బ్రహ్మానందంగారు గెస్ట్ రావడం హాcపీగా ఉంది. ఇటీవలే సెన్సార్ కారcక్రమాలు పూర్తేసుకొని డిసెంబర్ 12 వ తేదీ రోజున ప్రపంచవాcప్తంగా 150 థియేటర్స్‌లో విడుదల చేయాలనీ అందుకు ఏర్పాట్లేస్తున్నెప్పారు. తమ సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సహా నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ, ఃసినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన బ్రహ్మానందం ఫస్ట్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం గారు మాట్లాడుతూ.. ఈ సినిమాలో నేను నటించకపోయినా.. రావడానికి కారణం.. ఈ మూవీ ఎంటైర్ టీంలో నాకు తెలిసిన వcక్తైరెక్టర్ మహి మాత్రమే. ఇతనికి సంబంధించిన ఒక మెమోరీ పంచుకోవడానికి వచ్చాను. 1985 ఫిబ్రవరి 1వ తేదీ నేను మొదటిగా చేసిన సినిమా శ్రీ తాతావతరం కథ చేశాను. హీరో నరేష్ కాలేజ్ ఫ్రెస్ పాత్రలుగా నేను మహి కలిసి నటిచాము. నా సినిమా కెరీర్ స్టార్ట్ అయినప్పుడు మహి నా స్నేహితుడు. అందుకే ఈ మూవీ ఈవెంట్‌కి వచ్చాను. మంచి నటీనటులను, యంగ్ స్టార్స్‌ను, కాస్ట్ అండ్ క్రూలను పట్టుకుని మంచి సినిమా చేశారు. టైటిల్ కూడా అద్భుతంగా పెట్టారు. సినిమాలో ఓ సస్పెన్స్ పెట్టి.. లాస్ట్ 20 మినిట్స్ వరకు ఏం జరిగింది అంటూ ఇంట్రెస్ట్ ఉండేలా సినిమా చేశారు.

# సూర్య సినిమా

## వింటేజ్ మాస్ కమర్ష్ మూవీ స్టైల్‌తో అన్నగారు వస్తారు

స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ అన్నగారు వస్తారు ఈ నెల 12న వరల్డ్ వైడ్‌గా థియేట్ర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టేజియస్ ప్రషన్ హౌస స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతిశెట్టీ హీరోయిన్‌గా నటిస్తోంది. జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో కార్తి.



నేను ఈ సినిమాలో నటించేందుకు కారణం డైరెక్టర్ నలన్ కుమారస్వామి. ఆయన సూదు కవ్వమ్ సినిమాకు ఎంతోమంది ఫాcన్స్ ఉన్నారు. నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వచ్చిన డైరెక్టర్స్ అంతా ఆ మూవీ గురించి చెప్పారు. అలాంటి డైరెక్టర్ 8 ఏళ్ల తర్వాత చేస్తున్న చిత్రమిది. సినిమాలు చేయకుంటే వాళ్లను మర్చిపోతాం. కానీ నలన్ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. మనం సూపర్ హీరో అంటే బాcట్ మాcన్, సూపర్ మాcన్ అనే అనుకుంటాం కానీ మన కల్చర్ లోనూ ఎన్ట ఎంజీఆర్ లాంటి సూపర్ హీరోస్ ఉన్నారు. వాళ్లు మన సినిమాను, పాలిటిక్స్ ను మార్చేశారు. అలాంటి సూపర్ హీరో తిరిగి వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో 80వ దశకంలో మాస్ కమర్ష్ సినిమా మేనియాను మరోసారి గుర్తుచేసేలా ఈ సినిమా ఉంటుంది. ఈ మూవీ స్టోరీ ఒక కాల్పనిక ప్రపంచంలో జరుగుతుంటుంది.

నా వరకు చెప్పాలంటే ఇది రిస్కీ ప్రయత్నం. నేను ఊపిరి లాంటి మూవీస్ ఈజీగా చేయగలను కానీ అన్నగారు వస్తారు ఒక ఛాలెంజింగ్ ఫిల్మ్. అయితే రైటర్స్ కు స్వేచ్ఛ ఇచ్చినప్పుడే కొత్త తరహా సినిమాలు వస్తాయి. లేకుంటే ఎప్పుడూ ఒకే తరహా మూవీస్ చేయాల్సతుంది. అవేంజర్స్ లాంటి విజువల్స్, మూcజిక్ తో ఈ సినిమాను నలన్ కొత్తగా ప్రెజెంట్ చేశాడు. అందుకే అన్నగారు వస్తారు మూవీ చేయడం ఎగ్జైటింగ్ గా ఉంది.

హీరో, సాంగ్స్, విలన్, ఫైట్స్..ఇలాంటి ఒక స్ట్రక్చర్ ఉన్న సినిమాలు మన దగ్గరే ఉన్నాయి. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి సినిమాలను చూడం. ఆ పర్ఫెక్ట్ మాస్ కమర్షియల్ మూవీస్ 80, 90 దశకాల్లోనే వచ్చాయి. సీరియస్‌గా కథ జరుగుతున్నప్పుడు మన సినిమాల్లో ఒక పాట పెడతాం, ఆడియెన్స్ ను రిలాక్స్ చేసి మళ్లీ కథలోకి తీసుకెళ్తాం. అది మన సినిమాకే సాధcం. అలాంటి స్ట్రక్చర్ కథతో కొత్త మోడరన్ ప్రెజెంటేషన్ తో ఈ సినిమా ఉంటుంది. ఇది పీరియాడిక్ మూవీ కాదు. నిన్నటితరం లెజెండరీ హీరోల సినిమాలు నేను థియేటర్స్‌లో చూడలేదుగానీ మా పేరెంట్స్ చెప్పేవారు. ఆ దిగ్గజ నటుల ఫొటోస్ ఇప్పటికే చాలామంది ప్రేక్షకుల ఇళ్లలో ఉంటాయి. వాళ్లను దేవుళ్లలా చూస్తారు.

## 29.. టైటిల్ టీజర్.. ఫస్ట్ లుక్



ప్రముఖ నిర్మాణ సంస్థ స్టోన్ బెంచ్ స్టూడియో, జీ స్క్వాడ్ కలయికలో రూపొందుతోన్న క్రేజీ ప్రాజెక్ట్ మూవీకి 29 అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. 29 సినిమాకు రనకుమార్ రచన, దశకత్వం వహిస్తున్నారు. రియలిజం, ఫీల్ గుడ్, రా ఎమోషన్స్‌తో యూనిట్ స్టోరీతో ఈ సినిమాను ఈయన రూపొందిస్తున్నారు. మెయాcద మాన్, ఆడై, గులు గులు వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత గ్రిప్ప స్టోరీతో, బఅసవటఱఅవసదయాలను హత్తుకునే మానవ సంబంధాలను తెలియజేసేలా, ప్రేమ గొపదనాన్నెలియజేసేలా ప్రేమ కథా చిత్రంగా 29 రానుంది. విదు, ప్రీతి అస్రాని రధాన పారల్లో నటించారు. వారి మధ కెమిస్ట్రీ, పారల్లోని గాఢత 29 సినిమాకు రధానా కషణ కానున్నాయి. వైవియమైన సంగీతాన్ని అందించే సేన్ రోడన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తుండటంతో మరోసారి డిఫరెంట్ మూcజిక్‌ను ఆస్వాదించవచ్చునని ప్రేషకులు భావిస్తున్నారు. కార్తికేయన్ ఎస్, లోకేష్ కనకరాజ్ నిర్మిస్తోన్న 29 సినిమా.. కంటెంట్ బేస్డ్ సినిమాలను ప్రోసహిస్తోన్న స్టోన్ బెంచ్ స్టూడియో, జీ స్క్వాడ్ బాcనర్ నుంచి వస్తోన్న మరో రతిష్టామక చిత్రంగా నిలవనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·